మహాభారతం

# బాలానంద బొమ్మల భారతం



ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్
www.freegurukul.org


సదాశివ సమారంభాం
గురు దక్షిణామూర్తి
గురు వేదవ్యాస మహర్షి
గురు శుక మహర్షి
గురు నారద మహర్షి
గురు వాల్మీకి మహర్షి
గురు శ్రీకృష్ణ
శంకరాచార్య మధ్యమాం
గురు దత్తాత్రేయ
గురు బాబాజి
గురు గౌతమ బుద్ధ
గురు ఆదిశంకరాచార్య
గురు రామానుజాచార్యులు
గురు జ్ఞానేశ్వర్
గురు రవిదాస్
గురు కబీర్ దాస్
గురు చైతన్య మహా ప్రభువు
గురు నానక్
గురు రాఘవేంద్ర స్వామి
గురు వీరబ్రహ్మేంద్ర స్వామి
యోగి వేమన
అస్మదాచార్య పర్యంతాం
గురు త్రైలింగ స్వామి
గురు లాహిరి మహాశయ
గురు రామకృష్ణ పరమహంస
అమ్మ శారదా దేవి
గురు వివేకానంద
గురు సాయిబాబా
గురు అరబిందో
గురు రమణ మహర్షి
గురు యోగానంద
గురు భక్తివేదాంత ప్రభుపాద
గురు మళయాళ స్వామి
గురు విద్యాప్రకాశానందగిరి
గురు చంద్రశేఖర పరమాచార్య
వందే గురుపరంపరాం..

Free Gurukul

"ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్" ద్వారా విలువలు, నైపుణ్యాలతో కూడిన విద్య ఉచితంగా + సులభంగా + ఆకర్షణీయంగా + నాణ్యతతో కూడి అందించే సేవా కార్యక్రమంలో బాగంగా ఈ పుస్తకాన్ని భారత ప్రభుత్వపు వెబ్ సైట్( డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా) నుంచి సేకరించి అందిస్తున్నాము. ఇందుకు మేము వారికి కృతజ్ఞత తెలియచేసుకుంటున్నాము.

సాయి రామ్ వారి సేవల విస్తరణలో బాగంగా ఈ ఫౌండేషన్ స్థాపించబడినది. ఈ స్వచ్చంద సంస్థ ద్వారానే అన్ని సేవలు అందించబడును. ఇటువంటి పుస్తకాలు మీరు వ్రాసినట్లయితే (లేక) సేకరిస్తే మాకు తెలియచేయండి. మేము ప్రతి విద్యార్థికి ఉచితంగా అందేలా చేస్తాము, తద్వారా ఉన్నత విలువలు, నైపుణ్యాలు కలిగిన విద్యార్థులను మన దేశానికి అందించవచ్చు. మాతో కలిసి నవ భారత నిర్మాణ కార్యక్రమంలో పనిచేయుటకు, భాగస్వామ్యం అగుటకు ఆసక్తి ఉంటే సంప్రదించగలరు.

ఈ గ్రంధాలను ఉచితంగా ఆన్ లైన్ లో చదువుటకు, దిగుమతి(డౌన్లోడ్) చేసుకొనుటకు గల మార్గాలు:

1) భారత ప్రభుత్వపు వెబ్ సైట్: http://www.new.dli.ernet.in
2) ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్ వెబ్ సైట్ : www.freegurukul.org
3) సాయి రామ్ వెబ్ సైట్ : https://sites.google.com/site/sairealattitudemanagement
4) మొబైల్ ఆప్: Free Gurukul

గమనిక: భక్తి,జ్ఞాన,ధర్మ ప్రచారార్థం ఉచితంగా eBook రూపంలో భారత ప్రభుత్వపు డిజిటల్ లైబ్రరీ సహాయంతో ఇవ్వడం జరిగింది. ఇది లాభార్జన దృష్టిలేని ఉచిత సేవ. ఈ సేవలో అంతర్జాలంలోని(ఇంటర్నెట్) లైసెన్సు / కాపీరైటు అభ్యంతరాలు లేనివి అనుకొన్న పుస్తకాలను గ్రహించటం జరిగినది. అనుకోకుండా ఏవైనా అభ్యంతరకరమైనవి ఉన్నచో మాకు తెలుప మనవి, వాటిని తొలగించగలము అని మనవి చేసుకొంటున్నాము.

Website: www.freegurukul.org Mobile App: Free Gurukul email: support@freegurukul.org
Facebook: www.facebook.com/freegurukul Help Line / WhatsApp: 904 202 0123

" మన లక్ష్యం: విలువలు, నైపుణ్యాలతో కూడిన విద్య అనేది ఉచితంగా + సులభంగా + ఆకర్షణీయంగా + నాణ్యతతో కూడి అందరికి అందించబడాలి "

ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్ – Free Gurukul Education Foundation

సర్వం పరమాత్మ పాద సమర్పణమస్తు

## భారత ప్రభుత్వపు వెబ్ సైట్ - డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా

## http://www.new.dli.ernet.in



# అతి విశిష్టం ఈ దానం!

స్వామి వివేకానంద

"దానాలలోకెల్లా ఆధ్యాత్మిక విద్యాదానం చాలా శ్రేష్ఠమైంది! దాని తరువాతిది లౌకిక జ్ఞానదానం, ప్రాణదానం, అన్నదానం" అని వ్యాసమహర్షి చెప్పారు.

మన ఆధ్యాత్మిక జ్ఞానం భారతదేశ హద్దులలో నిలిచి పోకూడదు. లోకమంతటినీ ఆవరించాలి! ఇలా లోకవ్యాప్తమైన ధర్మప్రచారాన్ని మన పూర్వులు చేశారు. హైందవ వేదాంతం ఎన్నడూ ఈ దేశం దాటి పోలేదని చెప్పేవారూ, మతప్రచారార్థం తొలిసారిగా, పరదేశాలకు వెళ్ళిన సన్యాసిని నేనే అని చెప్పేవారూ, తమ జాతిచరిత్ర నెరుగని వారే! ఇలాంటి సంఘటనలు ఎన్నోసార్లు జరిగాయి. అవసరమైనప్పుడల్లా, భారతీయ ఆధ్యాత్మిక జ్ఞానప్రవాహం వెల్లువలా లోకాన్ని ముంచెత్తుతూ వచ్చింది.



రాజకీయ ప్రచారాన్ని రణగొణధ్వనులతో, యోధులతో సాగించవచ్చు. అగ్నిని కురిపించి, కత్తిని ఝళిపించి, లౌకిక జ్ఞానాన్నీ, సంఘనిర్మాణ విజ్ఞానాన్నీ విరివిగా ప్రచారం చేయవచ్చు. కానీ ఆధ్యాత్మిక జ్ఞానదానం కళ్ళకు కనిపించకుండా, చెవులకు వినిపించకుండా కురుస్తూ, రోజా పువ్వుల రాసుల్ని వికసింపజేసే మంచులాగా నిశ్శబ్దంగా జరగవలసి ఉంది. భారతదేశం నిరాడంబరంగా, లోకానికి మళ్ళీ మళ్ళీ చేస్తూ వచ్చిన దానమిదే!

మిత్రులారా! నేను అవలంబించే విధానాన్ని తెలియజేస్తాను వినండి. భారతదేశంలోనూ, ఇతర దేశాల్లోనూ మన పారమార్థిక ధర్మాలను బోధించడానికి తగినవారుగా మన యువకుల్ని తయారు చేయడానికై భారతదేశంలో కొన్ని సంస్థలను నెలకొల్పాలి! ఇప్పుడు మనకు కావలసింది బలిష్ఠులు, జవసంపన్నులు, ఋజువర్తనులు, ఆత్మ విశ్వాసపరులు అయిన యువకులు. అలాంటి వారు నూరుమంది దొరికినా, ప్రపంచం పూర్తిగా పరివర్తన చెందగలుగుతుంది!!

ఇచ్ఛాశక్తి తక్కిన శక్తులన్నిటి కన్నా బలవత్తరమైంది. అది సాక్షాత్తూ భగవంతుని దగ్గరి నుండి వచ్చేదే కాబట్టి దాని ముందు తక్కినదంతా లొంగిపోవలసిందే. నిర్మలం, బలిష్ఠం అయిన 'ఇచ్ఛ' (సంకల్పం) సర్వశక్తిమంతమైంది. దానిలో మీకు విశ్వాసం లేదా? ఉంటే మీ మతంలోని మహోన్నత ధర్మాలను ప్రపంచానికి బోధించడానికై కంకణం కట్టుకోండి. ప్రపంచం ఆ ధర్మాల కోసమై ఎదురుచూస్తోంది. అనేక శతాబ్దాలుగా ప్రజలకు క్షుద్రసిద్ధాంతాలు నేర్పడం జరిగింది. వారు వ్యర్థులని ప్రపంచమంతటా బోధలు జరిగాయి. ఎన్నో శతాబ్దాల నుండి వారు ఈ బోధనల వల్ల భయభ్రాంతులై, పశుప్రాయులైపోతున్నారు. తాము ఆత్మస్వరూపులమనే మాటను వినడానికైనా వారెన్నడూ నోచుకోలేదు. "నీచాతినీచుడిలో కూడా ఆత్మ ఉంది. అది అమృతం, పరమ పవిత్రం, సర్వశక్తిమంతం, సర్వవ్యాపకమైనది" అని వారికి ఆత్మను గురించి చెప్పండి. వారికి ఆత్మవిశ్వాసాన్ని ప్రసాదించండి. ❖

మూలం: శ్రీ రామకృష్ణ ప్రభ - ఫిబ్రవరి 2014

నాలానంద

# బొమ్మల భారతం

పురాణపండ రంగనాధ్

నవరత్న బుక్ సెంటర్
ఏలూరు రోడ్ ........................ విజయవాడ-2

# విషయ సూచిక


విజ్ఞాన సర్వస్వం
ఆది పర్వం
భీష్ముడు
వంశం నిలపాలి...
ధృతరాష్ట్రుడు, పాండురాజు
ఆచార్య ద్రోణుడు
సైనిక కళాశాల
ద్రుపదుని గర్వభంగం
ధర్మరాజు
దుష్ట చతుష్టయం
లక్క యిల్లు
ఘటోత్కచుడు
బకాసుర వధ
మత్స్య యంత్రం
అర్జున విజయం
అర్ధ రాజ్యం
తీర్థయాత్ర
సుభద్రా పరిణయం
అగ్నిదేవుని కానుకలు
సభా పర్వం
మయ సభ
జరాసంధుడు
రాజసూయం
వంద తప్పులు
అద్భుతాలు, అసూయ
శకుని పాచికలు
మళ్ళీ జూదం
అరణ్య పర్వం
పాశుపాతం
సౌగంధికం
ఘోష యాత్ర
సైంధవుడు
ఇంద్రుడి ఎత్తుగడ
యక్ష ప్రశ్నలు
విరాట పర్వం
బృహన్నల
నర్తనశాల
ఉత్తర గోగ్రహణం
బృహన్నల సారథ్యం
ఉత్తరా పరిణయం

ఉద్యోగ పర్వం

రాయబారం

విరాట్పురుషుడు

రాధేయుడవు కావు...

నీవే కావాలి...

భీష్మ పర్వం

భగవద్గీత

విశ్వరూపం

అంపశయ్య

అభిమన్యుడు

రాత్రి యుద్ధం

కర్ణ పర్వం

నేలకూలిన సుయోధనుడు

స్త్రీ పర్వం

అనుశాసనిక పర్వం

ఆశ్రమవాస పర్వం

మహాప్రస్థాన పర్వం

భీష్మ పరాక్రమం

ద్రోణ పర్వం

సూచీముఖ పద్మవ్యూహం

అస్త్ర సన్యాసం

శల్య పర్వం

సౌప్తిక పర్వం

శాంతి పర్వం

అశ్వమేధ పర్వం

మౌసం పర్వం

స్వర్గారోహణ పర్వం

# భారతం

## విజ్ఞాన సర్వస్వం

భారతం సమస్త భారతీయ విజ్ఞాన, దర్శన శాస్త్ర సర్వస్వం. భారతంలో లేనిది ప్రపంచంలో లేదు. ప్రపంచంలో లేనిది భారతంలో లేదు. అందుకే అది విజ్ఞాన సర్వస్వం అయింది. కథాపరంగా భారతం కౌరవ, పాండవుల యుద్ధ కథ అనిపిస్తుంది. కథనపరంగా దానిలో సకల శాస్త్రాలు ఇమిడాయి.

అందుకే భారతాన్ని ధర్మతత్వవేత్తలు ధర్మశాస్త్రం అంటారు. ఆధ్యాత్మ కోవిదులు వేదాంతం అంటారు. నీతి విచక్షణులు నీతిశాస్త్రం అంటారు. కవులు మహాకావ్యం అంటారు. లాక్షణికులు సర్వలక్ష్యగ్రంథం అంటారు. చరిత్రకారులు ఇతిహాసం అంటారు. పౌరాణికులు పురాణమణి అంటారు.

ఇంతటి ప్రశస్తి పొందిన మహాభారతాన్ని సంస్కృత భాషలో వేద వ్యాసమహర్షి వ్రాశాడు. ఆయనను కృష్ణద్వైపాయనుడు అని కూడా అంటారు. ఆయన పరాశరమహర్షికి సత్యవతి యందు జన్మించాడు. కనుక "పారాశరుడు" అని "సాత్యవతేయుడు" అని కూడా పిలుస్తారు. ఒకే రాశిగా ఉన్న వేదాలను నాలుగు విభాగాలుగా రూపొందించినవాడు కనుక వేదవ్యాసుడయ్యాడు. ఆయన చెప్పగా వినాయకుడు భారతం వ్రాశాడు.


మహాభారతాన్ని పద్దెనిమిది పర్వాలుగా వ్యాసుడు మనకు అందించాడు. పేరునుబట్టి ఆ పర్వంలో వచ్చే కథ అర్థం అవుతుంది. ఈనాడు మనకు లభిస్తున్న మహాభారతం శ్లోకాల మొత్తం సంఖ్య లక్షాపాతికవేలు. వీటిలో పాతికవేలు శ్లోకాలు హరివంశ కథ.

లక్ష శ్లోకాల మహాభారతాన్ని మొదట "జయం" అనే పేరుతో పిలిచే వారు. కాలక్రమంలో "జయేతిహాసమే" అన్నివిధాలా పెద్ద స్థానం పొందినందున "మహాభారతం" అని పేరొందింది.

సంస్కృత మహాభారతాన్ని తెలుగులో మొట్టమొదటగా నన్నయ అనువదించాడు. ఆయన భారతంలోని ఆది, సభాపర్వాలను పూర్తిగాను, అరణ్య పర్వంలో కొంత భాగాన్ని తెనిగించాక పరమపదించాడు. ఆ తరువాత తిక్కన విరాట పర్వం మొదలుపెట్టి మిగిలిన పదిహేను పర్వాల్ని తెనిగించాడు. ఆ తర్వాత ఎర్రాప్రగడ ఆవిర్భవించి నన్నయగారు పూర్తి చేయకుండా వదలి వేసిన, తిక్కన గారు తెనిగించకుండా ఆపివేసిన మిగిలిన అరణ్యపర్వాన్ని ఆంధ్రీకరించాడు. ఈ ముగ్గుర్ని కవిత్రయం అంటారు. ఇది తెలుగు పద్య భారత ఆవిర్భావం కథ.

ఆ తర్వాత యెందరో మహాభారతాన్ని తెలుగు వచనంలో వ్రాశారు. కొందరు కొన్ని ఘట్టాల్ని తీసుకొని కృతులు వెలయించారు. తిరుపతి వేంకటకవుల "పాండవోద్యోగ విజయాలు" నాటకం భారతాన్ని తెలుగు ప్రజల నాలుకలపై నర్తింపజేసింది. అవన్నీ ఒక యెత్తు. మా తండ్రిగారు శ్రీ పురాణపండ రామమూర్తి వ్రాసిన భారతం ఒక యెత్తు. ఆయన మూల సంస్కృత శ్లోకాలతోబాటు విశిష్టమయిన తెలుగు వచనాన్ని జోడించి ఆంధ్రులకు అందించారు. ఇటువంటి గ్రంథం తెలుగులో నాటికీ నేటికీ అది ఒక్కటే. అయితే ఆ గ్రంథం పూర్తిగా ముద్రణ కాకుండానే ఆయన స్వర్గస్థులయ్యారు. వీరందరూ అక్షరోపాసకులకు ప్రాతః స్మరణీయులే.

భారతీయుల్నేకాక, ప్రపంచ సాహితీ పిపాసువుల్ని భారతం విశేషంగా ఆకర్షించింది. "అది మనిషి భావనలకు చక్కటి భాష్యం" అని పాశ్చాత్యులు అభివర్ణించారు. కౌరవ, పాండవ జ్ఞాతివైరాన్ని వర్ణించిన యీ గ్రంథంలో అంత గొప్పతనమేముంది? అసలు ఇది జరిగిన కథా? కాల్పానిక యితివృత్తమా? అనే సందేహాలు లేకపోలేదు. మహాభారతం జరిగిందో? లేదో? అనే మీమాంసను పండితులకు,



వ్యాస - వినాయకులు

పరిశోధకులకు వదిలివేసి యీ గ్రంథంలో వ్యాసుడేం చెప్పాడో చూద్దాం. అప్పుడు యీ గ్రంథం ఎంత విశిష్టమైనదో అవగతం అవుతుంది.

కురు - పాండవ యుద్ధకథను వదిలివేస్తే భారతంలో ఎక్కువభాగం మానవ జీవితాన్ని మెరుగుపరచగల కథలతో, ధర్మసూక్ష్మాలతో నిండి వుంది.

రాజనీతి వివరాలున్నాయి. యుద్ధనీతి విధినిషేధాలున్నాయి. పౌరపాలనా రీతులున్నాయి. పతివ్రతా ధర్మాలున్నాయి. ఇవన్నీ ఒక యెత్తు. విదురనీతి, సనత్సుజాతీయం, భగవద్గీత, శాంతి పర్వం యివన్నీ ఒక ఎత్తు ముఖ్యంగా మూల భారతం లోని "వ్యాసఘట్టాలు" మేధావులకు ఆలోచనామృతాలు.

మహాభారత మహాగ్రంథానికి దారిచూపే యీ చిన్న పుస్తకం చదవండి. అంతటితో ఆగక, మూల భారతాన్ని, కవిత్రయ భారతాన్ని యితర భారతాల్ని చదవండి. మహాభారతం విజ్ఞాన సర్వస్వం యెలా అయిందో మీకే అర్థం అవుతుంది.

# ఆది పర్వం

నారాయణం నమస్కృత్య
నరం చైవ నరోత్తమం!
దేవీం సరస్వతీవ్యాసం
తతోజయ ముదీరయేత్ !

"భారత కథా సూత్రాధారి నారాయణునకు (శ్రీకృష్ణుడు) ఆయన అంశతో జన్మించిన నరునకు (అర్జునుడు) సకల కళ్వాస్మరూపిణి, మాతృకావర్ణ రూపిణి సరస్వతికి, మహాభారతకర్త వ్యాసునకు నమస్కరించి జయేతిహాసాన్ని చదవాలని ఆర్ష వచనం"

భారతదేశాన్ని సూర్యవంశ రాజులు, చంద్రవంశ రాజులు పరిపాలించారు. చంద్రవంశ రాజులలో యయాతి ప్రసిద్ధుడు. ఈ వంశంలో జన్మించినవాడే దుష్యంతుడు. ఆయనకు శకుంతల యందు పుట్టినవాడు భరతుడు. ఈ వంశస్థుడే

హస్తి అనే రాజు అతడి పేరున హస్తినాపురాన్ని నిర్మించారు. చంద్రవంశంలోనే కురు పుట్టాడు. అతడి పేరున కురువంశం వర్ధిల్లింది కురురాజ్యం విస్తరించింది. కురు వంశీయులు హస్తినాపురాన్ని రాజధానిగా పరిపాలన సాగించారు.

## భీష్ముడు

భరతుని తర్వాత కురువంశంలో ప్రసిద్ధి చెందినవాడు శంతన మహారాజు. ఆయన ప్రజారంజకంగా పరిపాలన సాగిస్తున్నాడు. ఒకనాడు గంగానదీ తీరాన వేటకై వెళ్ళాడు. తిరిగి వస్తుండగా మానవ స్త్రీ రూపంలో వున్న "గంగ" కనిపించింది. ఆయన ఆమెను ప్రేమించాడు. అప్పుడు గంగా యిలా అంది.

"శంతనా! నేనేం చేసిన నువ్వు అడ్డు చెప్పరాదు. అలా చెప్పిన మరుక్షణం నిన్ను విడిచి వెళ్ళిపోతాను. ఈ షరతు యిష్టమైతే పెళ్ళిచేసుకో."

శంతనుడు అంగీకరించాడు. రాజధానికి తీసుకవచ్చి గంగనువిధ్యుక్తంగా వివాహం చేసుకున్నాడు. వారికి కొడుకు పుట్టాడు. గంగ వాణ్ణి నదిలో పారవేసింది. ఆమె మీది మోహంతో, పైగా ఆడి తప్పరాదన్న భావంతో శంతనుడు అడ్డు చెప్పలేకపోయాడు. ఇలా ఏడుగురు మగశిశువుల్ని కని గంగాదేవి నదిలో పారవేసింది. ఎనిమిదవసారికూడా కొడుకు పుట్టాడు. వాడిని కూడా పారవేయాలనుకొంది.

కాని శంతనుడు అడ్డుచెప్పాడు. అప్పుడు గంగ శంతనుని విడిచిపెట్టి వెళ్ళిపోతూ యిలా అంది.

"మహారాజా! నేను గంగా నదినని నీకు తెలియదు. పైగా బ్రహ్మ అష్ట వసువులు నా కడుపున పుడతారని శపించాడు. ఏడుగురుని వెంటనే గంగలో కలపడంవలన వారికి శాపం తీరింది. ఈ ఎనిమిదవవాడు భూలోకాన కీర్తిమంతుడై వెలుగొందుతాడు. ఇతడిని నా దగ్గర కొంతకాలం వుంచుకొని పంపిస్తాను."

కొన్నాళ్ళు గడిచాయి. గంగదగ్గర ఆ బాలకుడు పెరిగి పెద్దవాడయ్యాడు. విద్యాబుద్ధులు నేర్చాడు. పరశురాముని దగ్గర విలువిద్య అభ్యసించాడు.



గంగ శంతనులు

ప్రాజ్ఞత వచ్చింది. అప్పుడు సకల విద్యావర్చస్సుతో వెలుగొందుతున్న బాలకుణ్ని తెచ్చి గంగాదేవి మహారాజుకు అప్పగించింది. ఆతడికి దేవవ్రతుడు అని పేరు పెట్టింది.

దేవవ్రతుడు తండ్రి శంతనుని కంటి వెలుగై ప్రజల మనసున పూజనీయుడై పెరిగాడు. కొంతకాలం గడిచింది.

ఒకనాడు శంతనుడు యమునా తీరాన అడవులలో వేటకు వెళ్ళాడు.

అక్కడ ఒక బెస్తకన్యను చూశాడు. ఆమె పేరు సత్యవతి. అతిలోక సౌందర్యవతి. రాజు మనసు చలించింది. ఆమెను కామించాడు. పెండ్లి చేసుకొంటానన్నాడు. అప్పుడామె తండ్రి దాశరాజు వచ్చి శంతనునితో యిలా అన్నాడు:



శంతనుకు గంగ బిడ్డనప్పగించడం

"మహారాజా! మా బిడ్డను నీకు కట్టబెడతాం, కాని ఒక షరతు. దీనికి పుట్టిన పిల్లలకే రాజ్యాధికారం కావాలి."

దాశరాజు మాటలు విని శంతనుడు ఎంతో విచారించాడు. యువరాజు పదవినధిష్టించగల దేవవ్రతుడు ఉన్నాడు. దాశరాజు కోర్కెను తను తీర్చలేడు.

మారు పలకలేక శంతనుడు రాజధానికి తిరిగి వచ్చాడు. విచారంగా

వున్నాడు. సత్యవతిపైనుంచి ఆలోచన మరలడంలేదు. తండ్రి విచారానికి కారణాన్ని దేవవ్రతుడు కనిపెట్టాడు. కారణం తెలుసుకొన్నాడు.

వెంటనే బెస్తపల్లెకు వచ్చాడు. దాశరాజు కోరిక తీరుస్తానన్నాడు. అప్పుడు దాశరాజు యిలా అన్నాడు :



భీష్మ ప్రతిజ్ఞ

"ఓ రాచబిడ్డా! నువ్వు రాజ్యం కోరుకోక పోవచ్చు. కాని నీ బిడ్డలు వూరుకుంటారా?"

ఆపై దేవవ్రతుడు యిలా అన్నాడు :

"దాశరాజా! నేను రాజ్యం కోరను వివాహం చేసుకొనను. అందుచేత

నాకు పిల్లలు పుట్టే ప్రసక్తిలేదు. పిల్లలే లేకుంటే యిక వారు రాజ్యాన్ని కోరే అవకాశం లేదు కదా. నా ప్రతిజ్ఞ.

దేవవ్రతుని మాటలకు దాశరాజు సంతోషించాడు. సత్యవతిని శంతనున కిచ్చి వివాహం చేశాడు.

లోకంలో ఎవ్వరు చేయనంతటి భీషణ ప్రతిజ్ఞ చేశాడు కనుక నాటినుంచి దేవవ్రతుడు "భీష్ముడు" అని పేరు పొందాడు. కౌరవ పాండవుల తాతయైన తదుపరి యెన్నో కష్ట పరిస్థితులలో వారికి మార్గదర్శనం చేశాడు.

కుమారుని ఆదర్శానికి మెచ్చుకొని శంతనుడు అతడికి "ఎప్పుడు కోరుకొంటే అప్పుడు మరణం" వచ్చేటట్లు వరం ఇచ్చాడు. దానినే "స్వచ్ఛంద మరణం" అంటారు.

## వంశం నిలపాలి....

కాలం గడిచింది. శంతనునకు సత్యవతి యందు ఇద్దరు కొడుకులు జన్మించారు. వారిపేర్లు చిత్రాంగదుడు, విచిత్రవీర్యుడు. ఆ తర్వాత శంతన మహా రాజు మరణించాడు. భీష్ముడు తాను చేసిన ప్రతిజ్ఞను అనుసరించి చిత్రాంగదునికి పట్టాభిషేకం చేశాడు. అతడు కూడా ఆ తర్వాత ఒక యుద్ధంలో మరణించాడు. అప్పుడు విచిత్రవీర్యుడు రాజయ్యాడు. కాశీరాజు కుమార్తెలు అంబిక, అంబాలిక లను భీష్ముడు విచిత్రవీర్యునికిచ్చి వివాహం చేయించాడు.

విచిత్రవీర్యుడు కొంతకాలం రాజ్యం చేసి సంతతి లేకుండానే మర ణించాడు. వంశం నశించిపోతుందని సత్యవతి బాధపడింది. భీష్మణ్ని వివాహం చేసుకొని, రాజ్యాధికారం నిర్వహించమని కోరింది.

మాట తప్పనన్నాడు. భీష్ముడు అప్పుడు ధర్మశాస్త్ర గ్రంధాలు తిరగ వేశారు. వితంతువులైన కోడళ్ళయందు మరిది లేదా, బావ ద్వారా సంతానాన్ని పొంది, రాజవంశాన్ని నిలపవచ్చునని స్మృతి అవకాశం యిచ్చింది. దానినే "దేవల న్యాయం" అంటారు.

భీష్మునితో సంప్రదించి సత్యవతి తనకు పరాశరునివల్ల జన్మించిన వ్యాసుణ్ని పిలిపించింది. సంగతి చెప్పింది. వంశాన్ని నిలపమని చెప్పి వ్యాస మహర్షిని అంగీకరింపజేసింది.

## ధృతరాష్ట్రుడు-పాండురాజు

వ్యాసుడు ధర్మశాస్త్రాన్ని మననం చేసుకున్నాడు. మరదళ్ళకు పుత్ర ప్రాప్తి కలిగించడం ద్వాపరయుగాంతం వరకు తప్పులేదని నిర్ధారించుకొన్నాడు. ఒకనాటి రాత్రి ఆ మహర్షి దగ్గరకు అంబికను పంపారు.

ఆమె ఆయన గెడ్డాన్ని, జడనను, శుష్కించిన దేహాన్ని చూసి, భయ పడినట్లు కనులు మూసుకుంది. అయిన ఆయన ఆమెకు పుత్రుణ్ని అనుగ్రహిం చాడు. ఆమె కుమారుణ్ని కన్నది. అతడు పుట్టు గ్రుడ్డివాడు. సత్యవతి విచా రించింది.


ఈ సారి అంబాలికను పంపింది. ఆమె ఆ మహర్షి రూపాన్ని చూసి వెల వెలబోయింది. ఆమెకు ఋషి అనుగ్రహం వల్ల కుమారుడు జన్మించాడు. కాని అతడు పాండురోగంతో పుట్టాడు. సత్యవతి ఉత్తమ పుత్రుడి కోసమని అంబికను మరల వెళ్ళమంది. ఆమె వెళ్ళక దాసీని పంపింది.

ఆ దాసీకన్య వ్యాసమహర్షిని భక్తిశ్రద్ధలతో పూజించింది. ఋషి ఆమెకు పుత్రుణ్ని ప్రసాదించాడు. అతడే విదురుడు. వ్యాసుడు ఆశ్రమానికి వెళ్ళిపోయాడు.

జరిగిన దానికి సత్యవతి విచారించింది. కాలగతిని మర్చలేరని, బుద్ధిని యెవరూ మార్చజాలరని భీష్ముడు ఆమెను వోదార్చాడు.

పిల్లలు పెరిగి పెద్దవారయ్యారు. పెద్దవాడు ధృతరాష్ట్రుడు. అతడికి గాంధర రాజపుత్రి, శకుని సోదరి అయిన గాంధారినిచ్చి వివాహం చేశారు. రెండవవాడు పాండురాజు. అతడికి యాదవరాజు శూరసేనుని కుమార్తె కుంతిని మద్రరాజు శల్యుని చెల్లెలు మాద్రిని యిచ్చి భీష్ముడు వివాహం చేయించాడు. గాంధారి పరమ పతివ్రత. భర్తకు కళ్ళులేవు కనుక ఆమె తానుకూడా కన్నులకు గంతలు కట్టుకొంది.

పుట్టుగుడ్డివాడైనందున ధృతరాష్ట్రుడు రాజ్యకార్యములు నిర్వర్తించ లేడు. అందుకని అన్నగారి పేరున పాండురాజు రాజ్యాధికారం చెలాయిస్తున్నాడు. ధిగ్విజయ యాత్రలుచేసి కౌరవ సామ్రాజ్యాన్ని విస్తరింప జేశాడు.



ధృతరాష్ట్రి, పాండురాజు, విదురుల జననం

కుంతి కన్యగా ఉన్నప్పుడు దుర్వాసుని మంత్రోపదేశం పొందింది. మంత్ర మహిమనుపరీక్షించాలని సూర్యుణ్ని ప్రార్థించింది. ఆ కర్మసాక్షిప్రత్యక్షమై ఆమెకు సద్యోగర్భాన పుత్రుణ్ని అనుగ్రహించాడు. అతడే కర్ణుడు. కన్యగాకుంతి కనిన ఆ కుమారుణ్ని తొట్టిలోపెట్టి నదిలో వదిలేసింది. ఆ తొట్టి అధిరథుడనే ఒక రథసారథికి దొరికింది. అతడు కౌరవుల వద్ద సారథిగా వున్నాడు. అతడి

భార్య రాధ. వారికి పిల్లలు లేరు. పెట్టెలో దొరికిన ఆ బాలునికి రాధేయుడని పేరు వచ్చింది. అతడు పెరుగుతున్నాడు.

కాలచక్రం తిరుగుతోంది. ఒకనాడు పాండురాజు వేటకు వెళ్ళాడు. అడవిలో ఒకచోట క్రీడిస్తున్న జింకలను చూశాడు. వాటిలో ఆడదానిని బాణంవేసి చంపాడు. అప్పుడు మగ జింక యిలా శపించింది.

"ఒరే! దుష్టుడా! మేము ఆనందించుచుండగా, నా భార్యను చంపావు కనుక నువ్వు నీ భార్యను తాకిననాడు మరణిస్తావు."

జింక శపించడమేమిటా అని పాండురాజు ఆశ్చర్యపోయాడు. ఇంతలో అక్కడ జింక మాయమైంది. ఆ స్థానంలో ముని ఒకడు వున్నాడు. ముని దంపతులు జింక రూపంలో సంచరించారని అతడు గ్రహించాడు. కాని సమయం మించి పోయింది.

ఆపై పాండురాజు హస్తినాపురం వెళ్ళలేదు. కుంతి, మాద్రికూడా అరణ్యానికి వచ్చారు. ముగ్గురు ముని వృత్తిలో కాలం గడుపుతున్నారు. తమకు సంతానం కలిగే అవకాశం లేదని బాధపడ్డారు. అప్పుడు కుంతి తన చిన్ననాడు దుర్వాసఋషి చెప్పిన మంత్రం గురించి చెప్పింది. పాండురాజు అంగీకరించాడు. కుంతి మొదట యమధర్మరాజును, తర్వాత వాయుదేవుణ్ని తర్వాత ఇంద్రుణ్ని ప్రార్థించింది. వారి అంశలతో ధర్మరాజు, భీముడు, అర్జునుడు జన్మించారు.

అప్పుడు మాద్రి యిలా అంది.

"అక్కా! నాకూ మంత్రాన్ని ఉపదేశించు. నా కడుపు పండించు కొంటాను"

మాద్రి ఆశను అర్థంచేసుకున్న కుంతి ఆమెకు కూడా మంత్రాన్ని ఉపదేశించింది. మాద్రి దానిని అనుషించి అశ్వనీకుమారుల్ని ప్రార్థించింది. వారి వరంతో కవలల్ని కన్నది. వారే నకుల, సహదేవులు.

ఇలా పాండురాజుకు ఐదుగురు పిల్లలు, కలిగిన తరుణంలోనే అక్కడ హస్తినాపురంలో గాంధారిగర్భాన వందమంది పిల్లలు, ఒక కుమార్తె దుస్సల

జన్మించారు, ఆ వందమంది 'కౌరవులు' అయ్యారు. పాండుపుత్రులు 'పాండవులు' అయ్యారు.

ఒకనాడు పాండురాజు కామోద్రేకంతో మాద్రిని అనుభవించాడు. ఫలితంగా అతడు మరణించాడు. పిల్లల్ని కుంతికి అప్పగించి మాద్రి భర్త చేతిమీద సహగమనం చేసింది.

## ఆచార్య ద్రోణుడు

పాండురాజు అడవిలో మునివృత్తిని అవలంభించిన నాటినుంచి ధృతరాష్ట్రుడే రాజ్యాధికారం నెరపుతున్నాడు. భీష్ముడు అతడికి సహాయ సహకారాలు అందిస్తున్నాడు.

పాండురాజు మరణానంతరం మునులు కొందరు పాండవుల్ని, కుంతిని వెంటపెట్టుకొని వచ్చి ధృతరాష్ట్రునికి అప్పగించి వెళ్ళారు. వారిని గూడా ధృతరాష్ట్రుడు ప్రేమగా చూసేవాడు.


కౌరవ, పాండవులు విద్యాభ్యాసం ప్రారంభించారు. గుణగణాలలో వారిరువురి మధ్య యెంతో వ్యత్యాసం వుంది. బల పరాక్రమాదులలో కూడా యెంతో తేడా వుంది. పాండవులు మంచి మర్యాదలతో వ్యవహరించేవారు. కౌరవులు కొంచెం స్వాత్కర్షతో, యధేచ్ఛగా వుండేవారు.

ఒకప్పుడు వారు అడవిలో బంతి ఆట ఆడుతుండగా బంతి నూతిలో పడింది. అది చాలా లోతైన బావి. బంతి తీయడం బాలకులకు తెలియలేదు. ఏం చేయాలో తోచడంలేదు.

ఇంతలో అటుగా ఒక బ్రాహ్మణుడు వచ్చాడు. ఆయనలో దివ్యకాంతి కనిపిస్తోంది. గంభీర వర్చస్సు కనిపిస్తోంది. బాలకుల అవస్థ చూసి ఆయన వారికి వచ్చిన ఆపద యేమిటని అడిగాడు. సంగతి తెలుసుకొన్నాడు. వెంటనే విల్లు అందుకొని బాణాలు వరుసగా కొట్టి బంతిని సునాయాసంగా పైకి తీశాడు.

ఆయన సమయస్ఫూర్తి బాలకులకు ఆశ్చర్యం కలిగించింది. వారాయ

నను తమ తాత అయిన భీష్ముని దగ్గరకు తీసుకువెళ్ళి సంగతి చెప్పారు. భీష్ముడు ద్రోణుని వివరం అడగగా ఆయన తన కథ యిలా వివరించాడు.



ద్రోణుని అస్త్రవిద్యా కౌసల్యం

"నేను భరద్వాజ కుమారుణ్ని. పాంచాలరాజు పృషతుని కొడుకు ద్రుపదుడూ, నేనూ సహాధ్యాయులం. అతడు రాజయాడు. నేను కృపాచార్యుని సోదరి కృపిని వివాహం ఆడాను. మాకు అశ్వత్థామ అనే కొడుకు వున్నాడు. దుర్భర దారిద్ర్యంలో వున్న నేను ద్రుపదుని సహాయం కోరాను. అతడు పరిహసించాడు. పాంచాలంనుంచి యిటు వస్తున్నాను. సకల ధనుర్విద్యను అభ్యసించిన వాణ్ని."

ద్రోణుని మాటలు విని భీష్ముడు ఆ ఆచార్యుని తన మనవలకు విలు విద్య నేర్పమని నియమించాడు. అప్పటికే కౌరవ, పాండవ బాలకులు కృపా చార్యుని వద్ద కొంత విద్య అభ్యసించారు.

ద్రోణాచార్యుని నిర్దేశకత్వంలో వారు విల్లు, గద, ఖడ్గాది యుద్ధ విద్య లలో ఆరితేరుతున్నారు. అయితే కౌరవులలో పెద్దవాడైన దుర్యోధనునికి, పాండవులలో రెండవవాడైన భీమునికి ఎప్పుడూ సరిపడేదికాదు. దుర్యోధనుడు భీమునికి విషాన్నం పెట్టించాడు. పాములచే కరిపించాడు. అయినా భీముడు చెక్కుచెదర లేదు. కాని పాండవ కౌరవుల మధ్య వైమనస్యాలు ముదురుతున్నాయి.

# సైనిక కళాశాల

భీష్ముని సూచనమేరకు ద్రోణుడు ఆనాడు సైనిక కళాశాల ప్రారంభిం చాడు. ధైర్యసాహసాలు, బలం, కులగోత్రాలు వున్న ప్రతివాడికి విలువిద్య, రణ విద్యలు, నేర్పుతానని ద్రోణుడు ప్రకటింపజేశాడు. ఆ విధంగా ఆయన ఆనాడు సైనిక కళాశాలకు కులపతి అయ్యాడు.

కౌరవులు, పాండవులు, మరెన్నో దేశాల రాజకుమారులు ఆయన దగ్గర అస్త్ర విద్యాభ్యాసం చేశారు. ఒకసారి ఆయన హస్తినాపుర నగర మధ్యంలో ప్రజల సమక్షంలో తన శిష్యుల విద్యా ప్రదర్శన ఏర్పాటు చేశాడు. ఆ పరీక్షలో అందరికన్న మిన్నగా అర్జునుడు నిలిచాడు. అయితే కర్ణుడుకూడా పోటీకి వచ్చాడు. అతడు ఉత్తమకుల సంజాతుడు కాడన్న మీమాంస వచ్చింది.

అప్పుడు పాండవులపై అక్కసుతో దుర్యోధనుడు కర్ణుడికి అంగరాజ్య పట్టాభిషేకం చేశాడు. నాటినుంచి కర్ణుడు దుర్యోధనునికి ఆప్తమిత్రుడయ్యాడు. ఆనాటి బలప్రదర్శనలో భీముడు, దుర్యోధనుడు సమఉజ్జీలుగా నిలిచారు. మొత్తం మీద ఆ విద్యా ప్రదర్శనం కౌరవ పాండవుల నైపుణ్యాన్ని వెల్లడించడమే కాక వారి మధ్య కక్షను మరింత పెంచింది.

## ద్రుపదుని గర్వభంగం

హస్తినాపురంలో యేనోట విన్నా పాండవ, కౌరవుల విద్యా నైపుణ్య ప్రశంసలే వినవచ్చాయి. అందరూ ఆచార్య ద్రోణుని విద్యా బోధనను ఎంత గానో అభినందించారు. తన శిష్యులందరూ ఆణిముత్యాలుగా రూపొందారని ద్రోణుడు కూడా యెంతో ఆనందించాడు. ఆయన తన శిష్యులను పిలిచి యిలా అన్నాడు. "నాయనలారా! మీరందరూ శ్రద్ధాభక్తులతో అభ్యసించి, సాధన చేసిన విద్యాబుద్ధులను నిన్న ప్రదర్శించి అందరి మెప్పులు పొందారు. మాకు గురుదక్షిణ యివ్వరా ?"

ఆచార్యుని మాటలు విని శిష్యులందరూ రకరకాల కానుకలిచ్చారు. అర్జునుడు మాత్రం యేమీ యివ్వలేదు. ఆయనకు అందరికన్న మేలైన కానుక యివ్వాలని అతడి ఆశ. అప్పుడు అర్జునుని చూసి ద్రోణుడు యిలా అన్నాడు.

"చిరంజీవీ! విద్యాభ్యాస కాలంలో ద్రుపదుడు నాతో ఎంతో స్నేహంగా వుండేవాడు. కాని రాజైనాక గర్విష్టి అయ్యాడు. దుర్భర దారిద్ర్యంలో వున్న నేను సాయం చేయమని కోరగా అవమానపరిచాడు. అతడిని బంధించి నాకు కానుకగా ఇయ్యి. ఈ ద్రోణుడెంతటి శిష్య సంపద వున్నవాడో ద్రుపదుడికి ఎరుక పరుస్తాను." గురువుగారి అభిమతానుసారం అర్జునుడు ద్రుపదునిపై దండెత్తి వెళ్ళాడు. అతడి పరాజితుని చేసి, బంధించి తీసుకువచ్చి ద్రోణుడు పాదాల చెంత వదిలాడు. ద్రోణుడు ద్రుపదునికి నీతిబోధ చేసి విడిచి పెట్టాడు. అప్పుడు ద్రుపదుడు అర్జునుణ్ణి అల్లుడిగా చేసుకోనాలని యజ్ఞంచేసి ద్రౌపది అనే కన్యను, ద్రోణుణ్ణి చంపగల వీరుడైన ధృష్టద్యుమ్నుణ్ణి పొందాడు. వారు పెరిగి పెద్దవారవు తున్నారు.

## ధర్మరాజు

పాండవులలో పెద్దవాడైన ధర్మరాజు అందరిలోకి సౌమ్యుడు, స్థిర సంకల్పుడు. ఆడితప్పని ధీరుడు. కౌరవులలో పెద్దవాడైన దుర్యోధనుడు యిందుకు విరుద్ధమైన ప్రవృత్తి గలవాడు. అతడు అహంకారి, కుటిలుడు, సందర్భాన్ని బట్టి

మాట మార్చే దుష్టుడు. జ్ఞాతులలో యిటువంటి స్వభావ వైరుధ్యం ఒక సహజ లక్షణం.

భీష్మాది పెద్దలు కౌరవుల ఆగడాల పట్ల చింతిస్తున్నారు. పాండవుల సద్గుణాలు చూసి ఆనందిస్తున్నారు. ముఖ్యంగా భీముణ్ణి పాములచేత కరిపించి, విషాన్నం తినిపించి దుర్యోధనుడు చేసిన అకృత్యాలు విదురాదుల్ని ఎంతగానో



ద్రుపదుని గర్వభంగం

వేధించాయి. అయితే భీముడు ప్రాణాపాయం లేకుండా ద్విగుణీకృతమైన శక్తి యుక్తులతో పెరగడం వారికి ఆనందప్రదం అయింది. రోజులు గడుస్తున్నాయి.

యువరాజ పట్టాభిషేకం ఎవరికి చేయాలన్న మీమాంస తల ఎత్తింది. ధృతరాష్ట్రుడు విదురుణ్ని, భీష్ముణ్ని సంప్రదించాడు. పాండురాజు రాజ్యభారం

వహించి, అజేయ పరాక్రమాలతో విక్రమించి సామ్రాజ్యాన్ని విస్తరించిన ధీశాలి. కనుక అతని పెద్ద కుమారుడు ధర్మరాజుకే యువరాజు పదవి ఇవ్వాలని పెద్దలు నిర్ణయించారు. ధృతరాష్ట్రుడు ధర్మం తలచి అలాగే చేశాడు.

ధర్మరాజు యువరాజయ్యాడు. అహింసావ్రతంతో, ధర్మపరాయణతతో, దయామూర్తియై ధర్మరాజు ప్రవర్తిస్తున్న తీరు సకల ప్రజలకు ఆమోదయోగ్యం అయింది. అతడ్ని అందరూ కీర్తించసాగారు. అతడి నిర్ణయాలు ప్రజారంజకంగా వుంటున్నాయి. భీమార్జునులు అన్నమాట జవదాటక సహకరిస్తున్నారు. పాండవులందరిదీ ఒకేమాట. అదే ధర్మరాజు మాట.

## దుష్ట చతుష్టయం

పాండవుల ప్రశస్తి కౌరవులకు కంటగింపుగా వుంది. అందునా యేనాడో మరణించిన పాండురాజు కుమారుడు యువరాజు కావడం దుర్యోధనునకు కన్నెర్రగానే వుంది. పైగా దిక్కులేని పాండవులకు తమ తండ్రి ఆశ్రయం ఇచ్చి, విద్యాబుద్ధులు నేర్పించి, పెద్దవారిని చేశాడని, అటువంటి వారు తమ మోచేతి నీరుతాగి పడి ఉండక రాజ్య సింహాసనం అధిష్టించడం యేమిటి అని దుర్యోధనుడి అక్కసు.

కౌరవ మహాసామ్రాజ్యలక్ష్మికి నాధుడ్ని కావాలని అతడి ఆరాటం. అతడికి తమ్ముడు దుశ్శాసనుడు, మేనమామ శకుని, స్నేహితుడు కర్ణుడు వంత పాడుతున్నారు. వీరు నలుగురిని దుష్టచతుష్టయం అంటుంటారు. వీరి బుద్ధులు ఆలోచనలు యెప్పుడూ వక్రంగా వుంటాయి. పరులకు హాని చేయడం వీరి స్వభావం అందుచే వీరికి పేర్లు సార్ధకం అయింది.

పాండవుల ప్రభావం చూసి అసూయ చెందిన దుర్యోధనుడు తన వారితో మంతనాలు జరిపాడు. మేనమామ శకుని ప్రోద్బలం చేశాడు. ఒకనాడు తండ్రి దగ్గరకు వెళ్ళి దుర్యోధనుడు యిలా అన్నాడు.

"తండ్రీ ! పాండవుల కీర్తి విన్నావుకాని ఒక విషయం ఆలోచించలేదు. ధర్మరాజును యువరాజునుచేసి, మాకు అన్యాయం చేశావు. భీష్మాదులు వారిపైపే వున్నారు. ఇక మేము, మా పిల్లలు తరతరాలపాటు దాస్యం చేస్తుండాలి. పెద్దవాడి

పైన నీకు, నీ సంతానానికి రాజ్యాధికారం వుండాలి. కాని తమ్ముడి పిల్లలకు అధికారమేమిటి? ఏదో విధంగా వారిని సాగనంపి రాజ్యం నాకు వచ్చేటట్లుచూడు.''



దుష్ట చతుష్టయం

బేలమై, దీనంగా పలికిన దుర్యోధనుని మాటలు ధృతరాష్ట్రునిపై బాగా పని చేశాయి. తన కుమారుని కోరిక తీర్చాలని గ్రుడ్డిరాజు భావించాడు. దుర్యోధనుడికి అభయం ఇచ్చాడు.

ఒకనాడు ధృతరాష్ట్రుడు ధర్మరాజును పిలిపించాడు. పెదతండ్రి కబురు అందుకొని యుధిష్ఠిరుడు వచ్చాడు. (ధర్మరాజునే యుధిష్ఠిరుడు అంటారు) పెద

తండ్రికి వందనం చేసి సంగతిని అడిగాడు. అప్పుడు ధృతరాష్ట్రుడు ధర్మరాజుతో అనునయంగా ఇలా అన్నాడు.

"నాయనా! యువరాజువై ప్రజారంజకమైన రీతిలో నువ్వు గైకొంటున్న నిర్ణయాలు మా కెంతో ఆనందం కలిగిస్తున్నాయి. కాని యువరాజు పదవి నధిష్టించినవాడు దేశాటనం చేయాలి. ప్రజల్ని కలుసుకోవాలి. కనుక నువ్వు మీ అమ్మని, సోదరుల్ని వెంటబెట్టుకొని ముందు వారణావతం వెళ్ళు కొంతకాలం అక్కడ వుండి, నీ తండ్రికి ఉత్తమ లోకాలు చేరే పుణ్యకార్యాలు చెయ్యి. అక్కడ మీ నివాసానికై సకల సదుపాయాలతో భవనం ఏర్పాటు చేయించాను."

పెద తండ్రి మాటలు విని, ధర్మరాజు ఒక మంచిరోజున శుభఘడియ వేళ తల్లిని, సోదరులను తీసుకొని కాశీనగరానికి బయలుదేరి వెళ్ళాడు.

## లక్క యిల్లు

పాండవుల ప్రయాణానికి కొన్ని రోజుల ముందే దుర్యోధనుడు తను నమ్మిన బంటయిన పురోచనుని కాశీనగరం పంపాడు. అక్కడ పాండవుల కోసం లక్కయిల్లు నిర్మింపజేశాడు. వారందులో వుండగా సులభంగా తగుల బెట్టించ వచ్చునని అతని దురాలోచన.

కొన్నాళ్ళకు పాండవులు వారణావతం చేరారు. అక్కడ లక్క యింటిలో ప్రవేశించారు.


సుఖంగానే కాలం గడుస్తోంది. పురోచనుడు సమయం కోసం వేచి వున్నాడు. ఇంతలో ఒకనాడు విదురుని దగ్గర నుంచి ఒక సేవకుడు వచ్చాడు. పాండవుల్ని రహస్యంగా కలుసుకొన్నాడు, దుర్యోధనుడి పన్నాగం చెప్పాడు.

"ఈ నెల బహుళ చతుర్ధశినాడు పురోచనుడు లక్కయిల్లు తగులబెడ తాడని యెలాగో జాగ్రత్త పడమని" హెచ్చరించి వెళ్ళాడు.

ధర్మరాజు తమ్ములతో ఆలోచించాడు. లక్కయింటి నుంచి బయటకు సొరంగమార్గం త్రవ్వాలని నిర్ణయించారు.

ఆ పని రహస్యంగా ప్రారంభం అయింది. ఊరవతల అడవి మధ్యకు

సొరంగం తవ్వేశారు. తాము తప్పించుకొన్నప్పుడు తెలియకుండా చేయాలని మరొక ఉపాయం ఆలోచించారు. ఒక ముదుసలినీ, ఆమె అయిదుగురు సంతానాన్ని ఆ లక్క యింటిలో వుంచి వారు చతుర్ధశి రోజున ముందుగానే సొరంగ మార్గం ద్వారా వెళ్ళిపోయారు.



అర్ధరాత్రి అయింది. పురోచనుడు స్వామి కార్యం నెరవేర్చాలని లేచాడు. అంతా పరికించాడు. అంతా నిశ్శబ్దం. నగరం నిద్రపోతోంది. అదే సమయం అని లక్క యింటికి నిప్పు పెట్టాడు. మంటలు లేచాయి. హాహాకారాలు వినిపించాయి.

సజ్జనులయిన పాండవులు మరణించారని అందరూ విలపించారు. పురోచనుడు ఆనందంతో దుర్యోధనుని వద్దకు వెళ్ళి శత్రునాశనం చేశానని చెప్పాడు.

దుర్యోధనుడు తన అనుచరులతో బాటు ఆ రోజు యెంతో ఆనందించి విందులు చేసుకొన్నారు.

పాండవులు, తమ తల్లిని వెంటపెట్టుకొని ఆ సొరంగం గుండా నడిచి నడిచి అడవిలో పైకి వచ్చారు. అంతా చీకటి, అలిసిపోయిన వారారాత్రి అక్కడ ఒక చెట్టు క్రింద విశ్రమించారు.

## హిడింబ వధ

అది గంగా నదికి ఆవలితీరాన దక్షిణ ప్రాంతం. అంతా అడవి. క్రూర మృగాలు, రాక్షసులు సంచరించే ఆ రాత్రి తల్లిని, సోదరులను సుఖంగా నిద్ర పోనిచ్చి భీముడు మాత్రం మెలకువగా వున్నాడు. వారికి ఎటువంటి ఆపదా రాదని కావలి కాస్తున్నాడు.

ఆ ప్రాంతంలో హిడింబుడు అనే రాక్షసుడు వున్నాడు. వాడు నర మాంస భక్షకుడు. వేటకు బయలుదేరిన వాడికి నరవాసన తగిలింది. పెద్దగా ధ్వని చేస్తూ అక్కడికి వచ్చాడు. ఆరుగురు మనుష్యులున్నారు. హాయిగా భక్షించ వచ్చునని హిడింబుడు వికటాట్టహాసం చేసి ముందుకు ఉరికాడు.

ఘోర రూపంతో భయంకర ధ్వనులు చేస్తున్న హిడింబుని భీముడు చూశాడు. వాడు తమను భక్షించగలడని పసికట్టాడు. భీముడు కూడా విజృం భించాడు. అక్కడ యుద్ధం చేస్తే తన వారికి నిద్రాభంగం అని హిడింబుడిని దూరంగా లాక్కుపోయాడు.

రెండు ఏనుగులు ఢీ కొన్నట్లు, రెండు కొండలు కొట్టుకొన్నట్టు ఇద్దరూ భయంకరంగా ముష్టి యుద్ధం చేశారు. చివరకు భీముడి చేతిలో హిడింబాసురుడు చచ్చిపోయి నేలకూలాడు.

హిడింబుని చెల్లెలు హిడింబి, ఆమె అన్నగారి మరణ వార్త విని పరు గున వచ్చింది. అక్కడ కుప్పకూలిన అన్న శవాన్ని చూసి విలపించింది. అంత లోనే తెప్పరిల్లింది. పురుషహంకారంతో, రాజలక్షణాలతో మదగజంవలె వెలుగొందు తున్న భీముణ్ని చూసి ప్రేమించింది. వారికి కుంతి వివాహం చేయించింది.

వారిద్దరికి ఘటోత్కచుడు అనే బాలుడు జన్మించాడు. పుట్టిన వెంటనే పెరిగి, ప్రాజ్ఞులు కావడం రాక్షసజాతి శిశువులలో ఒక విచిత్ర లక్షణం. ఘటోత్కచుడు అలా పెరిగి పెద్దవాడై తండ్రితో యిలా అన్నాడు.



భీముడు హిడింబుని చంపుట


"తండ్రీ! నేను మా అమ్మతోబాటు యీ అరణ్యంలోనే వుంటాను. ఎప్పుడు తలచుకొంటే అప్పుడు వచ్చి మీ ఆజ్ఞ నెరవేరుస్తాను."

ఇలా చెప్పి ఘటోత్కచుడు తల్లి అయిన హిడింబిని తీసుకొని అడవిలో మాయం అయ్యాడు.

పాండవులు ఆ అడవిలో ఆశ్రమం నిర్మించు కొన్నారు. ఒకనాడు వ్యాసుడు వారి దగ్గరకువచ్చి 'దీవించి' వెళ్ళాడు. రోజులుగడుస్తున్నాయి.

# బకాసుర వధ

ఆ అడవికి సమీపంలో ఏకచక్రపురం అనే అగ్రహారం వుంది. అక్కడ బకాసురుడనే రాక్షసుడు నానాభీభత్సం చేస్తుండేవాడు. అందుకని ఆ గ్రామస్థులు ఒక ఒప్పందం చేశారు. రోజుకు ఒకరిని బకాసురునికి ఆహారంగా పంపిస్తామని వారి నిర్ణయం. ఆ రాక్షసుడు అందుకు అంగీకరించాడు. వంతుల వారీగా ఒక్కొక్క కుటుంబం నుంచి ఒక్కొక్కరు వెళుతున్నారు.



బకాసుర వధ

వ్యాసుని ఆదేశాన్ని పురస్కరించుకొని పాండవులు బ్రాహ్మణ వేషాలు

ధరించి ఏకచక్రపురంలో ఒక బ్రాహ్మణుని యింట కాపురం వుంటున్నారు. వారక్కడ భిక్షాటనంతో కాలం గడుపుతున్నారు.

ఒకనాడు ఆ యింటివారి వంతు వచ్చింది. వారికి ఒక్కడే కొడుకు. అతడిని బకాసురునకు పంపడం ఆ బ్రాహ్మణ దంపతులకు విచారంగా వుంది. కుంతి వారి గర్భశోకాన్ని అర్థం చేసుకొంది. తన అయిదుగురు కుమారులలో ఒకరిని పంపిస్తానంది.

హిడింబుని సంహరించిన భీముడే అందుకు తగినవాడని తీర్మానించారు పాండవులు. భీముడు సరేనన్నాడు. గ్రామస్తులు అతడికి నీరాజనాలతో వీడ్కోలు యిచ్చారు.

భీముడు బకాసురుని దగ్గరకు వెళ్ళాడు. ఆ రాక్షసుడు వికటాట్టహాసం చేశాడు భీముడిని పట్టుకొని భక్షింపబోయాడు. అతడు ఆ అవకాశం యివ్వలేదు. అతి లాఘవంగా లంఘించి బకాసురుణ్ణి ఒక తన్ను తన్నాడు. వాడు నేల కూల బోయి, తమాయించుకొన్నాడు.

ఇద్దరికీ బాహాబాహి, ముష్టాముష్టి, హోరాహోరీ యుద్ధం జరిగింది. భీముడు బకాసురుడ్ని చంపాడు.

ఏక చక్రపుర ప్రజలు ఆనందించారు. తమ కుటుంబాలలో చిచ్చుపెట్టిన బకాసురుణ్ని అంతం చేసినందుకు అందరూ భీముణ్ని యెంతగానో అభినందించారు. అటువంటి బలశాలిని కన్న కుంతిని ప్రశంసించారు. ఏకచక్రపురంలో వారికి లోటులేకుండా గడిచిపోతోంది.

## మత్స్య యంత్రం

పాంచాలదేశ రాజు ద్రుపదుడు. అతడి కుమార్తె ద్రౌపది. ఆమెకు యుక్తవయస్సు వచ్చింది. వివాహం చేయాలి. స్వయం వరం ఆనాటి ఆచారం. ఆ ప్రకారం ద్రుపదుడు స్వయంవరం ప్రకటించాడు. అర్జునుని అల్లునిగా చేసుకోవాలన్న ఆశతోనే ద్రుపదుడు యజ్ఞం చేసి అతిలోక సౌందర్యరాశి, మహాసాధ్వి అయిన ద్రౌపదిని పొందాడు. అందుకు స్వయంవరంలో ఒక పరీక్ష పెట్టాడు. అదే

మత్స్యయంత్రాన్ని ఛేదించడం. ధనుర్విద్యా పారంగతుడు కానివాడు మత్స్య యంత్రాన్ని కొట్టలేడు.

పాంచాల రాజకుమారి స్వయంవరం వార్త అన్ని రాజ్యాలకు ప్రాకింది. రాజులందరికీ ఆహ్వానాలు వెళ్ళాయి. పాండవులకూ తెలిసింది. వారు పాంచాల నగరానికి ప్రయాణం అయ్యారు. కొండలు దాటారు. అడవులు నడిచారు. నదులు తరించారు. మార్గమధ్యంలో వారికి వ్యాసుడు కనిపించి "ద్రౌపది మీకు భార్య అవుతుంది' అని దీవించి పంపాడు.

పాంచాలనగరం కోలాహలంగా వుంది. రాజులు, రారాజులు, సామంతులు, వీరులు, వీరాగ్రేసరులు వచ్చి విడిది చేశారు. పాండవులు ఒక సత్రంలో తలదాచుకొన్నారు.


మరునాడు స్వయవరం, అందరూ సభకు చేరారు. దుర్యోధనుడు, కర్ణుడు మొదలైన వారొచ్చారు. జరాసంధుడు వచ్చాడు శిశుపాలుడు వచ్చాడు. శల్యుడు వున్నాడు, కృష్ణుడు విజయం చేశాడు. సాత్యకి ప్రక్కన వున్నాడు. వారందరిలో ద్రౌపదీ ప్రాణిగ్రహణేచ్ఛ ప్రస్ఫుటంగా కానవస్తోంది. పాండవులు వినయ, వినమ్రశీర్షులై ఒకవైపు అజ్ఞాతంగా కూర్చుని వున్నారు. ఇంతలో ద్రుపద మహారాజు వచ్చాడు. ఆయన వెంట దృష్టద్యుమ్నుడు వున్నాడు.

## అర్జున విజయం

సభ నిశ్శబ్దం అయింది. తండ్రి ఆజ్ఞను అనుసరించి దృష్టద్యుమ్నుడు యిలా అన్నాడు.

"స్వంయవరం సమాగత రాజకుమారులారా! స్వాగతం! సుస్వాగతం! ఈరోజు మా సోదరి ద్రౌపదీ స్వయంవరం. అయితే మహావీరుడు, ధనుర్వేద పారంగతుడు అయిన వారినే మా "కృష్ణ" వర్తిస్తుంది అందుకే మత్స్యయంత్రం పరీక్ష పెట్టాం. అదిగో అటు చూడండి. అక్కడ మత్స్యయంత్రం తిరుగుతోంది. నిలువెత్తున కట్టబడి గిరగిర తిరుగుతున్న ఆ చేపను క్రింద నీటిలో నీడచూసి ఛేదించిన వారే ద్రౌపదీ పాణిగ్రహణానికి అర్హులు ప్రయత్నించండి."

ఎందరో ప్రయత్నించారు. అందరూ విఫలులయ్యారు. వీరాధివీరులమను కొన్నవారు ఎందుకూ కొరగాకుండా పోయారు. కర్ణాదులుకూడా విఫలులయ్యారు.



అర్జునుడు మత్స్యయంత్రాన్ని కొట్టడం

చివరకు బ్రాహ్మణ వేషంలోవున్న అర్జునుడు వచ్చి సభకు వందనంచేసి అతి సునాయాసంగా ఆ మత్స్యయంత్రాన్ని కొట్టాడు. ద్రౌపది ఆనందించింది.

అయితే దుర్యోధనుడి ప్రేరణపై రాజకుమారులు అతడిని ముట్టడించారు. కర్ణుడుకూడా ఎదురు నిలిచాడు. కాని అర్జునుని ధాటికి వారు నిలువలేకపోయారు. ఓడిపోయారు.

అప్పుడు కృష్ణుడు వారినందరినీ సమాధాన పరిచి యిలా అన్నాడు.

"సభాసదులారా! పాంచాల చక్రవర్తి ప్రకటన ప్రకారం యెవరయినా సరే మత్స్యయంత్రాన్ని కొట్టవచ్చు. ఈ పోటీకి జాతి నిషేధం లేదు. కనుక బ్రాహ్మణ కుమారుడైన యితడు చేసిన పని తప్పులేదు.మీరు అడ్డుపడి ప్రయోజనం లేదు. వెళ్ళిరండి."

కృష్ణుని హితవచనాలు విన్న వారందరూ వెళ్ళిపోయారు. ఆ తరువాత పాండవులు ద్రౌపదిని తీసుకొని తాము బసచేసిన సత్రానికి వచ్చారు స్వయంవర విజయం సంగతి కుంతికి చెప్పక "అమ్మా! ఒక వింత భిక్ష తెచ్చాం" అన్నారు. ఆమె వెంటనే "ఐదుగురూ సమంగా పంచుకొనండి" అని ఆజ్ఞాపించింది. కుంతీ మాత ఆనతి ప్రకారం పాండవులు ద్రౌపదిని వివాహం ఆడాలనుకొన్నారు.

ఇంతలో ద్రుపదుడు అక్కడకు వచ్చాడు. వ్యాసమహర్షికూడావచ్చాడు. ద్రుపదుడు తన కుమార్తె "పంచభర్తృక" కావడం గురించి ధర్మసందేహం వెలిబుచ్చాడు. అప్పుడు వ్యాసుడు క్షత్రియ ధర్మం వివరించాడు. ద్రుపదుడు సమ్మతించి ఎంతో వైభంగా పాండుల పరిణయమం చేయించాడు. తన అల్లుళ్ళు పాండవులని తెలిసి ఆనందించాడు.

## అర్ధ రాజ్యం....

పాండవులు జీవించే వున్నారని; ద్రౌపదిని పెళ్ళి చేసుకొని ద్రుపద మహారాజువల్ల బలవంతులయ్యారని దుర్యోధనుడు ఎంతగానో బాధపడ్డాడు. తన యుక్తి పారలేదని చింతింగాడు, వారికి ఏదో ఒక అపకారం చేయమని తండ్రిని బతిమలాడాడు. అది సబబు కాదనే ధృతరాష్ట్రుడు కుమారునికి నచ్చచెప్పాడు. పైగా భీష్మాదులు కూడా అతణ్ని నిందింగారు. పాండవులకు అర్ధరాజ్యం యివ్వాలని నిశ్చయింగారు. దానికి గ్రుడ్డిరాజు అంగీకరించాడు. విదురుణ్ని పంపాడు.

విదురుడు పాండులనగరం చేరాడు. ధృతరాష్ట్రుని అంతర్యాన్ని ఆదేశాన్ని పాండవులకు ఎరిగింగాడు. పెదతండ్రి అభిష్టానుసారం పాండవులు ద్రౌపదిని తీసుకొని హస్తినాపురం వచ్చారు. ద్రౌపది అన్నగారు దృష్టద్యుమ్నుడు కొంత పాండుల సైన్యంతో వగ్చాడు. పాండవులకు రాచనగరం వెలుపలవిడురాది

మంత్రులూ, భీష్మాది బాంధవులూ, కౌరవాది సోదరులూ లాంఛన ప్రాయంగా స్వాగతం చెప్పారు. పురప్రజలు ఎంతో ఆనందించారు.

వారు కొన్నాళ్ళు హస్తినాపురంలో గడిపారు. తదుపరి ధృతరాష్ట్రుడు పాండవులకు అర్ధ రాజ్యం యిచ్చి ధర్మరాజుకు పట్టాభిషేకం చేయించాడు. ధర్మజుడు రాజు అయ్యాడు.

## తీర్థయాత్ర

సువిశాల కౌరవ మహాసామ్రాజ్యంలో అర్ధరాజ్యాన్ని తీసుకొని ఖాండవ ప్రస్థాన్ని రాజధానిగా చేసుకొని ధర్మరాజు పరిపాలన సాగిస్తున్నాడు. కృష్ణుడు ఇంద్రుడికి కబురు చేశాడు. ఇంద్రుడు విశ్వకర్మను పంపాడు. ఆయన ఖాండవ ప్రస్థ మహానగరాన్ని అద్భుతంగా నిర్మించాడు. అది ఇంద్రనగరాన్ని పోలి వుండడం చేత దానికి "ఇంద్రప్రస్థం" అనే పేరు కూడా వచ్చింది. పాండవుల పాలన జనరంజకంగా సాగిపోతోంది.

ఒకనాడు నారద మహర్షి ధర్మరాజు దగ్గరకు వచ్చాడు. అతడికి రాజ ధర్మాలు బోధించాడు. చివరగా యిలా అన్నాడు :

"ధర్మజా ! మీరు ఐదుగురు ధర్మానికి కట్టుబడి ద్రౌపదిని వివాహం చేసుకొన్నారు. కాని స్త్రీ వల్ల ప్రపంచ ప్రళయాలు వస్తాయి. ఆత్మీయులు విరోధులవుతారు. అన్నదమ్ములు బద్ధశత్రువులవుతారు. కనుక మీ క్షేమాన్ని దృష్టిలో వుంచుకుని ఒక పద్ధతి చెపుతాను. ఆ ప్రకారం నడుచుకోండి. అదేమిటంటే ద్రౌపది మీలో ఒక్కొక్కరి దగ్గర ఒక్కొక్క ఏడాది వుంటుంది. ఎవరి దగ్గర కాపురం చేస్తుంటే వారివైపు మిగిలిన వారు కన్నెత్తి అయినా చూడరాదు. ఈ విధిని మీరు పాటించండి. కలతలు రావు."

నారదుని మాటలకు పాండవులు అంగీకరించారు. ఆయన సూచన ప్రకారం ద్రౌపది ఏడాదికి ఒకరి దగ్గర వంతున పాండవులతో కాపురం చేస్తోంది.

ఒకనాటి మాట. ఒక బ్రాహ్మణుడు అర్జునుని దగ్గరకు ఆదరా బాదరా వచ్చి యిలా మొరపెట్టుకున్నాడు :

"అర్జునా! నా గోగణాన్ని ఎవరో దొంగలు అపహరించుకుని పోతున్నారు రక్షించు. నీవే శరణు."

అర్జునుడు ఆ బ్రాహ్మణునకు శరణు యిచ్చాడు. ఆ ఏడాది ద్రౌపది ధర్మరాజు దగ్గర వున్నది. అర్జునుని బాణాలు ధర్మరాజు మందిరం దగ్గర వుండిపోయాయి. అటు వెళ్ళడం నియమాన్ని ఉల్లంఘించడమే అవుతుంది. వెళ్ళకపోతే బ్రాహ్మణుని ఆవుల్ని రక్షించడం కష్టం. గో బ్రాహ్మణరక్షణ పాండవుల ఆదర్శం. అర్జునుడు యిలా ఆలోచించి, ధర్మరాజు మందిరం వైపువెళ్ళి అస్త్రాలు, శస్త్రాలు తీసుకొన్నాడు.

దుండగుల్ని శిక్షించాడు. ఆవుల్ని విడిపించి బ్రాహ్మణునకు అప్పగించాడు. అతడు అర్జునుని ఆశీర్వదించి వెళ్ళాడు.

అయితే వ్రతనియమం భంగం చేసిన అర్జునుడు శిక్షగా తీర్థయాత్రలు చేయాలని శాసించారు. ఆ ప్రకారం అతడు యాత్రలు చేశాడు.


ఒకనాడు అర్జునుడు గంగాతీరాన వుండగా ఉలూచి అనే నాగకన్య అతణ్ణి వలచింది. ఆమె అతడ్ని నాగలోకానికి తీసుకుపోయింది. వారి ప్రణయం ఫలితంగా సద్యోగర్భాన ఇరావంతుడు అనే కుమారుడు కలిగాక వారిని నాగలోకంలో వదలి అర్జునుడు మరల యాత్ర ప్రారంభించాడు.

అది దక్షిణదేశం. అక్కడ మణిపురం అనే నగరం ప్రసిద్ధి చెందింది. దానికి రాజు చిత్రవాహనుడు. అతని కూతురు చిత్రాంగద. ఆమెను ఆ రాజు అర్జునునకిచ్చి వివాహం చేశాడు. వారికి బభ్రువాహనుడు జన్మించాడు.

# సుభద్రా పరిణయం

తీర్థయాత్రలు చేస్తూ అర్జునుడు ద్వారకానగరం చేరాడు. అది బలరామకృష్ణుల నగరం. వారి చెల్లెలు సుభద్ర. ఆమె అర్జునుని ప్రేమించింది. అయితే

తన ప్రియశిష్యుడైన దుర్యోధనునికి సుభద్ర నిచ్చి పెళ్ళి చేయాలని బలరాముని సంకల్పం. దుర్యోధనుడు, భీముడు బలరామునివద్ద గదా యుద్ధంలో మెలకువలు తెలుసుకొన్నారు. వారిరువురిలో సుయోధనుడంటేనే బలరామునికి యిష్టం. అందుకే సుభద్రను అతడికిచ్చి వివాహం చేయాలని అతడి పట్టుదల.



సుభద్రార్జునుల ప్రణయం

కృష్ణునకు మాత్రం అర్జునుడితో సుభద్ర వివాహం జరిపించాలని ఆకాంక్ష. అందుకని తీర్థయాత్రలు చేస్తూ, ముని వేషంలో ద్వారకకు వచ్చిన

అర్జునునికి రాజోద్యానంలో విడిది యేర్పాటు చేయించాడు. అతడి సేవలకు సుభద్రను నియమించాడు.

కాలక్రమంలో ఆ ముని తన బావ అర్జునుడే అని సుభద్ర గుర్తించింది. ఇద్దరు ప్రేమించుకొన్నారు. కృష్ణుడు వారి గాంధర్వాన్ని ఆమోదించారు. సంగతి తెలిసిన బలరాముడు ఆగ్రహించాడు. కాని కృష్ణుడు చేసిన పెళ్ళి కనుక మారు పలకలేకపోయాడు. సుభద్రార్జునుల్ని కృష్ణుడు ఇంద్రప్రస్థానికి పంపాడు. అప్పటి నుంచి కృష్ణుడు కూడా ఇంద్రప్రస్థంలో వున్నాడు. కృష్ణార్జునుల స్నేహం పరిఢవిల్లింది. ద్వారకా నగరవాసి కృష్ణుడు కౌరవ పాండవ రాజకీయ సారథి అయ్యాడు.

## అగ్ని దేవుని కానుకలు


ఖాండవప్రస్థానికి దగ్గరలోనే ఒక పెద్ద వనం వుంది. దానిని ఖాండవ వనం అంటారు. అది ఇంద్రుడితోట. దానిలో రకరకాల పూలమొక్కలున్నాయి. విషధర్మంగల చెట్లున్నాయి. ఔషధ ప్రాశస్త్యంగల మ్రానులున్నాయి. రకరకాల జంతువులున్నాయి. పక్షులున్నాయి. పాములున్నాయి. సరీసృపాలున్నాయి. అది దివ్యవనం భవ్యవనం రమణీయవనం. అందుకే ఇంద్రునకు ఆ వనం అంటే ప్రాణ ప్రదం.

ఒకనాడు కృష్ణార్జునులు ఆ వనం దగ్గర విహరిస్తుండగా అగ్నిదేముడు వచ్చి వారికి నమస్కరించి యిలా అన్నాడు.

"నరనారాయణ స్వరూపులారా! నేను అగ్నిదేవుడను. పూర్వం శ్వేతకి అనే రాజు కొన్ని ఏళ్ళపాటు నిర్విరామంగా యజ్ఞాలు చేశాడు హోమం చేసిన నేయి త్రాగి, త్రాగి నాకు అజీర్ణవ్యాధి వచ్చింది. దివ్యనౌషధులుగల ఖాండవ వనాన్ని దహిస్తే అజీర్ణరోగం పోతుందని బ్రహ్మ చెప్పాడు. అప్పటి నుంచి ఈ వనాన్ని దహించాలని ప్రయత్నిస్తున్నాము. కాని ఇంద్రుడు యీ వనాన్ని

ప్రాణప్రదంగా చూసుకొంటున్నాడు. ఎప్పుడు దహించాలని ప్రయత్నించినా వర్షం కురిపిస్తున్నాడు. ఈసారి మీరు సహకరిస్తే ఖాండవవనాన్ని దహించి, నా రుగ్మతను బాపుకొంటాను. సహాయం చేయండి."

అగ్ని దేవుని ప్రార్థన విని అర్జునుడు "అగ్నిదేవా ! మా దగ్గర తగిన ఆయుధాలు లేవు. నువ్వు వాటిని తెచ్చియిస్తే, నీకు సహకరిస్తాం" అన్నాడు.



ఖాండవ వన దహనం

అప్పుడు అగ్నిదేవుడు వరుణుని దగ్గరకు వెళ్ళి గాండీవం అనే దివ్య ధనుస్సును, అక్షయబాణ తూణీరాన్ని, గంధర్వాశ్వాలు పూన్చిన రథాన్ని తెచ్చి అర్జునునకు కానుకగా యిచ్చాడు. చక్రాన్ని, గదను కృష్ణునకు యిచ్చాడు.

ఆపై అగ్నిదేవుడు-ఖాండవవనాన్ని దహించసాగాడు. సంగతి తెలిసిన ఇంద్రుడు వర్షం కురిపించసాగాడు. అప్పుడు అర్జునుడు ఖాండవ వనంపై బాణాలతో గొడుగు వేశాడు. ఇంద్రుడి యెత్తు పారలేదు. వర్షం చినుకుకూడా ఖాండవ వనాన్ని దహిస్తున్న అగ్నిదేవుడిపై పడలేదు. అప్పుడు ఇంద్రుడువచ్చి కృష్ణార్జునులను అభినందించి వెళ్ళాడు. ఖాండవవనాన్ని సమూలంగా భస్మంచేసి అగ్ని అజీర్ణ బాధ బాపుకొన్నాడు.

ఆ మంటలకు తాళలేక మయుడు అనే అతడు కృష్ణార్జునులను శరణు వేడాడు. వారతనికి అభయం యిచ్చారు.

కృష్ణార్జునులు ఇంద్రప్రస్థానికి వెళ్ళి ధర్మరాజుకు ఖాండవవన దహనం, తమకు దివ్యాస్త్రాలు సమకూరడం గురించి వివరించి చెప్పారు. ధర్మరాజు ఆనందించాడు.

(ఇది ఆదిపర్వం)

# సభాపర్వం

సామ్రాజ్య విస్తరణ, వైభవ, ప్రాభవాల మెరుగులు చక్రవర్తుల లక్షణం ఆ నియమానికి అనుగుణంగానే ధర్మరాజు చతుస్సాగర వేలావలయిత భూమండలంలో తన రాజ్యానికి సాటిరాగల రాజ్యం వుండరాదని అనేకరకాల ప్రయత్నాలు ప్రారంభించాడు. తన రాజ్యంలోనేకాక, యితర లోకాలలోకూడా అనుపమానమైన రీతిలో యెన్నో అందాలు చేకూర్చాడు.

ఖాండవ దహనవేళ తన ప్రాణాలు కాపాడిన కృష్ణార్జునుల వెంట మయుడు ఇంద్రప్రస్థం వచ్చాడు. వారికి కృతజ్ఞతాసూచకంగా యేదైనా ఉపకారం చేయాలనుకొన్నాడు. మయుడు శిల్పశాస్త్రవేత్త. ఆగమశాస్త్ర ప్రవీణుడు. తన నైపుణ్యాన్ని, అనుభవాన్ని రంగరించి, ధర్మరాజుకు గొప్ప సభాభవనం నిర్మించి యివ్వాలనుకొన్నాడు. తన కోర్కెను పాండవులకు చెప్పాడు. వారంగీకరించారు.

## మయసభ

ఇంద్రుని అమరావతి, కుబేరుని అలకాపురి అప్పటికి లోకాలలో ప్రశస్తి చెందిన సభామందిరాలున్న నగరాలు. మయుడు ఆ రెండింటిని తలదన్నడమే కాక, వాటికి లేని అందాలు, విచిత్రాలు యిమిడ్చి మయసభ నిర్మించాడు. అతడు వృషపర్వుడు అనే రాజుకు భవనం నిర్మించాలని అంతకుముందే ప్రత్యేకమైన శిలలు, పరికరాలు సేకరించాడు. అయితే ఆ ప్రయత్నం నెరవేరలేదు.

ఇప్పుడు ఆ పరికరాలను, శిలలను ఉపయోగించి మయుడు సభాభవనం నిర్మించాడు. ఆ సభలో అన్నీ వింతలే. ఒక వస్తువు చిన్నదిగా కనిపించే వింత ఒకచోట, చిన్న వస్తువు పెద్దదిగా అగుపించే విచిత్రం మరొకచోట, ఒక వస్తువు పది రకాలుగా కనిపించే వాస్తునైపుణ్యం ఇంకొకచోట. బింబ, ప్రతిబింబ భ్రాంతితో ముంచెత్తే అమరిక వేరొకచోట. నీరున్న భ్రాంతి కనిపించే వింత ఒకమూల, నీరు లేనట్లు చిత్తవైకల్యకం కల్పించే విచిత్రం మరొకమూల. సప్తస్వరాలు పలికే రాతి బొమ్మలు, కనులలో వివిధ రకాల రసాలు ప్రసరించే శిల్పాలు ఒకమూల.

ఇలా మయసభ చిత్ర, విచిత్ర రీతులతో అలరారుతోంది. ఒక శుభ ముహూర్తాన కుల గురువైన ఆచార్య ధౌమ్యుని పర్యవేక్షణలో ధర్మరాజు మయ సభాభవన ప్రవేశం చేశాడు. తదుపరి దానిని చూసిన వారందరూ వేనోళ్ళ ప్రశంసించారు. ధర్మరాజు అదృష్టాన్ని కొందరు అభినందించారు. మయుడి కౌశలాన్ని మరికొందరు కీర్తించారు. మయసభలోకోత్తర నిర్మాణం అని అందరూ పొగిడారు.

## జరాసంధుడు

ఒకనాడు నిండుకొలువైవుండగా ధర్మరాజు దగ్గరకు నారద మహర్షి వచ్చాడు. ధర్మరాజు పాలనా చాతుర్యాన్ని ప్రశంసించాడు. అతడి సామ్రాజ్య వైభవాన్ని కీర్తించాడు. తరువాత యిలా అన్నాడు :

"ధర్మరాజా! రాజు వున్న వైభవంతో సంతృప్తి చెందరాదు. సామ్రాజ్యాన్ని విస్తరింపజేయాలి. అందుకై జైత్రయాత్ర చేయి. రాజసూయయాగం

రాజులకు విధి. నువ్వు కూడా ఆ యాగం నిర్వర్తించు. అందుకు ముందుగా నువ్వు రాజుల్ని జయించాలి. ఇంక జాగుచేయక దిగ్విజయం సాగించు."

నారదుని హితవు విన్న ధర్మరాజు మిగిలిన పాండవులు అందుకు అంగీకరించారు. ద్వారకనుంచి కృష్ణుణ్ణి రప్పించారు. అతడి సలహాను అడిగారు. కృష్ణుడు పాండవుల దిగ్విజయాన్ని కాంక్షించారు. "ఏమేం చేయాలని" ధర్మరాజు ప్రశ్నించగా కృష్ణుడు యిలా వివరించాడు.

"యుధిష్ఠిరా! నీ సోదరులు నలుగురిని నాలుగు దిక్కులకు దిగ్విజయ యాత్రకు పంపించు. అందరికన్న బలవంతుడైన భీముణ్ణి మాత్రం జరాసంధ వధకై నాతో పంపించు. జరాసంధుడు మహాపరాక్రమశాలి. అతడు మగధ దేశాధీశుడు. మిగిలిన రాజుల్ని జయించడం ఒక యెత్తు. జరాసంధుడ్ని జయించడం ఒక యెత్తు."

కృష్ణుని మాటలు విన్న ధర్మరాజు అలాగే అన్నాడు. నకులుడు ఒక దిక్కు జయించడానికి, సహదేవుడు మరొకవైపు దిగ్విజయానికి వెళ్ళారు. కృష్ణుడు భీమార్జునుల్ని వెంటబెట్టుకొని మగధ వెళ్ళాడు.

మగధ రాజ్యానికి గిరివ్రజపురం రాజధాని. అక్కడ ఎందరో రాజుల్ని జరాసంధుడు బంధించాడు. అతడికి కొన్ని రాజవంశాలంటే సరిపడదు. అందుకని కృష్ణార్జునులు, భీముడు బ్రాహ్మణ వేషాలు వేసుకొని జరాసంధుని దగ్గరకు వెళ్ళారు. అతడు వారికి ఘనసత్కారాలు చేశాడు. ఇంకా ఏం కావాలో కోరుకోమన్నాడు. అప్పుడు కృష్ణుడు యుద్ధం చేయాలని వున్నదన్నాడు. దానిపై జరాసంధుడు తనకు "సమ ఉజ్జీ" అయిన భీమునితో యుద్ధం తనకు ఇష్టం అన్నాడు.

ఇద్దరికీ ఘోరంగా యుద్ధం జరిగింది. భీముడు కృష్ణుని సూచన మేరకు జరాసంధుని రెండుగా చీల్చి ఆ ఖండాలను ఎదురెదురుగా విసిరివేశాడు. దానితో జరాసంధుడు మరణించాడు. కృష్ణార్జునులు రాజుల్ని విడిపించారు. సకల రాజలోకం హర్షించింది.

ఆ తర్వాత నకులుడు, సహదేవుడు, భీముడు, అర్జునుడు నాలుగు

దిక్కులలోని రాజ్యాలను జయించారు. ఎందరో రాజుల్ని ధర్మరాజుకు దాసోహం చేయించారు. జరాసంధునివంటి ఉద్ధండుణ్ణి చంపిన భీముని పరాక్రమాన్ని, కృష్ణుని రాజనీతిని లోకం వేనోళ్ళ కొనియాడింది. రాజసూయయాగానికి ధర్మరాజు సన్నాహాలు చేశాడు.

## రాజసూయం


మహావీరుడు, చక్రవర్తి, సకల సద్గుణ సంపన్నుడయినవాడు తన సామ్రాజ్య వైభవ విస్తృతికి చిహ్నంగా రాజసూయయాగం చేయాలని వేదం శాసించింది. ఆ యాగం చేసే రాజుకు సామంత, దండనాథులు కప్పాలు, కానుకలు చెల్లించాలి. పండిత పురోహితులు ఆ రాజు క్షేమాన్ని ఆశించాలి. ఆ రాజు సైతం విరివిగా దక్షిణ, తాంబూలాలతో మహా వేదవిదులను, అధికారులను, స్వజాతీయ రాజులను సామంతులను సత్కరించాలి.

రాజసూయ యాగవిధిని ఆచార్య ధౌమ్యుడు ధర్మరాజుకు వివరించాడు. ఆ ప్రకారం యాగం ఆరంభం అయింది. నారదాది దేవర్షులు, వ్యాసాది మహామునులు, భీష్మాది కురువృద్ధులు, దుర్యోధనాది రారాజులు వచ్చారు. భీమార్జునాదులు యాగరక్షణ భారం వహించారు. కృష్ణుడు పైన వుండి తగిన సలహా సహకారాలు అందిస్తున్నాడు.

యజ్ఞం జరుగుతున్నంతకాలం అందరికి షడ్రసోపేతమైన విందులు చేశారు. భూరిదక్షిణ లిచ్చారు. నాలుగు వర్ణాలలోని ప్రముఖులు సత్కారాలు పొందారు. సామాన్యులకు వస్త్రదానాలు చేశారు. స్త్రీలకు చీరలు, పసుపు, కుంకుమ పంచిపెట్టారు. యాగం విఘ్నాలు లేకుండా ముగిసింది. ధర్మరాజు ద్రౌపదీదేవితో కలిసి అవభృథ స్నానం చేశాడు. ఆఖరురోజున భీష్ముడు నిండుసభలో ధర్మరాజుతో యిలా అన్నాడు :

నాయనా! ధర్మజా! రాజసూయ యాగాన్ని నిర్విఘ్నంగా పరి సమాప్తి చేసి కౌరవవంశ ప్రతిష్ఠను పెంచావు. నీ దానశీలంతో, దయావర్తనంతో చంద్ర

వంశ కీర్తిని ఇనుమడింప జేశావు. ఇది యెంతో ఆనంద దాయకం. నువ్వు ఇంకొక్క పని చేయవలసి వుంది. అందరిలోనూ గొప్పవాడు. అలఘుచరిత్రుడు అయిన వాడిని సత్కరించడం యిటువంటి క్రతువులలో విధి. ఆ పనికూడా చేసి



జరాసంధ వధ

యాగఫలాన్ని సంపూర్తిగా పొందు. ఏ లోపం లేకుండా యజ్ఞాన్ని పూర్తిచేశావన్న ప్రశస్తి పొందు."

పితామహుని మాటలు విని ధర్మరాజు ఆనాటి నిండుసభలో ఎవరికి అగ్ర తాంబూలం యివ్వాలా అని ఆలోచించాడు. నలుగురిని సంప్రదించాడు.

# వంద తప్పులు

ధర్మరాజు చేత నిండుసభలో అగ్రతాంబూలం అందుకొనే గుణ గణాలు యెవ్వరికున్నాయో అని చర్చ జరిగింది. ఎవరూ యేసంగతీ తేల్చి చెప్పలేక పోయారు. అప్పుడు భీష్ముడే యిలా అన్నాడు :

"ధర్మరాజా! సకల సద్గుణ సంపన్నుడు, రాజనీతి చతురుడు, ధర్మాధర్మ వివేచనా శీలుడు, నీ హితైషి అయిన శ్రీకృష్ణునకు అగ్రతాంబూలంయివ్వు. అతని కన్నగొప్పవాడు యిక్కడే కాదు యీనాటి కౌరవ సామ్రాజ్యంలోయెక్కడా లేడు."

తాతగారి సూచన ప్రకారం ధర్మరాజు శ్రీకృష్ణుని గౌరవంగా ఆహ్వానించాడు. ఉన్నతమైన సింహాసనంపై కూర్చుండబెట్టాడు. బంగారు పళ్ళెరంలో చందనాదులు, తమలపాకులు, పట్టుపీతాంబరాలు వుంచి కృష్ణుని సత్కరించబోయాడు.

అప్పుడు చేది దేశాధినేత అయిన శిశుపాలుడు ధర్మరాజు ప్రయత్నాన్ని అడుకొన్నాడు. పరుషంగా మాట్లాడుతూ యిలా అన్నాడు.

"ధర్మరాజా! ఈ భీష్ముడు ముసలివాడు. వృద్ధుల బుద్ధులు స్థిరంగా వుండవు. నువ్వు అతడి మాట విని యాదవ కులస్థుడైన ఈ నల్ల దొంగకు అగ్రతాంబూలం యివ్వడం సిగ్గుచేటు. ఇంకా మించిపోయిందేమీ లేదు. ఈ ప్రయత్నం విరమించు ఈ కృష్ణుడు అగ్రతాంబూలానికి అనర్హుడు."

శిశుపాలుని పొగరుబోతు మాటలకు సభ నివ్వెరపోయింది. పెద్దలైన వారు అతడిని శాంతపరచాలని యెంతగానో ప్రయత్నించారు. ఫలితం లేక పోయింది. పైగా శిశుపాలుడు రెచ్చిపోయాడు. కృష్ణుణ్ని అతిదారుణంగా నిందించ సాగాడు.

అప్పుడు కృష్ణుడు ప్రశాంత ధీరగంభీర స్వరంతో యిలా అన్నాడు.

"శిశుపాలా! నువ్వు నా మేనత్త కొడుకువని యిన్నేళ్ళూ నీ ఆగడాలు, నిందలు భరించాను. ఆమెకు యిచ్చిన వరం ప్రకారం నీవంద తప్పులు సహించాను. ఇక ఆగేది లేదు. నన్ను వందసార్లు దూషించావు. కనుక ఇదిగో శిక్ష అనుభవించు."

కృష్ణుడు యీ మాటలు అని ధర్మరాజు అందించబోయిన తాంబూల పళ్ళెరాన్నే చక్రాయుధంగా మార్చి ప్రయోగించుడు. అది అగ్నిజ్వాలలు వెద జల్లుతూ, విసురుగా వచ్చి శిశుపాలుని మెడను ఖండించింది. అతడి శరీరంనుండి



శిశుపాల సంహారం

దివ్యజ్యోతి వెలువడి, అందరూ చూస్తూండగా శ్రీకృష్ణునిలో కలిసింది. శిశుపాలుని వధతో లోకం ఆనందించింది. శ్రీకృషుని అందరూ అభినందించారు.

రాజసూయ యాగం పూర్తి అయింది. వచ్చిన అతిథులు, రాజులు సామంతులు, స్నేహితులు ధర్మరాజు దగ్గర సెలవు తీసుకొని వెళ్ళిపోయారు

మహర్షులు పాండవుల్ని "చిరకాల కీర్తివంతులుకండని" ఆశీర్వదించి వెళ్ళిపోయారు.

## అద్భుతాలు : అసూయ

పాండవుల ప్రాభవం చూసి దుర్యోధనుడు అసూయ చెందాడు. లక్క గృహంలో సజీవదహనం అవుతారనుకున్న వారు బ్రతికి బట్టకట్టడం, ద్రుపదుని అల్లుళ్ళు కావడం, అర్ధరాజ్యాన్ని పొంది, బల పరాక్రమాలతో సామ్రాజ్యాన్ని పతిష్టపరచుకొని రాజసూయ యాగం చేసి మెప్పులు పొందడం అతడికి కంటకింపుగా వుంది. అసూయ కలిగించింది.


పైగా ఒకనాడు అద్భుత నిర్మాణ విశేషాలున్న మయసభలో తిరుగుతుండగా దుర్యోధనుడు ఒకచోట జలాశయం లేదనుకొని ముందుకు వెళ్ళాడు. అక్కడ నీళ్ళు వున్నాయి. దానిలో అతను పడిపోయాడు. బట్టలు తడిశాయి. ఆ సమయంలో ద్రౌపది చెలికత్తెలతో అటు వచ్చింది. రారాజు పడిపోవడం చూసిన చెలికత్తెలలో ఒకతె పకపక నవ్వింది. ద్రౌపది తనను పరిహసించినదనుకొని దుర్యోధనుడు కోపగించాడు. మయసభలో ప్రతి అద్భుతం అతడిని మోసగించాయి. అతడిలో నిద్రాణంగా వున్న అసూయను తట్టిలేపాయి.

ద్రౌపది చేసిన అవమానం అతడిని పగపట్టించింది. ఎలాగైనా పాండవుల్ని అష్టకష్టాలుపాలు చేయాలని సంకల్పించాడు. ద్రౌపదిని అవమానించాలని పట్టుపట్టాడు. హస్తినాపురానికి తిరిగివచ్చి శకునితో మంతనాలాడాడు. శకుని సలహా చెప్పాడు.

దుర్యోధనుడు శకుని హితవు విని తండ్రి దగ్గరకు వెళ్ళాడు. ధృతరాష్ట్రుడు కుమారుని దుఃఖానికి కారణం అడిగాడు. అప్పుడు దుర్యోధనుడు ఇలా అన్నాడు.

తండ్రీ! అడవులలో వుండవలసిన పాండవులకు అర్ధరాజ్యం ఇచ్చి వారికి ఊపిరిపోశావు. ఇప్పుడు వారు అనేక విధాలుగా విజృంభించారు. ఏదో ఒకనాడు

మా రాజ్యాన్ని కూడా వారే తీసేసుకోగలరు. కనుక యిక జాగుచేయక వారికి శాస్తిచేయాలి. అందుకు ఒక ఉపాయం వున్నది. వారిని జూదానికి ఆహ్వానిద్దాం. వ్యసనపరుడైన ధర్మరాజుచేత జూదంలో అన్నీ పణంగా పెట్టిద్దాం. వారు కటిక దరిద్రులై మన పంచన పడివుంటారు."




మయసభలో దుర్యోధనుని భంగపాటు

కుమారుని మాటలు ధృతరాష్ట్రునకు తలకెక్కాయి. దూతను పిలిచి జూదానికి రావలసినదిగా ఆహ్వానం పంపాడు.

# శకుని పాచికలు

సాటిరాజు జూదానికి ఆహ్వానిస్తే రావడం, పోటీలో పాల్గొనడం రాజ ధర్మం. అది ఆనాటి ఆచారం. ఆ ప్రకారం హస్తినాపుర ఆహ్వానాన్ని ధర్మరాజు మన్నించి వచ్చాడు. ఆనాటి ద్యూతక్రీడా విశారదులలో ధర్మరాజుది అగ్ర



శకుని పాచికలు

తాంబూలం. అతనికి సమానంగా ఎత్తులు వేయగలవారానాడు అరుదుగా వుండే వారు. పైగా ధర్మరాజు ద్యూతక్రీడాలాలసుడు.

కౌరవ పక్షంలో శకుని లాఘవం కల ద్యూతక్రీడా నిపుణుడు. ధర్మ రాజు శకునీ పాచికలు వేసి ఆడుతున్నారు. అటు పాండవ సోదరులున్నారు. ఇటు కౌరవ సోదరులున్నారు. ఆట రంజుగా సాగుతోంది. శకుని పాచికలకు మహత్తు వుంది. ప్రత్యర్థి అంచనాలను లెక్కలను తారుమారుచేసే కౌటిల్యం అది. ధర్మరాజు

పంచం వోడిపోతున్నాడు. తమ్ముళ్ని వోడాడు. ద్రౌపదిని వోడాడు. చివరకు తన్ను తానే వోడాడు. దుర్యోధనుడు విజయగర్వంతో మీసం మెలివేశాడు. శకుని తన పాచిక పారినందుకు ఆనందించాడు. కౌరవవీరుల తృప్తికి, ఆనందానికి అంతులేదు.



ద్రౌపది వస్త్రాపహరణం

అప్పుడు దుర్యోధనుడు ద్రౌపదిని కొలువుకు ఈడ్చుకు రమ్మన్నాడు. దుశ్శాసనుడు వికటాట్టహాసం చేసి వెళ్ళాడు. "రజస్వల స్థితిలో వున్నాను. ఏక వస్త్రను" అని ద్రౌపది మొరపెట్టుకొన్నా వినలేదు.

ఆమె జుట్టు పట్టుకొని సభకు లాక్కువచ్చి భయంకరంగా నవ్వాడు. ఆమెను చూసి దుర్యోధనుడు తన తొడ చరిచి అక్కడ కూర్చోమన్నట్లు సంజ్ఞ చేశాడు. ఆమె అవమానంతో క్రుంగిపోయింది. ధర్మరాజు మారుపలకలేక వుండి పోయాడు. దుర్యోధనుడి ఆజ్ఞమేరకు దుశ్శాసనుడు ఆమె చీర వలవసాగాడు.

కౌరవసభలో అందరూ యీ అకృత్యాన్ని చూడలేక, ఏమీ చేయలేక కళ్ళు మూసుకొన్నారు. అప్పుడు ద్రౌపది రెండు చేతులెత్తి "శ్రీకృష్ణా! పాహిమాం! పాహిమాం!" అని ప్రార్థించింది. అప్పుడు శ్రీకృష్ణుడు ఆమెకు అక్షయ వస్త్రాలు అనుగ్రహించాడు. దుశ్శాసనుడు ఆమె వంటిపై చీరలు వలచి వలచి అలసి పోయాడు. దుర్యోధనుడు పాంచాలిని అవమానపరిచామని సంతృప్తి చెందాడు.

తరువాత ద్రౌపది ధృతరాష్ట్రుని శరణు వేడింది. గుడ్డిరాజు దారుణానికి చింతించాడు. ధర్మరాజు పణంగాపెట్టినవన్నీ తిరిగి వారికి యిచ్చివేశాడు.

హస్తినాపురం నుంచి పాండవులు ఖాండవప్రస్థానికి వెళ్ళాలనుకొన్నారు.

## మళ్ళీ జూదం

ధృతరాష్ట్రుడు చేసిన పనితో దుర్యోధనుడు ఎంతో నొచ్చుకున్నాడు. తన యెత్తు పారలేదని బాధపడ్డాడు. అప్పుడు శకుని మరో ఉపాయం చెప్పాడు. జూదక్రీడా వ్యసనపరుడైన ధర్మరాజును మరల ద్యూతానికి ఆహ్వానించమన్నాడు. ఈసారి పందెంలో రాజ్యాలు, రాజ్యాభరణాలు పణం పెట్టనక్కరలేదన్నాడు. ఎవరు వోడితే వారు పన్నెండేళ్ళు అరణ్యవాసం, యేడాదిపాటు అజ్ఞాతవాసం చేయాలి. అజ్ఞాతవాస కాలంలో కనుక వారి ఉనికి తెలిసిపోతే మరల అరణ్య, అజ్ఞాతవాసాలు చేయాలి. ఈ ఉపాయం నచ్చింది. దుర్యోధనుడు మళ్ళీ ద్యూతానికి రమ్మని ఆహ్వానం పంపాడు. వెళ్ళవద్దని ద్రౌపది, సోదరులు నిలువరించారు! ధర్మరాజు వినలేదు. ఆ వ్యసనం అటువంటిది.

జూదంలో కూర్చున్నాడు. శకుని యెత్తులు వేశాడు. అంతా కౌరవులకే అనుకూలం అయింది. ధర్మరాజు వోడిపోయాడు.

ముందు అనుకొన్న షరతు ప్రకారంగా ధర్మరాజు సోదరులతో ద్రౌపదితో అరణ్యానికి వెళ్ళాడు. కుంతిని విదురుని యింట వుంచారు.

పాండవుల్ని పన్నెండేళ్ళ అరణ్యవాసం, యేడాది అజ్ఞాతవాసం చేయమనడంలో ఒక రాజనీతి సూక్ష్మం వుంది. పన్నెండేళ్ళు రాజ్యంలోలేని రాజుకాని, పౌరుడుకాని దేశ పౌరసత్వం కోల్పోతాడు. పౌరసత్వం లేకుంటే యే రకమైన అధికారాలు వుండవు. ఆ రకంగా పాండవులు రాజ్యాధికారాన్ని శాశ్వతంగా కోల్పోతారు. అలాగే అజ్ఞాతవాస కాలంలో వారి ఉనికి తెలిస్తే మరల పన్నెండేళ్ళు అరణ్యవాసం చేయాలి. ఈ రకంగా పాండవుల్ని శాశ్వతంగా దూరం చేయవచ్చునని శకుని దుర్యోధనునికి బోధించాడు. ఈ మర్మం గుర్తించలేక ధర్మరాజు జూదానికి దిగి అరణ్యాల పాలయ్యాడు.

అరణ్యవాసానికి వెళుతూ యేదో ఒకనాడు దుర్యోధనుడికి తొడలు విరగగొడతానని, దుశ్శాసనుడి రొమ్ము చీల్చి రక్తపానంచేసి, ఆ చేతులతోనే ద్రౌపది జుట్టుముడి వేస్తానని, భీముడు ప్రతిజ్ఞ చేశాడు. తన ఉసురు తగిలి దుర్యోధనాదులు సర్వనాశనం అవుతారని అంతవరకు జుట్టు ముడి వేయనని ద్రౌపది వ్రతం బూనింది.

పాండవులు వనవాసానికి వెళ్ళడం భీష్మాదులకు బాధాకరం అయింది. దుర్యోధనాదులకు ఆనందదాయకం అయింది.

(ఇది సభాపర్వం)

# అరణ్య పర్వం

పాండవులు అరణ్యవాసానికి బయలుదేరారు. తమను సకల విధాలా కనిపెట్టుకొని వున్న ధర్మరాజాదులు కట్టుబట్టలతో అడవికి పోవడం ప్రజలకు

యెంతో బాధ కలిగించింది. వారిలో చాలామంది ధర్మరాజును విడిచిపెట్టలేక చాలా దూరం అనుసరించారు. అయితే వారికి హితవుచెప్పి ధర్మరాజు వారిని వెనుకకు మరలించాడు. గంగానదిని దాటి అరణ్యంలో ప్రవేశించారు.

కులగురువు ఆచార్య ధౌమ్యుల వారి హితవు మేరకు ధర్మరాజు సూర్యుడిని ఉపాసించాడు. సూర్యుడు ప్రత్యక్షమై అక్షయపాత్రను యిచ్చాడు. దానితో యెంతమందికైనా షడ్రసోపేతమైన విందు చేయవచ్చు. అయితే ద్రౌపదీ దేవి భోజనం చేసేస్తే అది యిక ఆ రోజుకు యెవరికీ విందు చేయదు. అందుకుని అందరి భోజనాలు అయ్యాక ద్రౌపది భోజనం చేసేది.

కొంతకాలం గంగాతీర అడవులలో గడిపి, పాండవులు కామ్యకం అనే వనం చేరారు. వారక్కడ మునివృత్తిని అవలంబించి వున్న రోజులలోనే యాదవులు, పాంచాలురు వచ్చి పరామర్శించి వెళ్ళారు. కృష్ణుడు వారికి ధైర్యంచెప్పి రాగల శుభాలు గురించి వివరించి చెప్పాడు.

అక్కడ నుంచి పాండవులు ద్వైతవనానికి వెళ్ళారు. వారక్కడ ఋషుల్ని సేవిస్తూ, ధర్మశాస్త్ర విషయాలు చర్చిస్తూ కాలం గడుపుతున్నారు. ఒకనాడు వ్యాసమహర్షి వచ్చి వారికి హితవు చెప్పి యిలా అన్నాడు.

"చిరంజీవులారా! విధి బలీయమైనది. కాల నియమాన్ని యెవరూ ఉల్లంఘించలేరు. కాని రాగల కాలం గురించి ముందే తగు వ్యూహంచేసి శక్తి సామర్థ్యాలను పెంపొందించుకొనడం కార్యసాధకుల లక్షణం. కనుక మీరు క్షత్రియోచితమైన పనులు కొన్ని చేయాలి. దివ్యాస్త్ర సముపార్జనం అటువంటి విధులలో ముఖ్యమైనది. అర్జునుడు తపస్సుచేసి శివుణ్ణి మెప్పించి పాశుపతాస్త్రాన్ని సంపాదించాలి.

వ్యాసుని పలుకులు విని అర్జునుడు "అలాగే" అన్నాడు. వ్యాసుడు వెళ్ళిపోయాడు.

# పాశుపతం

అర్జునుడు ఇంద్రకీలాద్రి పర్వతం చేరాడు. అది నిర్జన ప్రదేశం. అక్కడ తదేకనిష్ఠతో ఈశ్వరుని గురించి తపస్సు చేయసాగాడు. అతని లక్ష్యం పాశుపతాస్త్ర సాధనం.

అయితే తన భక్తుని శక్తియుక్తుల్ని పరీక్షించాలని శివుడు ఒక మాయ పెట్టాడు. శివుడి ఆదేశం మేరకు రాక్షసుడొకడు పంది వేషం ధరించి అడవిలో ప్రవేశించి అర్జునుడు తపస్సు చేసుకొనేచోట సంచరిస్తూ, అతడి తపస్సుకు భంగం కలిగిస్తూ ఘుర్ఘరించసాగాడు. నానా భీభత్సం చేయసాగాడు.

అర్జునుని తపస్సు భగ్నమైంది. కనులు తెరిచాడు. ఎదురుగా అల్లంత దూరాన పంది ఒకటి భయంకరంగా ఘుర్ఘరిస్తూ, అడవిని దద్దరిల్ల చేస్తున్నది. అర్జునునకు కోపం వచ్చింది. ధనుస్సు తీసుకున్నాడు, బాణం ఎక్కుపెట్టాడు. గురిచూసి వదలబోయాడు. పంది పారిపోయింది. అర్జునుడు అనుసరించాడు. అది దొరకకుండా పారిపోతోంది. అర్జునునిలో పట్టుదల పెరిగింది.

కొంతసేపు అది అతడిని నానాతిప్పలు పెట్టింది. ఆఖరుకు అర్జునునికి గురి కుదిరింది. బాణం వదిలాడు. సరిగా అదే సమయంలో అటువైపు నుంచి రివ్వున వచ్చి మరొక బాణం పందికి తగిలింది. కుడి, ఎడమల బాణాలు నాటుకొనడంతో పంది విలవిల తన్నుకొని నేలకూలింది.

ఇటునుంచి అర్జునుడు వెళ్ళాడు. అటునుంచి భిల్లుడొకడు వచ్చాడు. ఎవరి బాణం వారు లాక్కొన్నారు. పంది నాదంటే నాదని వాదులాడుకొన్నారు. చివరకు ముష్టియుద్ధానికి దిగారు. భిల్లుడు విజృంభించాడు. అర్జునుడు విక్రమించాడు. సమ ఉజ్జీలుగా యుద్ధరిమధ్య ఘోరు సాగింది. అర్జునుని అపరాక్రవిక్రమానికి భిల్లుడు ఆనందించాడు. శాంబరీ మాయ నుపహరించాడు. అర్జునుని ఆశ్చర్యానికి అంతులేదు. శాంబరీ భిల్లుని స్థానంలో శివుడు నిలిచాడు. అభయ ప్రధానం చేశాడు. పాశుపతాన్ని అనుగ్రహించాడు. పరమశివుని పాదాలకు పాశుపత దివ్యా

శరాధ్యుడు ఫల్గుణుడు ప్రణమిల్లాడు. అర్జునుని తపస్సు ఫలించింది. అతడు పాశుపాతం సాధించాడు. పరమశివుడు మాయం అయ్యాడు. అర్జునుడు తిరుగు ప్రయాణం అయ్యాడు. ఇంద్రుని కోరికపై అమరావతి వెళ్ళి కొంతకాలం వున్నాడు.

## సౌగంధికం

అర్జునుడు తపస్సుకు వెళ్ళిన సమయంలో యిక్కడ ద్వైతవనం నుంచి ధర్మరాజాదులు తీర్థయాత్ర చేశారు. ఒకసారి హిమాలయాలకు వెళ్ళారు. అక్కడ వుండగానే ఒక రోజున ద్రౌపదికి విచిత్రమైన పుష్పం ఒకటి దొరికింది. దాని పేరు సౌగంధిక కమలం. అది ఒక రకం తామరపువ్వు. అది చాలా పరిమళంగల పుష్పం. పైగా బంగారువన్నె రేకులతో అది ఎంతో అందంగా వుంటుంది. ఆ పూవు వన్నెచిన్నెలు, సౌందర్య పరిమళాలు చూసి ద్రౌపది అటువంటి వేయి పుష్పాలతో రాజరాజేశ్వరీదేవికి అర్చనలు చేయాలని సంకల్పించింది.

వాటిని తీసుకురమ్మని భీమున్ని కోరింది. భీముడు సౌగంధిక కమలాలకై వెళ్ళాడు. హిమాలయాలపై ఒకచోట సరస్సులో అవి వికసిస్తాయి. మార్గంలో అతనికి ఆంజనేయుడు కనిపించాడు. దారికడ్డంగా తోకజాచి కునికిపాట్లు పడుతున్న ముసలికోతిని తొలగమని భీముడు అరిచాడు. ముసలి కోతి "కదలలేను. నువ్వే నా తోకను ప్రక్కకునెట్టి వెళ్ళు" అంది. అప్పుడు భీముడు యెడమచేతి బొటన వ్రేలితో ఆ తోకను తొలగించాలనుకొన్నాడు. కాని కదలలేదు. బలం అంతా వుపయోగించాడు. తోక అంగుళమయినా కదలలేదు.

అప్పుడు అతడెవరో దివ్యశక్తి సంపన్నుడని గ్రహించి, తన గర్వానికి పశ్చాత్తాపపడి నమస్కరించి, ఆంజనేయుని శరణు వేడాడు. అప్పుడు ఆంజనేయుడు యిలా అన్నాడు.

"నాయనా భీమసేనా! నేను ఆంజనేయుడను. వాయుపుత్రుడను. నువ్వు నాకు సోదరుడివి. నిన్ను పరీక్షించడానికే వచ్చాను. నీకు జయమగు గాక!"

ఆంజనేయుడు అంతర్ధానం అయ్యాడు. భీముడు సరోవరం చేరాడు. అక్కడ యెందరో ఆ సరస్సును, దానిలోనే సౌగంధిక సువర్ణకమలాలను కావలి కాస్తున్నారు. భీముడు వారితో పోరాడాడు. జయించాడు. సౌగంధిక పుష్పాలు తెచ్చి ద్రౌపదికిచ్చాడు. ద్రౌపది పూజచేసి, పరమేశ్వర కటాక్షం పొందింది.

# ఘోష యాత్ర

అమరావతినుంచి దివ్యశక్తులతో అర్జునుడు తిరిగి వచ్చాడు. అప్పుడు పాండవులు మరల కామ్యకవనానికి వచ్చి కొంతకాలం వుండి ద్వైతవనానికి మరల వెళ్ళారు.

పాండవుల చలన చలనాలు గురించి వారి దివ్యాస్త్ర సముపార్జన గురించి వేగులద్వారా వింటున్న దుర్యోధనునికి ఈర్ష్య కలిగింది. పాండవులను పరాభ వించాలని ఆలోచించాడు. ఒక పన్నాగం పన్ని, తండ్రితో యిలా అన్నాడు.

"తండ్రీ! ద్వైతవనంలో మన గోగణం వున్నది. రాక్షసులవల్ల, క్రూర మృగాలవల్ల వాటికి విపత్తు వస్తున్నది. వెళ్ళి రక్షించి వస్తాను:"

తరువాత దుర్యోధనుడు కర్ణాదిమిత్రులు, సైన్యము వెంటరాగా ద్వైత వనానికి వచ్చాడు. పాండవుల్ని ఎలా చిత్రహింసలు పెట్టాలా అని ఆలోచిస్తూ ఒక సరస్సు వద్ద విడిది చేశాడు. ఆ సరస్సు గంధర్వరాజు చిత్రసేనుడిది. అక్కడ మకాం చేయవద్దని రక్షకులు హెచ్చరించారు. దుర్యోధనుడు వినలేదు. ఆపై ఆ రక్షకులు తమ రాజుకు యీ సంగతి చెప్పారు.

దుర్యోధనుని పొగరు, చిలిపితనానికి కోపగించి, గంధర్వరాజు చిత్ర సేనుడు అతడి గర్వం అణచాలని దండెత్తివచ్చాడు. దుర్యోధనుని సేనలు గంధర్వసేనల ధాటికి నిలవలేకపోయాయి. చిత్రసేనుడు దుర్యోధనాదులను బంధించి, రథంపై తీసుకొనిపోయాడు. ఈ వార్త తెలిసిన ధర్మజుడు భీమార్జునుల్ని పిలిచి యిలా అన్నాడు.

"చిరంజీవులారా! దుర్యోధనుడు మనకు విరోధియే కావచ్చు. కాని బయటివారు వచ్చినప్పుడు మనం నూట అయిదుగురం సోదరులం. విడిగా మనలో మనకు శత్రుత్వం సంగతి మరచి, మన సోదరుడైన దుర్యోధనుణ్ణి విడిపించుకొని రండి."

అన్నగారి అజ్ఞను తలదాల్చి భీమార్జునులు బయలుదేరి చిత్రసేనునిపై యుద్ధం ప్రకటించారు. గంధర్వ సేనల్ని వోడించారు. దుర్యోధనాదుల్ని విడిపించి ధర్మరాజు మ్రోల నిలిపారు. అప్పుడు దుర్యోధనునకు హితవుచెప్పి పంపాడు. పాండవుల్ని పరాభవించబోయి తానే అవమానంపొందిన దుర్యోధనుడు లోలోపల ఈర్ష్యపడుతూ హస్తినాపురం చేరాడు.

## సైంధవుడు

సింధుదేశాధిపతి సైంధవుడు. అతడు మహాపరాక్రమశాలి. కాని కుటిలుడు, కామపీడితుడు, పాండవులంటే అతడికి అక్కసు. దుర్యోధనాదుల గారాల చెల్లెలు దుస్సలకు భర్త సైంధవుడు. బావగారివలెనే అతడుకూడా పాండవులపై పగబూని వున్నాడు.

పాండవులు ద్వైతవనం నుంచి కామ్యకవనానికి వచ్చారు. ఒకనాడు వారంతా అడవిలోనికి వెళ్ళారు. ఆశ్రమంలో ద్రౌపది ఒక్కతే వుంది. దైవవశాన ఆ సమయంలో సైంధవుడు అటుగా వచ్చాడు. ద్రౌపదిని చూసి మోహించాడు. ఆమెను అనుభవించాలని రథంపై యెక్కించుకొని పారిపోసాగాడు. ఈ సంగతి పాండవులకు తెలిసింది.

వారు అప్రకపరాక్రమం ప్రదర్శించి సైంధవుణ్ని పరాభవించారు. భీముడు సైంధవుడ్ని మరీ యేడిపించి, శృంగభంగం చేసి పంపాడు.

ఆపై సైంధవుడు ఈశ్వరుని గురించి ఘోరంగా తపస్సు చేశాడు. అర్జునుడు లేనప్పుడు మాత్రం ఒక్కరోజు పాండవుల్ని వోడించే శక్తిని సైంధవునకు ఈశ్వరుడు ప్రసాదించాడు.

## ఇంద్రుడి ఎత్తుగడ

పాండవుల అరణ్యవాస కాలం పదకొండేళ్ళు గడిచింది. పన్నెండవ సంవత్సరం గడుస్తోంది. కృష్ణాదులు, ఇంద్రాదులు పాండవుల క్షేమాన్ని కాంక్షిస్తున్నారు. అర్జునుడు ఇంద్రునివరంవల్ల జన్మించాడు. కర్ణుడు సూర్యవరంవల్ల సహజ కవచకుండలాలతో పుట్టాడు. అవి వున్నంతకాలం కర్ణుణ్ని యెవ్వరూ జయించలేరు. వాటిని అతడి దగ్గర నుంచి తీసివేస్తేనే అర్జునునికి విజయం తథ్యం. యిలా ఆలోచించి ఇంద్రుడు ఒక యెత్తు వేశాడు.

దానశీలుడైన కర్ణుని దగ్గరకు బ్రాహ్మణుని రూపంలో ఇంద్రుడు వచ్చి "కవచకుండలాలు దానం"గా యిమ్మని కోరాడు. "ప్రాణాపాయం" అని తెలిసి కూడా కర్ణుడు తన దానశీలాన్ని రుజువుపరచుకొంటూ కవచకుండాలాలు వలచి బ్రాహ్మణునకు దానం యిచ్చాడు.

అతడి దాతృత్వ దీక్షకు సంతసించి ఇంద్రుడు అసలు రూపం ప్రదర్శించి "శక్తి" అనే దివ్యాయుధాన్ని కర్ణునికి బహూకరించి అంతర్ధానం అయ్యాడు.

## యక్ష ప్రశ్నలు

ఆశ్రమంలో కూర్చుని ధర్మాధర్మ విచారణ చేస్తున్న పాండవుల దగ్గరకు ఒక బ్రాహ్మణుడు వచ్చి "తన అరణిని జింక కొమ్ముకు వేసుకొని పారిపోతున్నది" అని చెప్పాడు.

ఆపై పాండవులు ఆ జింకను పట్టుకొనాలని పరుగెత్తారు. ఎంత ప్రయత్నించినా అది దొరకలేదు. వారందరూ అలసిపోయి ఒక చెట్టు క్రింద చేరారు. ధర్మరాజు దాహంగా వుందన్నాడు. మంచినీరు తేవడానికై నకులుడు వెళ్ళాడు. వెదకి వెదకి ఒక సరస్సు దగ్గరకు వెళ్ళాడు.

అక్కడ నీరు త్రాగబోయాడు. ఇంతలో అతడికి ఆకాశం నుండి ఇలా

వినిపించింది. "ఈ సరస్సు నాది. నేను వేసే ప్రశ్నలకు బదులు చెప్పి కాని నీరు త్రాగరాదు."

అయినా నకులుడు లక్ష్యపెట్టక నీరు త్రాగి, పాత్రతో నీరు తీసుకు రాబోయి గట్టుపై స్పృహతప్పి పడిపోయాడు. ఎంతసేపటికి నకులుడు రాకపోవడంతో సహదేవుడు వచ్చాడు. అతడూ అలాగే పడిపోయాడు. ఆపై భీమార్జునులు వచ్చి స్పృహతప్పి పడిపోయారు.

చివరకు తమ్ములను వెదకుతూ ధర్మరాజు వచ్చాడు. తమ్ములు నలుగురూ పడివుండడం చూసి ఆశ్చర్యపోయాడు.

ఇంతలో అతని యెదురుగా యక్షుడు ప్రత్యక్షం అయి ఇలా అన్నాడు : "ధర్మజా ! నేను కొన్ని ప్రశ్నలు వేస్తాను. వాటికి సమాధానాలు యిస్తే నీ తమ్ముల్ని బ్రతికిస్తాను."

ధర్మరాజు అలాగే అన్నాడు. అప్పుడు వారిద్దరి మధ్య యిలా ప్రశ్నోత్తరాలు సాగాయి.

యక్షుడు : సూర్యుడిని నడిపేది ఎవరు ?

ధర్మరాజు : బ్రహ్మ.

యక్షుడు : మానవుడు బుద్ధిమంతుడెలా అవుతాడు ?

ధర్మరాజు : గురుసేవల వలన.

యక్షుడు : గాలికంటే వేగం దేనికుంది ?

ధర్మరాజు : మనస్సుకి.

యక్షుడు : కీర్తి యెలా వస్తుంది ?

ధర్మరాజు : దానం వల్ల.

యక్షుడు : ఏది గొప్ప ధర్మం ?

ధర్మరాజు : అహింస.

యక్షుడు : లోకానికి దిక్కు ఎవరు ?

ధర్మరాజు : సజ్జనులు.

యక్షుడు : ధనవంతుడెవరు ?
ధర్మరాజు : లోభి కానివాడు.
యక్షుడు : భూమికన్నా గొప్పవారెవరు ?
ధర్మరాజు : తల్లి.
యక్షుడు : సుఖం యెలా వస్తుంది?
ధర్మరాజు : శీలంవల్ల

ఇలా సాధారణ విషయాలనుంచి అసాధారణ, అలౌకిక సమస్యల వరకు యెన్నో ప్రశ్నలకు ధర్మరాజు చక్కటి సమాధానాలు చెప్పడంతో యక్షుడు సంతోషించి, భీమార్జున సహదేవుల్ని బ్రతికించి, తన అసలు స్వరూపాన్ని ప్రకటించాడు. అతడెవరో కాదు—పాండవుల్ని పరీక్షింపవచ్చిన యమధర్మరాజు. వారిని దీవించి అంతర్ధానం అయ్యాడు.

పాండవుల అరణ్యవాస కాలం పన్నెండేళ్ళు పూర్తి అయింది. ఇక అజ్ఞాతవాసం ప్రారంభించాలని విరాటుని కొలువులో మారువేషాలతో ఆ కాలం గడపాలని పాండవులు సంకల్పించారు.

(ఇది అరణ్యపర్వం)

# విరాటపర్వం

అరణ్యవాసం నిర్విఘ్నంగా ముగిసింది. పైగా అర్జునుడు దివ్యాస్త్రాలు సంపాదించాడు. అజ్ఞాతవాసమే కష్టతరమైనది. పాండవుల ఉనికి దుర్యోధనునకు తెలియరాదు. తెలుసుకోవాలని అతడు అనేక విధాల ప్రయత్నిస్తాడు. గూఢ చారుల్ని పంపిస్తాడు. రాజుల దగ్గరకు వర్తమానాలు చేస్తాడు. ఆచూకీ తీస్తాడు. ఏ మాత్రం తమ గుట్టు రట్టయినా కథ మళ్ళీ మొదటికి వస్తుంది. అరణ్యవాసం అజ్ఞాతవాసం మరలా చేయాలి.

అందుకని పాండవులు పరిపరివిధాలా ఆలోచించారు. తమ అసలు రూపాలు ఎవరూ గుర్తించలేనంతగా మారువేషాలు వేయాలని నిశ్చయించు కొన్నారు. క్షత్రియ వేషాలు విసర్జించారు.

ధర్మరాజు బ్రాహ్మణ వేషం వేశాడు. ఒక చేత పాచికలు తీసుకొన్నాడు వేరొకచేత ధర్మశాస్త్ర గ్రంథాలు ధరించాడు. భీముడు వంటవాడి వేషం ధరించాడు. చేత వంట సామాగ్రి పట్టుకొన్నాడు. నకులుడు అశ్వపాలకుడి వేషం కట్టాడు. సహదేవుడు గోపాలుడి వేషం వేశాడు. ద్రౌపది సాధారణ మహిళవలె చీర ధరించింది. ఎవరికి అనుమానం రానివేషాలు అందరికీ అమరాయి. అపరక్రవిక్రమ తేజస్వి అర్జునునికి ఏ వేషం అమురుతుందా?" అని ఆలోచన వచ్చింది.

## బృహన్నల

అప్పుడు అర్జునుడు తాను ధరించబోయే బృహన్నల వేషం గురించి వివరించి యిలా అన్నాడు.

"నేను ఇంద్రలోకంలో ఉన్నప్పటి మాట. ఒకనాడు నందనోద్యానంలో విహరిస్తున్నాను. ఊర్వశి నన్ను చూసి వలచింది. నేను ఆమెను తిరస్కరించాను. కోపగించిన ఆమె నన్ను ఆడా-మగా కాని వాడివై పొమ్మని శపించింది.

ఇంతలో ఇంద్రుడు అటు వచ్చాడు. సంగతి గ్రహించాడు. నన్ను సముదాయించాడు. ఊర్వశిని మందలించాడు. ఊర్వశి శాపం నాకు అజ్ఞాతవాస కాలంలో ఉపకరిస్తుందని ఇంద్రుడు అనుగ్రహించాడు. అంచేత నేను ఆడా మగా కాని బృహన్నలనై సంచరిస్తాను."

ఈ మాటలు పూర్తిచేస్తూనే అర్జునుడు బృహన్నల రూపం ధరించాడు. అందరూ విరాటుని రాజ్యంవైపు నడక సాగించారు. ఊరి పొలిమేరలలోని జమ్మి చెట్టుపై తమ దివ్యాయుధాలు భద్రపరిచారు.

అందరికన్న ముందు ద్రౌపది మాలిని అనే పేరుతో విరటుని దగ్గరకు వెళ్ళింది. అంతఃపుర కాంతలకు కేశాలంకరణాదులు చేసి పొట్టపోసుకొంటానని శరణు వేడింది. విరటుడు అంగీకరించాడు.

తదుపరి ధర్మరాజు కంకుభట్టు పేరుతో విరాటుని ఆశ్రయం చేరాడు. రాజుకు ధర్మశాస్త్ర విషయాలు చెప్పడం, తీరిక వేళలందు పాచికలాడడం వారి నిత్యకృత్యం అయింది. తరువాత భీముడు వలలుడు అనే పేరుతో విరాటుని యింట

వంటవాడుగా కుదిరాడు. మహానసశాలలో తిరుగులేని అధికారం చెలాయిస్తూ అందరికీ నవరసాలతో కూడిన భోజ్యాలు తయారుచేస్తూ కాలం గడుపుతున్నాడు. అర్జునుడు బృహన్నల నామధేయంతో రాకుమార్తెకు నృత్యగానాలు నేర్పే పనికి కుదిరాడు. స్వల్పకాలంలోనే ఉత్తరా రాకుమారి అభిమానాన్ని చూరగొన్నాడు. నకులుడు దామగ్రంథి అనే పేరుతో అశ్వపాలకుడుగా చేరాడు. సహదేవుడు తంత్రీ పేరుతో గోపాలకుడుగా కుదిరాడు.

కాని, వారిని పాండవులని యెవ్వరూ గుర్తించలేదు. ఇలా పదకొండు నెలలయింది. పన్నెండవ నెల మొదలయింది. ఆ నెల అజ్ఞాతంగా గడిచిపోతే తమ గండం గడిచి బయటపడ్డట్లే అని పాండవులు ఆలోచిస్తున్నారు. రోజులు లెక్క పెడుతున్నారు.

# నర్తనశాల

విరాటరాజు బావమరిది సింహబలుడు. అతడినే కీచకుడు అంటారు. వాడు కాముడు. వాడికి నూరుమంది సహచరులున్నారు. వారిని ఉపకీచకులు అంటారు. విరాటరాజు పాలించే దేశాన్ని మత్స్యదేశం అంటారు. మత్స్యదేశంలో కీచకుడి పేరు చెపితేనే భయం, వాడి పంతం చెల్లి తీరుతుంది.

ఒకనాడు వాడు మాలినిని చూశాడు. ఆమెను మోహించాడు. ఎలాగయినా ఆమెను పొందాలనుకొన్నాడు. ఆమె చిక్కలేదు. పారిపోయింది. అప్పుడు వాడు తన అక్కగారైన సుధేష్ణతో ఆమెపై తనకు మనసైనట్లు చెప్పాడు. దానిపై ఆమె యిలా చెప్పింది.

"ఒరే తమ్ముడూ! ఆమె వివాహిత స్త్రీ. భర్తలు గంధర్వులట! ఆమె వైపు కన్నెత్తి చూశావంటే ప్రాణాలకే ప్రమాదం. కనుక ఆమెపై ఆశ వదులుకో!"

అక్కగారు యెన్ని విధాలుగా చెప్పినా కీచకుడు వినిపించుకోలేదు. పైగా యేదో విధంగా మాలినిని వలలో వేసుకోవాలని నిర్ణయించుకొన్నాడు.

రాత్రి అయినది. ద్రౌపది వంటశాల దగ్గరకు వెళ్ళింది. అర్ధరాత్రి వేళ వారందరూ కలుసుకొని కష్టసుఖాలు ముచ్చటించుకొనడం పరిపాటి. అలాగే ఆ

రాత్రికూడా అందరూ కలుసుకొన్నారు. ద్రౌపది తనకు కీచకుడి భయం గురించి చెప్పింది. అప్పుడు వారు ఒక ఉపాయం ఆలోచించారు.

ఆ ప్రకారం మరునాడు మాలిని కీచకుణ్ణి ఏకాంతంగా కలుసుకొంది. ఆ రోజు రాత్రి నర్తనశాలకు వస్తానని సంకేతం చెప్పింది. కీచకుని ఆనందానికి అవధి లేదు.

విరాటరాజు నగరం చివర నర్తనశాల వుంది. అక్కడ నృత్య గానాలలో శిక్షణ యిస్తుంటారు. సాంస్కృతిక ప్రదర్శనలు జరుగుతుంటాయి. రాత్రివేళ అక్కడకు యెవ్వరూ వెళ్ళరు. అక్కడ యేం జరిగినా ఎవరికీ తెలియదు.

అటువంటి నర్తనశాలలో కీచకుడు మాలిని రాకకై ఎదురుచూస్తూ వున్నాడు. అర్ధరాత్రి అయింది. నర్తనశాలలో ఒకచోట మేలిముసుగు వేసుకున్న స్త్రీమూర్తి కూర్చునివుంది. కీచకుడు ఆమెతో సరసమాడబోయాడు. అయితే ఆమె స్త్రీ కాదు, ఆ వేషంలో వచ్చిన భీముడు. కీచకునిపై విరుచుకొని పడ్డాడు. ఇద్దరికీ భయంకరంగా యుద్ధం జరిగింది. రెండు యేనుగులు ఢీకొన్నట్లు, రెండు కొండలు పరస్పరం ఒరుసుకొన్నట్లు వారు పోరాడారు. చివరకు కీచకుణ్ని బలంగా గుద్ది భీముడు చంపాడు.

ఏమీ ఎరగనట్లు వచ్చి వంటశాలలో నిద్రపోయాడు. తెల్లవారిన తర్వాత కీచకుడు మరణించిన వార్త నగరం అంతా ప్రాకింది. మాలినీదేవి భర్తలైన గంధర్వులు అతడిని చంపారని ప్రజలు అనుకొన్నారు. పీడ వదలినందుకు విరాట నగర పౌరులు ఆనందించారు.

## ఉత్తర గోగ్రహణం

అది హస్తినాపురం దుర్యోధనుని మంత్రాలోచన మందిరం, దుశ్శాసనుడు, కర్ణుడు, శల్యుడు మరికొందరు రాజులు రహస్యంగా మాట్లాడుకొంటున్నారు. మత్స్యదేశంలో కీచకునివధ గురించి వారు చర్చిస్తున్నారు. మాలిని అనే స్త్రీ ఆమెకు ఐదుగురు భర్తలు. కీచకుడు ఆమెను కామించాడని తెలిసి వారతనిని చంపడం—దీని ఆంతర్యం గురించి వారికి అనుమానాలు చెలరేగాయి. వారు

పాండవులై వుంటారని, వారిగుట్టు బయటపెడితే మరల అడవుల పాలు చేయవచ్చునని దుర్యోధనుడు యోచించాడు.



కౌరవ సేనను చూసి భయపడిన ఉత్తరుడు

విరాటరాజుకు దక్షిణ దిక్కున గోగణాలున్నాయి. అలానే ఉత్తర భాగాన గోసంతతి వుంది. దక్షిణ గోగ్రహణం ఒకరు చేస్తే, ఉత్తర గోగ్రహణం ఒకరు చేయాలని సంకల్పించారు. మత్స్యదేశానికి దక్షిణాన త్రిగర్త దేశం వుంది. త్రిగర్త దేశాధిపతి సుశర్మ విరాటునికి శత్రువు. అతను దక్షిణ గోగ్రహణం చేస్తానని వెళ్ళాడు.

దక్షిణాన ఆవుల మందల్ని సుశర్మ సైన్యాలు అపహరించుకొని పోతున్నాయని విరటునకు వర్తమానం అందింది. ఆయన సైన్యంతో బయలుదేరాడు. మారువేషాలలో వున్న పాండవులు నలుగురు బయలుదేరారు. యుద్ధం జరుగుతోంది.

## బృహన్నల సారథ్యం

రాంసగరంలో బృహన్నల అంతఃపురకాంతలతో కబుర్లాడుతున్నాడు. వారి దగ్గర ఉత్తరకుమారుడున్నాడు. అతడు విరాటుని కొడుకు. బీరాలాపాలు పలుకుతాడు. భయస్థుడు వారి సరదా మాటల మధ్య సైనికుడు వచ్చి ఉత్తరాన ఆవుల్ని దుర్యోధనుడు తరలించుకొనిపోతున్నాడని పిర్యాదు చేశాడు. సుధేష్ణాదేవి భయపడింది. అప్పుడు సారథి వుంటే తాను వెళ్ళి యుద్ధంచేసి గోవుల్ని విడిపించుకొని వస్తానన్నాడు ఉత్తర కుమారుడు.


బృహన్నల రూపంలో అర్జునుడు తాను రథం నడుపుతానన్నాడు. ఉత్తర కుమారుడు యోధుడి దుస్తులు ధరించాడు. బృహన్నల సారథి అయ్యాడు. ఉత్తరాకుమారి మంగళ హారతులిచ్చింది. యుద్ధంనుంచి తిరిగి వచ్చేటప్పుడు వీరుల తలపాగాలు కోసి బొమ్మలకు చిన్నచిన్న గుడ్డలు తీసుకు రమ్మని ఆమె వారిని కోరింది.

రథం కదిలింది. ఎదురుగా భీష్మ, ద్రోణాది మహావీరులతో కౌరవసైన్యం చేస్తున్న సందడి వినిపిస్తోంది. ఉత్తర కుమారుడు భయపడ్డాడు. హఠాత్తుగా రథం నుంచి దూకి, వెనక్కు పారిపోబోయాడు.

అప్పుడు బృహన్నల అతణ్ని పట్టుకొని తన అసలు స్వరూపం చూపి, ధైర్యం చెప్పి దగ్గరలోని జమ్మిచెట్టుమీద ఆయుధాలు దింపించి, గాండీవం ధరించి యుద్ధం చేశాడు.

అర్జునుడి అప్రకపరాక్రమం ముందు కౌరవసేన నిలువలేక పోయింది. చిట్టచివరగా అర్జునుడు సమ్మోహనాస్త్రం ప్రయోగించి కౌరవసైన్యాన్ని మూర్ఛ గొట్టాడు. అప్పుడు ఉత్తరుడు మహావీరుల తలపాగా అంచులు కోశాడు.

స్పృహవచ్చిన దుర్యోధనుడు తమతో తలపడి విజయం సాధించినవాడు అర్జునుడే అని అజ్ఞాతవాస కాలం పూర్తికాకుండా వారి రహస్యం బయటపడింది.



ఉత్తర-అభిమన్యుల వివాహం

కనుక మరలవారు అడవులకు వెళ్ళాలని వాదించాడు. దానిపై భీష్ముడు అధిక మానాలతో లెక్కలు కట్టి అజ్ఞాతవాసం పూర్తి అయిందని, పాండవులపై కక్ష కట్టడం మంచిది కాదని మందలించాడు పరాభవంతో దుర్యోధనుడు హస్తినాపురం చేరాడు.

## ఉత్తరా పరిణయం

దక్షిణ గోగ్రహణ విజయం సాధించి విరాటుడు రాచనగరుకు వచ్చాడు.

అదే సమయానికి ఉత్తర గోగ్రహణ విజయగర్వంతో ఉత్తరుడు, అర్జునుడు తిరిగి వచ్చి రథం దిగారు.

ఉత్తరుడు తండ్రికి అర్జునుడి వృత్తాంతం చెప్పి తమ ఆస్థానంలో వున్న వారు పాండవులని వివరించాడు. విరాటరాజు ధర్మరాజును ఆలింగనం చేసు కొన్నాడు. సుధేష్ణాదేవి ద్రౌపదీ దేవిని గౌరవాదర పురస్సరంగా దగ్గరకు తీసు కొన్నది. పరస్పరంగా దగ్గరకు తీసుకొన్నది. పరస్పరం క్షమాపణలు,మన్ననలు అయ్యాయి.

అజ్ఞాతవాసం పూర్తి అయిన పాండవుల్ని చూడాలని కృష్ణుడు వచ్చాడు. అందరి సమక్షంలో విరటుడు పాండవులతో వియ్యమందాలన్న తన ఆశను వెల్ల డించాడు. కృష్ణుడు "తథాస్తు" అన్నాడు.

బంధు బాంధవ మిత్ర హితైషి వర్గాల సమక్షంలో సుభద్రార్జునుల కుమారుడు అభిమన్యునికి, విరాట రాజపుత్రి ఉత్తరకు వైభవోపేతంగా వివాహం జరి గింది.

విరాటనగరం అంతా పాండవుల ప్రశంసలే వినవచ్చాయి. మత్స్యదేశం అంతా పెండ్లి వేడుకలు కనులపండువగా జరిగాయి. విరాటపర్వం కథ సకల శ్రేయోదాయకం అంటారు అనుభజ్ఞులు.

(ఇది విరాట పర్వం)

# ఉద్యోగపర్వం

కష్టాలు, సుఖాలు, లాభాలు, నష్టాలు కలగలుపుగా పాండవుల అరణ్య అజ్ఞాతవాసాలు పూర్తి అయ్యాయి. ద్యూతసమయంలో అంగీకరించిన నియమం ప్రకారం దుర్యోధనుడు పాండవుల రాజ్యం వారికిచ్చేయాలి. అయితే అలా జరగ లేదు. సరికదా కౌరవరాజు దగ్గరనుంచి వర్తమానమే రాలేదు.

పాండవులు విరాటనగరం నుంచి వుపప్లావ్యం అనే ప్రాంతానికి వచ్చి

మకాం చేశారు. ద్రుపద మహారాజుగారి పురోహితుణ్ని ధృతరాష్ట్రుని దగ్గరకు రాయబారం పంపారు. ఆలోచించి కబురుచేస్తానన్నాడు గ్రుడ్డిరాజు.

ఆ తర్వాత సంజయుణ్ని పాండవుల దగ్గరకు పంపాడు. మహా బుద్ధిశాలి అయిన సంజయుడు వచ్చి పాండవులను పరామర్శించి నీతి బోధించాడు. శాంతి వాక్యాలు పలికాడు తప్ప రాజ్యాధికారం ఇవ్వడం గురించి మాట్లాడలేదు. సంజయ రాయబారం ఒక తంతుగా ముగిసింది.

అప్పుడు పాండవులు ఆలోచన చేశారు. తమకు హితుడు, మిత్రుడు, రాజనీతి కుశలుడు అయిన శ్రీకృష్ణునికి కబురు చేశాడు. కృష్ణుడు వచ్చాడు. పాండవులతో సంప్రదించాడు. కృష్ణుణ్ని రాయబారిగా పంపి దుర్యోధనుడు సమ్మతిస్తే సంధి, లేకుంటే యుద్ధానికి ముహూర్తం పెట్టి రమ్మనాలని భాషించారు. అప్పుడు కృష్ణుడు ధర్మరాజుతో ఇలా అన్నాడు.

"బావా! శాంతి సిద్ధిస్తుందో యుద్ధమే సంప్రాప్తం అవుతుందో చెప్పలేం కనుక కీడెంచి మేలెంచాలి. అందుచేత యుద్ధమే అనివార్యమని భావించి నీకు సహాయం చేయగల రాజులందరినీ సమీకరించు. యుద్ధానికి ముందే అదంతా జరగాలి. సంధి సంప్రదింపులు విఫలమయ్యాక సైనిక సమీకరణం మంచిది కాదు. ముందే మన బలాన్ని సమీకరించాలి."

కృష్ణుని హిత వచనాలను విని ధర్మరాజు తనకుమిత్రులైన రాజులందరికీ సైన్యాలతో రావలసినదిగా వార్తలు పంపాడు. కష్ణుడు రాయబారానికి వెళ్ళాడు,

## రాయబారం

హస్తినాపురం అంతా కోలాహలంగా వుంది. కృష్ణుడు రాయబారిగా వస్తున్నాడన్న వార్త విని ధృతరాష్ట్రుడు నగరాన్ని అలంకరింపజేశాడు. తోరణ పతాకాలు కట్టించాడు. నృత్యగానాలతో, మంగళతూర్యనాదాలతో స్వాగత సత్కారాలు యేర్పాటు చేశాడు. వేద ప్రవచనంతో కృష్ణునికి సన్మానం ఏర్పాటు చేశాడు.

నగరం శివార్లకు కృష్ణని రథం వచ్చినదని వినగానే భీష్మాదులను

వెంటపెట్టుకుని వెళ్ళి దుర్యోధనుడు కృష్ణునికి స్వాగతం చెప్పాడు. తమ రాజ ప్రాసాదంలో బసచేయమని కోరాడు. కృష్ణుడు అంగీకరించలేదు. "రాచకార్యార్థినై వచ్చిన దూత మంత్రి యింట బసచేయాలి" అని చెప్పి కృష్ణుడు విదురుని యింట ఆ రాత్రి విశ్రాంతి తీసుకొన్నాడు. కుంతిని పరామర్శించి అంతా సుఖాంతం అవుతుందని ఆమెకు అభయం యిచ్చాడు.



కృష్ణరాయబారం

మరునాడు కౌరవ సభకు వెళ్ళాడు. ధృతరాష్ట్రాదులకు నమస్కరించాడు. భీష్మాదుల్ని అక్కున చేర్చుకొని అభిమాన పురస్సరంగా ప్రణమిల్లాడు. దుర్యోధనాదుల్ని చిరునవ్వుతో పలకరించాడు. శకునివైపు భావస్ఫోరకంగా చూశాడు. సభంతా తలయుచూశారు. అది ఒక అపూర్వ సన్నివేశం. అది ఒక గంభీర ఘట్టం.

కృష్ణుడు తను వచ్చిన పని సంక్షిప్తంగా చెప్పి పాండవుల శౌర్య పరాక్రమాలు వర్ణించి, వారి రాజ్యం యివ్వవలసిన ధర్మసూత్రం తేటతెల్లం చేసి యిలా అన్నాడు.

"పాండవులకు వారి రాజ్యభాగం యివ్వడం ధర్మం.ఇవ్వకపోతే యుద్ధం తప్పదు. కౌరవ వంశనాశనం తథ్యం"

కృష్ణుని హెచ్చరిక మాటలు విని దుర్యోధనుడు ఆగ్రహించాడు. సభ దద్దరిల్లేటట్లు గంభీరంగా యిలా అన్నాడు.

"కృష్ణా! నీవు నీ మానాన పడివుండక, తగుదునమ్మా అని హస్తినాపురానికి రాయబారిగా వచ్చిన నీ వదరుబోతుతనాన్ని ఈ రాజలోకం హర్షించదు. పాండవులకు సూదిమొన మోపినంత నేలకూడా యివ్వం."


దుర్యోధనుడు యిలా అని హుంకరించి కర్ణ, దుశ్శాసనులు తోడు రాగా కృష్ణుని తాళ్ళతో బంధించాలని ప్రయత్నించాడు. అతడి కుటిలయత్నానికి నవ్వుకొని కృష్ణుడు తన విరాట్స్వరూపం ప్రదర్శించాడు. సభంతా కలకలం.

## విరాట్పురుషుడు

కృష్ణుని విరాట్పురుషరూపాన్ని దర్శించాలని ధృతరాష్ట్రుడు కోరాడు. కృష్ణుడు క్షణకాలం దృష్టి ప్రసాదించాడు. ధృతరాష్ట్రుడు ఆ రూపాన్ని చూసి దిగ్భ్రమ చెందాడు.

ముల్లోకాలు ఆ రూపంలో వున్నాయి. పంచభూతాలున్నాయి. ఎనిమిది దిక్కులున్నాయి. ఆ ముఖం అగ్నిమయం. ఆ ముక్కు వాయునిర్మితం. ఆ జటాజూటం ఆకాశమయం. అవయవాలు పృథివీతత్వమయాలు. కళ్ళు సూర్యచంద్రులు. అనంతమైన బాహువులున్నాయి. అనంతమైన శిరస్సులున్నాయి. ఒకచేత కాల విచ్ఛేదనాత్మకపాశం వుంది. ఒకచేత అక్షయపాత్ర వుంది. సృష్టి నిర్మాణాత్మక, క్రియారూపం అంతా ఆ విరాట్పురుషునిలో కనపడుతోంది.అదంతా జ్యోతిర్మయం. అదంతా శక్తిపుంజం. అదంతా విశ్వరూపం.

ధృతరాష్ట్రుడు ఆ దివ్యగంభీర విరాట్పురుషునికి నమస్కరించి కను మూసుకొన్నాడు. ఆ మేఘధ్వని సదృశమైన రణకాళీ రూపాన్ని చూసి దుర్యో



విరాడ్రూపం

నాదులు వెనక్కు తగ్గారు. ఆ భక్తవత్సల సాసుహసాన్ని చూసి భీష్మాదులు సాగిల మొక్కి కనులమోడ్చారు. అంతా విభ్రమం!

అంతా క్షణకాలంలో జరిగిన విశ్వరూప సందర్శనం అది. కృష్ణుడు నిజరూపం ధరించాడు. యుద్ధ ముహూర్తం నిశ్చయించాడు. బలాబలాలు, అధికార, అనధికారాలు రణరంగంలో తేలిపోతాయని చెప్పాడు. సభాభవనం నుంచి నిష్క్రమించాడు.

# రాధేయుడవు కావు

సాయంకాలం అయింది. కర్ణుడు యథాప్రకారం యమునానదికి సంధ్యావందనానికి వెళ్ళాడు. కర్మసాక్షికి అర్ఘ్యం యిచ్చాడు, చీకట్లు కమ్ముకొంటున్నాయి. వెనక్కు తిరిగాడు. ఎదురుగా యదువంశ సింహం కృష్ణుడు. అతని వెనుకగా అల్లంతదూరాన కుంతిమాత. కర్ణుని హృదయంలో జననాంతరహృదయస్పందన చెలరేగింది. తమాయించుకొన్నాడు. కృష్ణునికి గౌరవాభినందన పురస్సరంగా నమస్కరించాడు. కృష్ణుడు అతన్ని కౌగలించుకొని యిలా అన్నాడు.

"బావా! నువ్వు రాధేయుడవు కావు. మా అత్త కుంతిదేవికి కన్యాప్రాయంలో సూర్యుని అనుగ్రహాన జన్మించావు. ఆమె లోకోపవాదుకు భయపడి నిన్ను వదిలివేసింది. ఇన్నాళ్ళు ఆ రహస్యాన్ని దాచింది. ఇప్పుడు చెప్పక తప్పదని వచ్చాం.

"కర్ణా! నువ్వు కౌరవుల నీడ వదిలి పాండవులమధ్యకురా. చతుస్సముద్ర వెలావలయిత భూమండలానికి చక్రవర్తివి అవుతావు. రాజసూయయాగంలో అవభృథ స్నానంచేసిన ద్రౌపది నీ పట్టాభిషేక సమయంలో అరవఘుట్టంలో నీకు పవిత్ర నదీజలంతో అభిషేకం చేస్తుంది. అది ఇంద్రాదులకు పట్టని గౌరవం."

అప్పుడు కర్ణుడు గంభీరంగా యిలా అన్నాడు :

"సకల రాజనీతి మర్యాదలు, స్నేహధర్మాలు తెలిసిన శ్రీకృష్ణా!

ఇన్నాళ్ళూ నేను దుర్యోధనుని కరుణతో పెరిగాను. ఇంతవాడినయాను. ఇప్పుడు రాజ్యప్రలోభంతో ఆ స్నేహాన్ని వంచించను. విజయమో, వీరస్వర్గమో కౌరవుల పక్షాన జరగవలసిందే. నా స్నేహ తపస్సుకు బంధుత్వాల పేరున విఘ్నం కలి



కృష్ణ-కర్ణ సంవాదం

గించకు. రణరంగంలోనే కలుద్దాం. సెలవు" అని కర్ణుడు కృష్ణునికి నమస్కరించి రెండడుగులు ముందుకు వేశాడు.

ఎదురుగా కుంతిమాత, జగదేకవీరులను కన్నతల్లి తనకు జన్మనిచ్చిన మాతృమూర్తి. కర్ణుడు మౌన గంభీరముద్రతో ఆమెకు వందనం చేశాడు. ఆమె



అర్జున, దుర్యోధనులు కృష్ణుని సహాయం కోరడం

మాట్లాడలేక అతని శిరస్సు నిమిరింది. మాతృ హృదయాన్ని అర్థం చేసుకొన్న కర్ణుడు యిలా అన్నాడు.

"రాజమాతా! విధి బలీయమైనది. సంయోగ వియోగాలు మన చేతిలో లేనివి. జరిగినదానికి చింతించడం ధీరుల లక్షణం కాదు. జరగబోయే దానికి భయపడడం వీరుల అభిజాత్యం కాదు. అమ్మా! ఇంకొక్క సంగతి, పాండవులు అయిదుగురు అని లోకంలో ప్రశస్తి పొందారు. ఆ పేరు అలాగే వుండనియ్యి. యుద్ధంలో అర్జునునితప్ప పాండవులు ఎవరినీ నేను చంపను ఉంటే అర్జునుడు, లేదా నేను అంతే! పాండవులు యెప్పుడూ అయిదుగురే ఉంటారు. సెలవు."

కర్ణుని నిశ్చయాత్మక, గంభీర వచనాలు విని కుంతి గొంతు గద్గదమైంది అతడు వెనుచూడక రథం యెక్కి వెళ్ళిపోయాడు. ఆ మాతృమూర్తి హృదయంలోని వేదనాతరంగాల ఘోష యమునా తరంగాలలో వినవస్తున్నది. కృష్ణుడు మేనత్తను వూరిడించాడు.

## నీవే కావాలి

కృష్ణుడు యుద్ధముహూర్తం నిశ్చయించి ద్వారకకు వెళ్ళాడు. యాదవ సైన్యాన్ని సమీకరించాడు. అయితే అతని సహాయాన్ని కోరి దుర్యోధనుడు, అర్జునుడు వచ్చారు. వారిద్దరిని సమాదరించి కృష్ణుడిలా అన్నాడు.

"బావలారా! మీరిద్దరూ నా సహాయంకోరి వచ్చారు. కనుక మీ ఇద్దరకు సహకరించడం నా విధి గోపాలసైన్యం అంతా ఒక వంతు. నేను ఒక్కడినే ఒక వంతు. మీలో ఎవరెవరికి ఎవరు కావాలో కోరుకోండి."

కృష్ణుని మాటలు విని దుర్యోధనుడు "గోపాల సైన్యం తనకు కావాలి" అన్నాడు కృష్ణుడు అలాగే తీసుకువెళ్ళమన్నాడు. అర్జునుడు కృష్ణుని సారథ్యం పాండవులకు నష్టం అనుకొన్నాడు దుర్యోధనుడు. కాని అతడు యుద్ధవిద్యా నిపుణుడని, సారథ్యంలో నిరుపమానుడని సుయోధనుడు వూహించలేకపోయాడు.

తరువాత కౌరవులు, పాండవులు సైన్యాన్ని సమీకరించారు. కౌరవుల ప్రక్క పదకొండు అక్షౌహిణుల సైన్యం చేరింది. పాండవుల పక్షాన ఏడు అక్షౌహిణుల సైన్యం చేరింది. పాండవసేనకు ద్రౌపది సోదరుడు ధృష్టద్యుమ్నుడు సేనాధిపతి అయ్యాడు. కౌరవ సేనకు భీష్మాచార్యుడు సేనాధిపతి అయ్యాడు.

ఉభయ సైన్యాలు కురుక్షేత్ర మైదానంలో మోహరించాయి. కర్ణుణ్ని భీష్ముడు అర్ధరథిగా నిర్ణయించాడు. అందుకు కోపగించి "భీష్ముడు జీవించి ఉన్నంత వరకు తాను యుద్ధానికి రానని" కర్ణుడు ప్రతిజ్ఞ పట్టాడు.

యుద్ధం గురించి యెప్పటికప్పుడు చెప్పడానికై సంజయునకు వ్యాసుడు దివ్యదృష్టి, దివ్యశ్రవణ శక్తుల్ని ప్రసాదించాడు. సంజయుడు ఆ యుద్ధ వివరాలను ధృతరాష్ట్రుడికి చెప్పసాగాడు.

( ఇది ఉద్యోగ పర్వం )

# భీష్మ పర్వం

కురుక్షేత్ర సంగ్రామక్షేత్రం. అటు కౌరవసైన్యం నిలిచి వుంది. ఇటు పాండవసైన్యం నిలిచి వుంది. చుట్టూ విశ్రాంతి శిబిరాలు, వైద్య శిబిరాలు, ఆయుధాగారాలు నిర్మించారు. సాధారణ శిబిరాలకు దూరంగా ధర్మరాజాదుల శిబిరాలు వున్నాయి. అలాగే అటు దుర్యోధనాదుల శిబిరాలు వున్నాయి. సర్వత్రా గంభీర ప్రశాంతి నెలకొని వుంది. ఏ క్షణంలో అయినా యుద్ధ ప్రారంభానికి సంకేతం రావచ్చు. అందుకని ఉభయపక్షాల సేనలు తమతమ సేనానాయకులవైపు దృష్టి నిలిపి వున్నాయి.

ఇంతలో ధర్మరాజు రథం దిగి పాదచారియై కౌరవ సేనలవైపువచ్చాడు. అందరూ ఆశ్చర్యంగా చూస్తున్నారు. ధర్మరాజు నేరుగా కౌరవ సేనాపతి భీష్మాచార్యుని వద్దకు వెళ్ళి వినయ, గౌరవ పురస్సరంగా నమస్కరించి, శిరస్సు వంచి నిలిచాడు.

ప్రతిపక్షంలో వున్నప్పటికీ తన పెద్దరికాన్ని మన్నించిన ధర్మరాజును

భీష్ముడు "విజయోస్తు" అని దీవించి వరం కోరుకొనమన్నాడు. అప్పుడు ధర్మరాజు భీష్ముని వోడించే మార్గం చెప్పమన్నాడు. దానికి భీష్ముడు యిలా అన్నాడు.

"ధర్మజా! ఇంకా యుద్ధం ప్రారంభం కాలేదు. ముందే అటువంటి విషయాలు యివ్వరాదు. కనుక కొన్ని రోజుల యుద్ధానంతరం పరిస్థితిని బట్టి వచ్చి నన్ను కలుసుకో అప్పుడు చెప్తాను."

తాతగారి మాటలు విని, ధర్మరాజు మరల నమస్కరించి, ద్రోణ, కృపాచార్యాది ఆచార్యవర్యులకు వందనం చేసి, వారి ఆశీస్సులు పొంది వచ్చాడు. ఇక యుద్ధానికి సంకేతం రావలసి వుంది. అందరూ ఆ క్షణానికై నిరీక్షిస్తున్నారు.

## భగవద్గీత

ఏడు అక్షౌహిణీల పాండవ సేన మధ్య నుంచి కృష్ణుడు అర్జునుడి రథాన్ని ఉభయపక్షాల మధ్య ప్రదేశానికి తీసుకువచ్చాడు అర్జునుడి చేతి గాండీవం జరజర వణికింది. అతడు క్షణకాలం అటు, ఇటు కౌరవ సేనని పరిశీలించాడు. మనస్సు వికలం అయింది. యువకులు, మధ్య వయస్కులు, వృద్ధులు, స్నేహితులు, బంధువులు, తాతలు, తండ్రులు, ఆచార్యులు, ఆనాడు కురుక్షేత్ర రణరంగంలో నిలిచిన వారందరూ తనవారే. వారిని చంపడం తనవల్లకాదు.

అర్జునుడు గాండీవం క్రిందకు విడిచి కృష్ణునకు ప్రణమిల్లి "యుద్ధం చేయలేను" అన్నాడు. అప్పుడు అర్జునుని మానసిక బలహీనతను రూపుమాపి అతడిలో ధైర్యాన్ని నింపి, కర్తవ్యాన్ని ఉపదేశిస్తూ శ్రీకృష్ణుడు భగవద్గీత చెప్పాడు. అది పద్దెనిమిది అధ్యాయాలుంటుంది. ఏడువందల శ్లోకాలతో సాగిన గీత ప్రపంచంలోనే నిరుపమానమైన మానవగీతం అయింది.

## విశ్వరూపం

శ్రీకృష్ణుడు అర్జునుడి మోహాన్ని, భయాన్ని పోగొట్టడానికి ప్రదర్శించిన విశ్వరూపం యిలా వుంది.



గీతోపదేశం

ఆ రూపానికి వేయి శిరస్సులు, వేయి చేతులు, వేలాది కళ్ళు,నక్షత్రాలు, గ్రహాలు అందులో లీనమై ఉన్నాయి. అది కాలస్వరూపం, అది సృష్టి కేంద్రం, అది వినాశకరం, ఎందరో ఆ ముఖాలలోనికి వెళ్ళిపోతున్నారు. కోటానుకోట్ల జీవరాశి అది, ఆ రూపం ప్రళయంకరంగా ఉంది. దేవతలు, ఋషులు, దివ్య పురుషులు ఆ రూపాన్ని కొలుస్తున్నారు. అనంతరం అర్జునుడి ప్రార్థన మేరకు శ్రీకృష్ణుడు విరాట్ విశ్వరూపాన్ని ఉపసంహరించి శాంత చిత్తంతో యిలా అన్నాడు.

"అర్జునా! ధర్మసంస్థాపనకై నేను అవతారాలెత్తుతుంటాను. ఈ సృష్టి క్రియా కలాపం, నాశనం అన్నీ నా వల్లనే జరుగుతుంటాయి. నువ్వు నిమిత్త మాత్రుడవు. రాజదురహంకారంతో ఈ రాజులందరూ మానవ ధర్మాన్ని మంటగలుపుతున్నారు. వారిని నీ ద్వారానే సంహరించి మానవ రాజ్యాన్ని స్థాపిస్తాను. యుద్ధానికి ఉపక్రమించు. కర్తవ్యాన్ని విస్మరించకు. ఉత్తిష్ఠత!"

కృష్ణుని హెచ్చరికతో కూడిన హితవు విని అర్జునుడు గాండీవంచేత ధరించాడు. సింహనాదం చేశాడు. అటు కౌరవ సేనాధిపతి భీష్ముడు, ఇటు పాండవ సేనాధిపతి ధృష్టద్యుమ్నుడు యుద్ధానికి సంకేతాలిచ్చారు.

## భీష్మ పరాక్రమం

ఉభయసేనలు చెలియలి కట్ట దాటిన సముద్రంవలె విరుచుకు పడ్డాయి. భీష్ముడు పాండవ సేనలో యెందరినో హతమార్చాడు. మొదటి రెండు రోజుల కన్నా మూడవనాడు భీష్ముడు విజృంభించాడు. అతని ధాటికి పాండవసేన నిలవ లేకపోయింది. పరమశివుణ్ని మెప్పించిన అర్జునుడు పరశురాముని శిష్యుడైన భీష్ముని ముందు తాళలేక పోయాడు. చివరకు కృష్ణుడు చక్రం ధరించి రణ రంగంతో ఉద్యమించాడు. ఆ రోజు యుద్ధం ముగిసింది. ఇలా భీష్మునినేతృత్వంలో మరల తొమ్మిదవ రోజున కౌరవసేన విజృంభించింది. భీష్మాచార్యుడు ప్రపంచ పరాక్రమం ప్రదర్శించాడు. కృష్ణుడు మరల చక్రధారియై భీష్ముణ్ని అడ్డగించాడు. ఆ రోజు యుద్ధం ముగిసింది. ఉభయ సేనలు శిబిరాలకు నిష్క్రమించాయి.

ఆ రోజు రాత్రి ధర్మరాజు భీష్ముని దగ్గరకు వెళ్ళి ఆయన మరణ రహస్యం అడిగాడు. అప్పుడా కౌరవసేనాని యిలా అన్నాడు.

"ధర్మజా! స్త్రీతో నేను యుద్ధం చేయను. ఆడదిగా పుట్టి, మగవానిగా మారిన వాడితో నేను యుద్ధం చేయను. ద్రుపదనందుడు అటువంటివాడు."




భీష్మునిపై శ్రీకృష్ణుడు చక్రప్రయోగం చేయబోవటం

## అంపశయ్య

తాతగారి మరణ రహస్యం తెలిసింది. పదవరోజు యుద్ధానికి అర్జునుడు శిఖండితో వచ్చాడు. అతడిని చూడగానే భీష్ముడు ధనుర్బాణాలు వదలి

ప్రాయోపవేశం చేశాడు. అప్పుడు అర్జునుడు దివ్యాస్త్ర ప్రయోగం చేసి భీష్ముణ్ని నేలకూల్చాడు. అయితే స్వచ్ఛందమరణ వరం పొందిన భీష్ముడు ఉత్తరాయణ పుణ్యకాలానికై నిరీక్షిస్తానన్నాడు. ఆయన కోరిక మేరకు అర్జునుడు బాణాలతో



అంపశయ్యపై భీష్ముడు

అంపశయ్య నిర్మించాడు. భీష్ముణ్ని దానిపై పరుండబెట్టారు. అర్జునుడు పాతాళ గంగతో తాతాగారి దాహం తీర్చాడు.

( ఇది భీష్మ పర్వం )

## ద్రోణపర్వం

భీష్ముని సేనానాయకత్వంలో పదిరోజులు యుద్ధం జరిగినా పాండవ సేనలోని ప్రముఖు లెవరూ మరణించలేదు. ఇది దుర్యోధనునకు మనస్తాపం కలిగించింది. పదకొండవ రోజున సకల ధనుర్వేదవేత్త అయిన ఆచార్య ద్రోణుని కౌరవ సేనానాయకునిగా దుర్యోధనుడు అభిషేకించాడు. అందుకు సంతోషించి ద్రోణుడు వరం కోరుకొమ్మన్నాడు. ధర్మరాజును ప్రాణాలతో పట్టి యిమ్మని దుర్యోధనుడు వరం కోరాడు. అర్జునుడు లేని సమయంలో మాత్రమే ఆ పని చేయగలనని ద్రోణుడు చెప్పాడు.


భీష్ముడు యుద్ధరంగంలో లేడు కనుక కర్ణుడు ఆ రోజునుంచి యుద్ధానికి వచ్చాడు. ఆ రోజున ద్రోణుడు ధర్మరాజుపైబడి అనేక విధాల హింసించాడు. అర్జునుడు ద్రోణుని బారినుండి ధర్మరాజును రక్షించాడు. ఆనాడే ద్రోణుడు తనకు శత్రువులయిన పాంచాల సేనను హెచ్చు సంఖ్యలో చంపాడు.

పన్నెండవ రోజున సంశప్తకులు యుద్ధంలో విజృంభించారు. (త్రిగర్త దేశాధిపతి సుశర్మ. ఆయన సోదరులు సంశప్తకులు అంటారు) వారితో అర్జునుడు భయంకరంగా యుద్ధం చేశాడు. ఆ రోజునే నరకాసురుడి కుమారుడు భగదత్తుడు అర్జునుని చేతిలో చచ్చిపోయాడు.

## అభిమన్యుడు

పాండవుల్ని పట్టియిస్తానని ప్రతిజ్ఞ చేసిన ద్రోణుడు తన వాగ్దాన సాఫల్యానికై పదమూడవరోజున పద్మవ్యూహం పన్నాడు, ఆనాడు అర్జునుడు సంశప్తకులతో యుద్ధం చేయడానికై వెళ్ళాడు. పాండవ శిబిరంలో కలకలం బయలుదేరింది. పద్మవ్యూహాన్ని జయించగల శక్తి సామర్థ్యాలు అర్జునునకు మాత్రమే ఉన్నాయి. అటువంటి శక్తి అభిమన్యునకు వుంది. ధర్మరాజు ఆజ్ఞమేరకు అభిమన్యుడు పద్మవ్యూహ భేదనకు వెళ్ళాడు. అతనికి సాయంగా భీమాదులు వెళ్ళారు

అభిమన్యుడు విజృంభించి పద్మవ్యూహంలో ప్రవేశించాడు. భీమాదుల్ని వ్యూహం ముఖద్వారం వద్ద సైంధవుడు నిలువరించాడు. శివుడు ఆ నాడు సైంధవునకు యిచ్చిన వరం యిప్పుడు ఉపకరించింది. భీమాదులు అభిమన్యుని వెంట వెళ్ళలేక పోయారు.



పద్మవ్యూహంలో అభిమన్యుడు

అభిమన్యుడు మధ్యాహ్న సూర్యునివలె విజృంభించాడు. కౌరవసేనలను తుత్తునియలు చేశాడు. దుర్యోధనాది వీరుల్ని తరిమికొట్టాడు. అతడి పరాక్రమాన్ని నిలువరించడం యే ఒక్కరివల్లా కాలేదు.

అప్పుడు కర్ణాదులు దొంగచాటుగా అభిమన్యుణ్ణి చుట్టుముట్టారు. కర్ణుడు ఆ బాలవీరుని విల్లు ఛేదించాడు. కృపుడు రథాశ్వాలను చంపాడు. మరొకరు రథ సారథిని నేలకూల్చారు. అభిమన్యుడు పాదచారియై యుద్ధం చేస్తూ రథచక్రం యెత్తాడు. ఇంతలో దుశ్శాసనుని కొడుకు గద చేతబూని అభిమన్యునిపై దూకాడు. ఇద్దరు కొదమసింగాలవలె, మదమత్తేభాలవలె యుద్ధంచేసి, ఒకరి నొకరు చంపు కొని నేలకూలారు. రాత్రి అయింది. యుద్ధం విరమించారు.


## సూచీముఖ పద్మవ్యూహం

శిబిరంలో చింతాక్రాంతుడై వున్న అర్జునునకు కృష్ణుడు జనన మరణ తరంగ కోలాహల భరితం అయిన సృష్టి రహస్యం చెప్పి ధైర్యం బోధించాడు. అర్జునిలో ఆగ్రహం నిదురలేచింది. భీమాదుల్ని సైంధవుడు అడ్డగించకపోతే అభిమన్యుకుమారుడు పద్మవ్యూహంలో మరణించి వుండేవాడు కాదని, యింతకీ మూలకారకుడయిన సైంధవుణ్ని మరునాటి సూర్యాస్తమయ వేళకు చంపుతానని అర్జునుడు ప్రతిజ్ఞ పట్టాడు.

ఈ సంగతి కౌరవ సేనాధిపతి అయిన ద్రోణునకు తెలిసింది. ఆయన మరునాడు సూచీముఖ పద్మవ్యూహం పన్నాడు. మధ్యలో సైంధవుణ్ని వుంచాడు. ఏ దారిలో వ్యూహ ప్రవేశం చేసినా సాయంకాలంలోగా సైంధవుణ్ని చేరడం కష్టం అది ఈ వ్యూహం విశిష్టత.

పధ్నాల్గవ రోజు యుద్ధం భయంకరంగా జరిగింది. అర్జునుడు సింహ సదృశమైన పరాక్రమంతో విక్రమించాడు. సాయంకాలం కావస్తోంది. అప్పటికీ సైంధవుణ్ని చేరడం కష్టంగావుంది. విధిలేక కృష్ణుడు మాయాచీకటి సృష్టించాడు. కటి పడిందని కౌరవులు యుద్ధం విరమించసాగారు. సైంధవుడు తన గండం డిచినదని సూచీముఖ పద్మవ్యూహం నుంచి బయటకు వచ్చాడు. అర్జునుడు పాశు

పతాస్త్రాన్ని ప్రయోగించి సైంధవుణ్ని సంహరించాడు. మాయచీకటి తొలగింది. కౌరవ సేనలో హాహాకారాలు మిన్నుముట్టాయి. పాండవసేనలో జయజయ ధ్వానాలకు అంతులేదు.



సైంధవ వధ

## రాత్రి యుద్ధం

సైంధవ సంహారం సంగతి ద్రోణునికి తెలిసింది. ఆయన ఆగ్రహోదగ్రుడయ్యాడు. దుర్యోధనుడు మండిపడ్డాడు. ఆ రోజు రాత్రికూడా యుద్ధం చేయించమన్నాడు. రాత్రిపూట యుద్ధం ధర్మశాస్త్ర విహితం కాదని ద్రోణుడు నచ్చ

చెప్పాడు. దుర్యోధనుడు వినలేదు. ఆ రాత్రి కౌరవసేన చెలరేగి పాండవ శిబిరాలపై పడింది. అప్పుడు ఘటోత్కచుడు రంగప్రవేశం చేశాడు. కౌరవసేనని తన మాయలతో అల్లకల్లోలితం చేశాడు, అప్పుడు అతడిని కర్ణుడు శక్తి అస్త్రం ప్రయోగించి సంహరించాడు. ఘటోత్కచుని మరణంతో ఆ రాత్రి యుద్ధం ముగిసింది.

## అస్త్ర సన్యాసం

పదిహేనవ రోజు ఉదయం అయింది, ద్రోణుడు విక్రమించి, ద్రుపదుణ్ణి విరాటుణ్ణి హతమార్చాడు. అప్పుడు భీముడు అశ్వత్థామ అను పేరుగల ఏనుగును వధించి "అశ్వత్థామ (ఏనుగు) మరణించాడు" అని పలికాడు. అయినా ద్రోణుడు లెక్కచేయలేదు. ఆయన మరీ విజృంభించాడు. అప్పుడు కృష్ణుడు బలవంతంమీద ధర్మరాజు "అశ్వత్థామ హతః" అని గట్టిగా ద్రోణునకు వినబడేలా అని "కుంజరః" అని నెమ్మదిగా అన్నాడు.

సౌజన్యశీలి అయినవాడు అనకూడని మాట అంటే, ఆ మాట వింటే అస్త్ర సన్యాసం చేస్తానని ద్రోణుని ప్రతిజ్ఞ.

ఆయనను వధించాలంటే అదే ఉపాయం. అందుకే కృష్ణుడు ధర్మరాజు చేత ఈ మాట పలికించాడు.


ధర్మరాజువంటి ధర్మమూర్తి అన్న ఆ పలుకులు విని ద్రోణాచార్యుడు అస్త్రసన్యాసం చేసాడు. ఆ సమయంలో దృష్టద్యుమ్నుడు బాణంవేసి ద్రోణుని శిరస్సు ఖండించాడు.

అందరికీ అస్త్రవిద్యా ప్రధానం చేసిన ఆచార్య ద్రోణుని ఇహలోక యాత్ర ముగిసింది. పదిహేనవ రోజు యుద్ధం విరమించారు. ఉభయ సేనలు ఆచార్య ద్రోణునికి బాష్పాంజలి ఇచ్చాయి.

(ఇది ద్రోణ పర్వం)

# కర్ణపర్వం

కురుక్షేత్ర రణరంగంలో పదిరోజులు యుద్ధంచేసి భీష్ముడు కూలిపోయాడని, అయిదు రోజులు యుద్ధంచేసి పాంచాలాది మహావీరుల్ని చంపి ద్రోణా



ద్రోణుని మరణం

చార్యుడు ఉత్తమగతి పొందాడని సంజయుడు ధృతరాష్ట్రునికి చెప్పి తర్వాతి కథ వివరిస్తున్నాడు.

అస్త్ర విద్యా నిపుణుడైన ద్రోణాచార్యుని మరణానంతరం దివ్యాస్త్ర


సంపన్నుడయిన కర్ణుని సర్వసేనాధిపతిగా దుర్యోధనుడు అభిషేకించాడు. రథ గజ, తురగ పదాతిసేనలు సింహనాదం చేశాయి. కర్ణుడు వీరోచిత రాజలాంఛ నాలు ధరించే సూర్యునివలె ప్రకాశించాడు. అతడు కూడా విజయ శంఖం పూరించాడు.



దుశ్శాసన సంహారం

రణరంగంలో కౌరవసేనలు కర్ణుని నేతృత్వంలో విజృంభించి యుద్ధం చేశాయి. అలా రెండు గడిచాయి. రెండవ రోజున కర్ణునికి శల్యుడు సారథి అయ్యాడు శల్యుడు రథం నడుపుతూ కర్ణుని నిందిస్తూ, పాండవుల్ని పొగుడుతూ అతడి ఉత్సాహాన్ని, పరాక్రమశీలాన్ని దిగజార్చుతూ వచ్చాడు.

ఆ రోజున భీముడు దుశ్శాసనుడిపై విరుచుకుపడ్డాడు. ఇద్దరూ బాహా బాహీ. ముష్టాముష్టి పోరాడారు. అలనాడు నిండుసభలో ద్రౌపదిని పరాభవించిన దుశ్శాసనుని వికృతరూపం భీముడి మదిలో మెదిలింది.



కర్ణ నిర్యాణం

ఒక్కసారిగా అతడిలో నెత్తురు సెగలు త్రొక్కింది. కండరాలు పెల్లుబి
యి. శ్వాస బిగించాడు. ముష్టి బిగించి దుశ్శాసనుని వక్షంపై రెండు గుద్దులు
ద్దాడు. పిడుగుపాటువంటి భీముని పిడికిలి దెబ్బలకు దుశ్శాసనుని వక్షం పగిలింది.
తడు నేలకూలాడు. భీముడు అతడి పొట్టచీల్చి రక్తపానం చేశాడు. ఆ నెత్తుటి

చేతులతోనే శిబిరానికి వెళ్ళి ద్రౌపది జుట్టుని ముడివేశాడు. పాండవ శిబిరాలలో భీమసేనుని పరాక్రమ ప్రశంసలు మారుమ్రోగాయి. దుర్యోధనుడు యెంతో విచారించాడు.

మరునాడు ఉదయాన ఉభయసేనలు రణభేరీలు మ్రోగించాయి. కర్ణుడు అరివీర భయంకరుడై విజృంభించాడు. అర్జునుడు ప్రచండ పరాక్రమంతో ఎదురు నిలిచాడు. రెండు మెరుపు తీగలు ఢీకొన్నట్లు వారిరువురు యుద్ధం చేశారు.

కర్ణుడు నాగాస్త్రం ప్రయోగించాడు. అది అర్జునుని మెడను నరికివేసేదే కాని కృష్ణుడు తన బలాన్ని ప్రదర్శించి రథాన్ని నేలలోకి తొక్కాడు. దానితో నాగాస్త్రం అర్జునుని కిరీటాన్ని తన్నుకొని పోయింది.

ఇంతలో మరొక విపరీతం జరిగింది. హఠాత్తుగా కర్ణుని రథం భూమిలోకి దిగిపోసాగింది. కర్ణుడు రథం దిగి, దానిని పైకి యెత్తే ప్రయత్నం చేస్తుండగా కృష్ణుని ఆదేశం మేరకు అర్జునుడు బాణం వేసి కర్ణుని చంపాడు. కర్ణుని శరీరం నుంచి ప్రాణదీపం ఆకాశానికి ఎగిసి సూర్యునిలో లీనమైంది.

(ఇది కర్ణ పర్వం)

# శల్యపర్వం

అనుంగుమిత్రుడు కర్ణుడు యుద్ధరంగంలో సహతుడైనందుకు దుర్యోధనుడు యెంతగానో విచారించాడు. అంతలోనే ధైర్యాన్ని తెచ్చుకొని మద్ర దేశాధిపతి అయిన శల్యుణ్ణి సర్వసేనాధిపతిని చేశాడు. శల్యుని నాయకత్వంలో మిగిలిన కౌరవసేన పాండవ వీరులపై దండెత్తారు. ఉభయవర్గాలు పరస్పరం ప్రహారాలు చేసుకొన్నాయి. సేనలు నష్టం అయ్యాయి. ధర్మరాజు శివుడు అనుగ్రహించి యిచ్చిన శక్తి అనే ఆయుధాన్ని ప్రయోగించి శల్యుణ్ని నేలకూల్చాడు.

అటు యిటు పద్దెనిమిది అక్షౌహిణీల సేన మట్టిపాలయింది. పాండవుల వైపు పంచపాండవులు, దృష్టద్యుమ్నుడు, కృష్ణుడు, సాత్యకి, ఉపపాండవులు మిగిలారు. కౌరవపక్షాన అశ్వత్థామ, కృపాచార్యుడు, కృతవర్మ, దుర్యోధనుడు మిగిలారు. ఈ సంగతి సంజయుని ద్వారా తెలుసుకొన్న ధృతరాష్ట్రుడు యెంతగానో దుఃఖించాడు.

దుర్యోధనుడు పారిపోయి దూరంగా వున్న సరస్సులో దాగొన్నాడు. అతనికి జలస్థంభన విద్య తెలుసు అంటే నీటిలో మునిగి యెంతసేపైనా బ్రతికి వుండగల విద్య. పాండవులు కురుక్షేత్ర రణరంగంలో అన్ని వైపులాదుర్యోధనునికై వెతికారు. అతడు యెక్కడా కనిపించక పోయేసరికి మరికొంత ముందుకు వెళ్ళారు.

అక్కడ దుర్యోధనుడు కొలనులో దాగాడని తెలుసుకొన్నారు. అప్పుడు ధర్మరాజు "దుర్యోధనా! పిరికివాడివై కొలనులో దాగక పైకిరా. మాలో ఏ ఒక్కరితో నయినాసరే యుద్ధం చేయి. గెలిస్తే మొత్తం సామ్రాజ్యం నీకు యిచ్చి వేస్తాం" అని పిలిచాడు.


ధర్మరాజు యెలుగెత్తి పిలిచిన పిలుపును, చేసిన సవాలును విని దుర్యోధనుడు పైకి వచ్చాడు.

## నేలకూలిన సుయోధనుడు

సరస్సులో నుంచి పైకి వచ్చిన దుర్యోధనునకు యెదురుగా భీముడు కనిపించాడు. అతడి ప్రక్కన ధర్మరాజు వున్నాడు. తరువాత మిగిలిన పాండవులు వున్నారు. కృష్ణుడు వున్నాడు.

దుర్యోధనుడు భీమునితో యుద్ధం చేస్తానన్నాడు. భీముడు సరే అన్నాడు. ఇద్దరూ గధలు చేతబూనారు. భయంకరంగా పోరాడారు. ఆనాడు కౌరవ సభలో ద్రౌపదిని వివస్త్రను చేయాలని ప్రయత్నించి, తన తొడమీద కూర్చుండమన్నట్లు తొడ చరిచిన దుర్యోధనుని వికృత రూపం భీమునకు గుర్తుకు వచ్చింది.

అతనిలో రక్తం పొంగింది. కండరాలు ఉబికాయి. శక్తినంతా కూడదీసి గదతో దుర్యోధనుని పిక్కలపై కొట్టాడు. కాళ్ళు చచ్చుపడిపోయి దుర్యోధనుడు హాహాకారాలుచేస్తూ నేలకూలాడు.



నేలకూలిన దుర్యోధనుడు

భీమాదులు విజయగర్వంతో శిబిరాలవైపు వెళ్ళిపోయారు. కౌరవ సామ్రాజ్య సింహాసనంపై కూర్చుండి, హంసతూలికా తల్పాలపై పరుండి, సుఖించిన రాజరాజు శరీరం రక్తసిక్తమై యుద్ధ కురుభూమిలో పొర్లాడుతోంది. సుయోధనుడు కొనప్రాణంతో మూలుగుతున్నాడు.

రాత్రి అయింది. యుద్ధరంగంలో చెదిరిపోయిన అశ్వత్థామ అటు ఇటు తిరుగుతూ దుర్యోధనుని చెంతకు వచ్చాడు. రారాజు దుస్థితికి విచారించాడు. పాండవుల్ని సంహరించి ఋణం తీర్చుకొంటానని కృపాచార్యుడు, కృతవర్మ వెంటరాగా పాండవ శిబిరాలవైపు వెళ్ళాడు అశ్వత్థామ.

(ఇది శల్య పర్వం)

# సౌప్తిక పర్వం

అర్థరాత్రి అయింది. యుద్ధరంగంలో శవాల్ని పీక్కుతింటున్న నక్కల కూతలు వినపస్తున్నాయి. గుడ్లగూబలు వేటకు బయలుదేరిన చప్పుళ్ళు వినిపిస్తు న్నాయి. దూరంగా పాండవుల శిబిరాల దగ్గర కాగడాల వెలుగు కనిపిస్తోంది.

అశ్వత్థామ ఆ శిబిరాలవైపే రహస్యంగా నడిచాడు. అయితే అతను అక్కడకు చేరిన సమయానికి పంచపాండవులు శిబిరాలలో లేరు. వారు కృష్ణుని శిబిరాలకు వెళ్ళారు. ఆ శిబిరంలో మాత్రం ఉపపాండవులు, దృష్టద్యుమ్నుడు నిద్రపోతున్నారు.

శిబిరంలో కూడా వెలుగు అంతగాలేదు. అశ్వత్థామ శిబిరంలో ప్రవే శించి ఒక తల్పంపై నిద్రిస్తున్న దృష్టద్యుమ్నుణ్ణి ఒక్క కత్తివేటులో చంపాడు. ప్రక్కనే వేరేమంచాలపై నిద్రపోతున్న వుపపాండవుల్ని వారు పాండవులే అన్న భ్రమతో చంపి, వేగంగా దుర్యోధనుని దగ్గరకు వచ్చాడు.

రాజరాజు సంగతి అడిగాడు. అశ్వత్థామ గర్వంగా "పాండవుల్ని చంపాను" అని చెప్పాడు. ఆ మాటలు విని దుర్యోధనుడు తృప్తిగా ప్రాణాల వదిలాడు.

ఇంతలో శిబిరాలకు అర్జునాదులు చేరారు. అశ్వత్థామ చేసిన శిశు హత్యకు ఆగ్రహించి అర్జునుడు బ్రహ్మశిరోనామకాస్త్రం ప్రయోగించాడు.




అశ్వత్థామ ఉప పాండవులను చంపడం

అశ్వత్థామ కూడా అదే అస్త్రాన్ని ప్రయోగించాడు. ఆ రెండస్త్రాలు పరస్పరం ఢీకొని అగ్నిజ్వాలలు వెదజల్లాయి. సముద్రాలు ఘోషించాయి. భూమి అల్లల్లాడింది. దిక్కులు కంపించాయి, సృష్టికి ప్రళయవేళ వచ్చినట్లు చీకట్లుకమ్మాయి.

అప్పుడు వ్యాసుడూ నారదుడూ వచ్చి వారిద్దరినీ శాంతింపజేశారు.

ఇద్దరిలో అర్జునునకు మాత్రమే బ్రహ్మశిరోనామకాస్త్రాన్ని వుపసంహరించగల సామర్థ్యం వుంది. అతడా అస్త్రాన్ని వుపసంహరించాడు.

అశ్వత్థామ వుపసంహరించలేకపోయాడు. అప్పుడా అస్త్రం ఉత్తర



అర్జున, అశ్వత్థామ బ్రహ్మశిరోనామకాస్త్రాలు ప్రయోగించడం

గర్భంలోవున్న శిశువును బలితీసుకొంది. తర్వాత కృష్ణుడు ఆ శిశువుకు ప్రాణం పోశాడు. అతడే పరీక్షిత్తు అయ్యాడు.

అశ్వత్థామ బ్రాహ్మణుడైనందున అతడిని సంహరించరాదని పాండవులు విడిచిపెట్టారు.

శత్రునాశనం అయింది. పద్ధెనిమిది రోజుల యుద్ధంలో పద్ధెనిమిది అక్షౌహిణీల సేన నష్టమైంది.

[ఇది సౌప్తిక పర్వం]

## స్త్రీ పర్వం

ధర్మక్షేత్రమైన కురుక్షేత్రాన ధర్మం జయించింది. ధర్మరాజు విజయం సాధించాడు. నూరుగురు కొడుకులు మరణించినందుకు ధృతరాష్ట్రుడు యెంతగానో దుఃఖించాడు. వ్యాసుడువచ్చి ఆయనకు శాంతి వచనాలు చెప్పాడు. మనసు దిటవు పరిచాడు. కర్మఫలాన్ని అనుభవించక యెంతటి వారికయినా తప్ప దని జ్ఞానం వుపదేశించాడు.

తర్వాత గాంధారీ, కోడళ్ళూ వెంటరాగా ధృతరాష్ట్రుడు యుద్ధభూమికి వచ్చాడు. కుంతీ, పాండవులు వచ్చారు. యుద్ధంలో మరణించిన వారి భార్యలు భర్తల శరీరాలపైపడి విలపించారు. తర్వాత ధర్మరాజు అందరికీ అంత్యక్రియలు నిర్వర్తించాడు. కుంతి ఆదేశం మేరకు అన్నగారైన కర్ణునికి ముందుగా అంత్య క్రియలు జరిపి తర్పణాలు వదిలాడు.


[ఇది స్త్రీ పర్వం]

## శాంతి పర్వం

ఉత్తర క్రియలు పూర్తిచేసి, ధర్మరాజు యెంతగానో దుఃఖించాడు. ఇందర్ని పణంగాపెట్టి రాజ్యం సంపాదించి తానేమి సుఖించగలనని వాపోయాడు. అడవికి వెళ్ళి తపస్సు చేసుకొంటానన్నాడు. అప్పుడు అక్కడకు వచ్చిన మునులు, ఋషులు, కృష్ణాది ప్రముఖులు ధర్మరాజుకు నచ్చచెప్పారు. అతనికి లోక ధర్మాన్ని గుర్తు చేశారు. కర్తవ్యం వుపదేశించారు. వారి హితవచనాలతో ధర్మరాజు మనస్సు శాంతించింది.

తర్వాత ధర్మరాజు తన పరివారంతో కృష్ణునితో కలిసి హస్తినాపురం చేరాడు. పట్టాభిషేకానికి ఏర్పాట్లు జరిగాయి.

ఎందరో ఋషులు, మునులు, వేదవిదులు, రాజులువచ్చి ధర్మరాజును



ధర్మరాజు పట్టాభిషేకం

ఆశీర్వదించారు. కానుకలు యిచ్చి సత్కరించారు. ధర్మరాజు పట్టాభిషేకం దేవలోకంలో దేవేంద్రుని వైభవాన్ని మరపించింది,

ఉత్సవం చూడటానికి వచ్చిన అందరికీ విందు, వినోదాలు ఏర్పరిచారు. వస్త్రాభరణాలు కానుకగా ఇచ్చారు.

అప్పుడు కృష్ణుడు, తమ్ములు వెంటరాగా ధర్మరాజు అంపశయ్యపై వున్న భీష్మపితామహుని ఆశీర్వాదానికై వెళ్ళాడు. భీష్ముని ధర్మరాజుని చూసి ఆనందించి ఎన్నో రాజధర్మాలు, విశేషధర్మాలు వుపదేశించాడు. ఎన్నో నీతికథలు వినిపించాడు. దాదాపు పధ్నాలుగువేల శ్లోకాలతో సంస్కృత భారతంలో శాంతి పర్వం వర్ణితమైంది.

[ఇది శాంతి పర్వం]


# అనుశాసనిక పర్వం

బాణాల పక్కపై విశ్రమించిన భీష్మాచార్యుడు ధర్మరాజునకు మరెన్నో ధర్మసూక్ష్మాలు వివరించాడు. వీటిలో భూదాన, తటాక నిర్మాణపుణ్యఫలాలు, పర ధర్మ వివరాలు ముఖ్యమైనవి, శివ పార్వతీ సంవాదరూపంలో ఆయన పరమేశ్వర తత్వాన్ని యితర ఆధ్యాత్మిక విశేషాలను ధర్మరాజుకు వివరించాడు. ఎన్నో నీతి కథలు చెప్పాడు. విష్ణు సహస్రం వినిపించాడు. పతివ్రతా ధర్మాలు తెలియజేశాడు. తపో విశేషాలు వినిపించాడు. సహజపరమైన కట్టుబాట్లు తెలిపాడు. బాంధవ్యాలు గురించి ఎరుక పరిచాడు.

పదిరకాలుగా పుత్రసంతానం వ్యవహరింపబడుతుందని చెప్పుతూ భీష్ముడు యిలా వివరించాడు.

"ధర్మనందనా! పతివ్రతాధర్మంతో సంచరించే భార్యయందు కలిగినవాడు ఔరసపుత్రుడు అవుతాడు. పదిరకాల పుత్రులతో యితడే వుత్తముడు. అలాగే కుమార్తె కొడుకును దత్తు చేసుకుంటే అతడిని "పుత్రికా పుత్రుడు" అంటారు. తనవల్ల సంతానం కలిగే అవకాశం లేకపోయినా, లేదా ఉత్తమ పుత్రుణ్ణి కోరి తన భార్య పరపురుషుడి వలన కుమారుణ్ని కన్నా "క్షేత్రజ్ఞుడు" అంటారు. తల్లిదండ్రులు సంకల్పం చేసి, ఉదకంతో ఇచ్చిన కుమారుణ్ణి "దత్తుడు" అని తల్లిదండ్రుల్ని విడిచి తిరిగే బాలకుణ్ని చేరదీసి పెంచితే వాడిని "కృత్రిముడు"

అని అంటారు. భర్త అనుమతిలేకుండా స్త్రీకి పరపురుషునివల్ల కలిగిన బాలుణ్ణి "గూఢజుడు" అంటారు. తలిదండ్రులు గెంటివేసిన బాలుణ్ని చేరదీస్తే అతడిని "అపవిద్ధుడు" అంటారు.



భీష్ముడు ధర్మరాజుకు జ్ఞానబోధ చేయడం

వివాహానికి ముందు కన్య పుత్రుణ్ని కంటే ఆ బాలుడు "కానీనుడు" అని పిలువబడతాడు. వితంతువునకు, భర్త విడిచిన స్త్రీకి కలిగిన కుమారుణ్ని "పౌనర్భవుడు" అని పిలుస్తారు. గర్భిణి అని తెలియక వివాహం చేసుకొన్న తరువాత ఆమెకు కలిగిన పుత్రుడ్ని "సహోఢుడు" అంటారు. తల్లిదండ్రులు లేని వాడు లేదా వారిని విడిచిన వాడిని దత్తు చేసుకొంటే "స్వయందత్తుడు" అంటారు.

తలిదండ్రులు విక్రయించగా, డబ్బుయిచ్చి కొనుక్కొనేవాడిని "క్రతుడు" అంటారు. వీరందరిలో ఔరసుడే ఉత్తముడు.

ఇలా ఎన్నో ధర్మసూక్ష్మాలు వివరించి, ధర్మరాజాదుల్ని ఆశీర్వదించి భీష్ముడు శ్రీకృష్ణధ్యానం చేస్తూ ఉత్తరాయణ పుణ్యకాలంలో ఏకాదశీ పర్వాన ఇహలోకయాత్ర చాలించి, స్వచ్ఛంద మరణం పొందాడు. తర్వాత ధృతరాష్ట్రాదులు భీష్మునకు అంత్యక్రియలు జరిపారు.

(ఇది అనుశాసనిక పర్వం)

# అశ్వమేధ పర్వం

వ్యాస, నారదాదులు మంచి మాటలు ఓదార్పు మాటలతో ధర్మరాజాదులు కొంత వూరడిల్లారు. హస్తినాపురం చేరారు. అప్పుడు వ్యాసమహర్షి "అశ్వమేధ యాగం" చేయమని ధర్మరాజుకు వుపదేశించి వెళ్ళిపోయాడు. శ్రీకృష్ణుడు కూడా ద్వారకకు వెళ్ళాడు.

తర్వాత ఒక శుభముహూర్తాన ధర్మరాజు అశ్వమేధానికి సంకల్పం చేశాడు. ఆ ప్రయత్నంలో వుండగానే ఉత్తరకు ప్రసవ సమయం వచ్చింది. కృష్ణుడు ద్వారకనుండి వచ్చాడు. ఉత్తర మృత శిశువును ప్రసవించింది. వ్యాసాదుల సూచనను అనుసరించి కృష్ణుడు ఆ శిశువును పునరుజ్జీవింప జేశాడు. అశ్వత్థామ ప్రయోగించిన బ్రహ్మశిరోనామకాస్త్రం ఆనాడు ఉత్తర గర్భాన్ని బలి తీసుకొన్నది. ఈనాడు శ్రీకృష్ణుడు ఆ శిశువుకే ప్రాణదానం చేశాడు. అతడే పరీక్షిత్తు.

అనంతరం ధర్మరాజు వుత్తమజాతికి చెందిన గుర్రాన్ని యథాప్రకారం పూజించి, అర్జునాదులు వెంట వెళ్ళగా దానిని వదిలాడు. గుర్రం దేశదేశాలు తిరిగింది. అర్జునుడు యెదిరించిన రాజుల్ని జయించాడు. త్రిగర్తుని అనుయాయులను, జరాసంధుని మనుమల్ని ఓడించాడు. బభ్రువాహనుడు మాత్రం అర్జునుడు పునర్జీవితుడయ్యాడు.

తర్వాత దిగ్విజయంగా అశ్వయాత్ర పూర్తి అయింది. ధర్మరాజు విధి విధానాన్ని అనుసరించి అశ్వమేధ యాగాన్ని ఏ ఆటంకాలు లేకుండా పూర్తి చేశాడు. బ్రాహ్మణులకు భూరిదక్షిణలు యిచ్చాడు. వ్యాసునకు తన హస్తినాపుర సామ్రాజ్యాన్నే కానుకగా యిచ్చేస్తానన్నాడు. అప్పుడు వ్యాసుడు ధర్మరాజునకు క్షత్రియధర్మం వుపదేశించాడు.

అశ్వమేధ పర్వంలో మరెన్నో కథలు, ధర్మసూక్ష్మాలు వివరించబడినాయి. రాజ్య విస్తరణకు, శత్రునాశనానికి అశ్వమేధం చేస్తారు. ఆ విధినే నిర్వర్తించి ధర్మరాజు పాలనం సాగించాడు.

(ఇది అశ్వమేధ పర్వం)

## ఆశ్రమవాస పర్వం

ధర్మరాజు పెద్దల సలహాలు తీసుకొంటూ ప్రజారంజకంగా పరిపాలన సాగిస్తున్నాడు. పదిహేను సంవత్సరాలు గడిచాయి. వయోవృద్ధుడయిన ధృతరాష్ట్రుడూ, గాంధారీ సమేతంగా మున్యాశ్రమాలకు వెళ్ళి తపస్సు చేసుకొంటానన్నాడు. అందుకు ధర్మరాజు ముందు అభ్యంతరం చెప్పాడు. కానీ కృష్ణాదులు చెప్పిన మీదట అంగీకరించాడు. వారి వెంట కుంతి, సంజయుడు కూడ వెళ్ళారు. గంగాతీరాన గల శతయూప ఋషి ఆశ్రమంలో ధృతరాష్ట్రాదులు ఉండసాగారు.

ఒకసారి వారిని సేవించడానికై ధర్మరాజు పరివారంతో వచ్చాడు. అప్పుడు ధృతరాష్ట్రుడు అతడికి రాజమర్మాలు వివరించాడు. ఆ తర్వాత గంగా నదికి ఆవలవైపునకు వెళ్ళి అడవిలో వారుండసాగారు. ఒకనాడు అడవికి దావాగ్ని ముట్టడించగా ధృతరాష్ట్రుడు, గాంధారి-కుంతి మరణించారు. ఈ విషాద వార్తను నారదుడు హస్తినాపురం వచ్చినప్పుడు ధర్మరాజాదులకు వినిపించాడు.

ధర్మరాజు యెంతో బాధపడి వారికి తర్పణాదులు వదిలాడు. మహాభారత సంగ్రామానికి మూలకారకుడయిన ధృతరాష్ట్రుని నిర్యాణం వరకు ఈ పర్వం వివరిస్తుంది.

(ఇది ఆశ్రమవాస పర్వం)

# మౌసల పర్వం

ధర్మరాజు పరిపాలన మొదలై ముప్పైఐదు సంవత్సరాలు గతించాయి. అప్పటికి లోకంలో విపరీతాలు పెరిగిపోయాయి. దుశ్శకునాలు పొడచూపాయి. మేఘాలు లేని వానలు పడ్డాయి. గులకరాళ్ళ వర్షంతోపాటు పెనుగాలులు వీచేవి. సూర్యచంద్రులు కాంతివిహీనంగా కనిపించేవారు.

అక్కడ యాదవకులంలో ముసలం పుట్టింది. యాదవకులం నశించి పోతుందని ఒకప్పుడు గాంధారి, ఈ మధ్య దుర్వాసుడు శాపాలు పెట్టారు. వారి వాక్కు వమ్ముకాలేదు. యాదవులలో కలహాలు పెచ్చు పెరిగాయి. పరస్పరం అనుమానాలు చెలరేగాయి. ఈర్ష్యాసూయలు మితిమీరాయి. వారు ఒకరి నొకరు చంపుకొన్నారు.

బలరాముడు అవతారం చాలించి ఆదిశేషుని అంశలో చేరిపోయాడు. బోయవాని దెబ్బతిని శ్రీకృష్ణుడు పరంధామం చేరాడు. తరువాత ద్వారకానగరం సముద్రంలో మునిగిపోయింది. రుక్మిణి మొదలయినవారు అగ్నిప్రవేశం చేశారు.

ఈ సంగతి తెలిసిన అర్జునుడు యాదవకాంతల్ని రక్షించాలని వచ్చాడు. కాని బోయవాళ్ళు అతడిని పరాజితంచేసి, ఆ స్త్రీలను అపహరించుకొనిపోయారు.

అపర పరాక్రమశాలి అయిన అర్జునుడు తన అశక్తతకు బాధపడ్డాడు. అప్పుడు వ్యాసమహర్షి అతడిని ఓదార్చి యిలా అన్నాడు :

"అర్జునా ! దేవకార్యార్థమై శ్రీ మహావిష్ణువు కృష్ణావతారమెత్తి భూమండలంపై సంచరించాడు. ఆయనతోబాటు మీరు సత్కార్యాలు చేశారు. ఆయన స్వర్గధామం చేరడంతో నీ దివ్యాస్త్రాలు వమ్ము అయాయి. చింతించకు. కాలప్రభావాన్ని ఎవ్వరూ పరిహరించలేరు. ఇదంతా కాలప్రేరితం."

వ్యాసుని మాటలకు అర్జునుడు శాంతించాడు. తర్వాత వసుదేవాదులు తనువులు చాలించారు. ఈ పర్వంలో భారతకథకన్న భాగవతకథ యెక్కువ. ముసలంపుట్టి యాదవకులం నాశనం కావడం యిందలి కథ.

(ఇది మౌసలపర్వం)

# మహాప్రస్థాన పర్వం

కాలం యెంత విచిత్రమైనది ! ఎంత బలీయమైనది ! మహాసామ్రాజ్యాన్ని అది నిర్మించింది. మహాచక్రవర్తుల్ని అది సృష్టించుకొంది. కనులముందే కాల మాంత్రికుడి మాయాజాలం నడిచిపోయింది.

రాజనీతి ధురంధరుడు. అధ్యాత్మవేత్త అయిన శ్రీకృష్ణపరమాత్మ నిర్యాణం చెందాడు. ధర్మరాజు పరిపాలన ముప్పై ఆరేళ్ళు గడిచాయి.

అతడికి యీ రాజ్యంపై మమకారం తగ్గిపోయింది. పైగా పరీక్షిత్తుకి యుక్తవయస్సు వచ్చింది. అందుకని రాజు భారాన్ని అతనికి, ధృతరాష్ట్రుని కుమారుడు, కౌరవులలో ఒకడే అయినా తన అండన వుంటున్న యుయుత్సునికి అప్పగించి అడవులకు మహాప్రస్థానం చేయాలనుకున్నాడు. యుయుత్సుణ్ణి అంగీక రింప జేశాడు. పరీక్షిత్తుకి ధైర్యం చెప్పాడు. కృపాచార్యుణ్ణి వారికి మార్గదర్శిగా నియమించాడు.


సుభద్ర, ఉలూచి మొదలయిన వారిని హస్తినాపురంలో వుండమన్నాడు. ద్రౌపది, భీమార్జున, నకుల సహదేవులు వెంటరాగా ధర్మరాజు పాదచారియై హిమా లయాలవైపు మహాప్రస్థానం సాగించాడు.

మార్గంలో వారిని ఒక కుక్క అనుసరించింది. ద్రౌపది, భీముడు, అర్జునుడు, నకులుడు, సహదేవుడు ఆ మహాయాత్ర మార్గంలో ప్రాణాలు వదిలారు కుక్కమాత్రం ధర్మరాజు వెంట వస్తోంది.

ఇంతలో ఇంద్రుడు విమానంలో ధర్మరాజుకు ఎదురు వచ్చాడు. స్వర్గా నికి రమ్మన్నాడు. అప్పుడు ధర్మరాజు యిలా అన్నాడు.

“మహేంద్రా ఈ కుక్కకు కూడా స్వర్గం అనుగ్రహిస్తే వస్తాను. అలాగే నా చరిత్ర నింత ఉజ్జ్వలం చేయడానికి సహకరించిన నా వారందరూ స్వర్గంలో వుంణ్ణనే నేను అక్కడకు వస్తాను. లేకుంణ్ణ నాకు స్వర్గం అక్కరలేదు.

ధర్మరాజు మాటలు ఇంద్రుడికి ఆశ్చర్యం కలిగించాయి. అతనికి ధర్మ సంకటం ఎదురయింది. ఇంతలో కుక్క మాయమై ధర్మదేవత సాక్షాత్కరించింది.



పాండవుల మహాప్రస్థానం

ధర్మరాజు యొక్క సత్యసంధతను, ధర్మనిరతిని ప్రశంసించాడు. పాండవుల ఇహ లోక యాత్ర పరిసమాప్తిని కథని యీ పర్వం వివరిస్తుంది.

(ఇది మహాప్రస్థాన పర్వం)

# స్వర్గారోహణ పర్వం

ఇంద్రుడికి ధర్మరాజు కోరిక తీర్చక తప్పలేదు. అందుకని అతడు తన భటుల్ని పిలిచి ధర్మరాజును అప్పగించి, అతడికి తన బంధువుల్ని చూపించ మన్నాడు.

ఆ భటుడు ధర్మరాజును వెంటబెట్టుకొని నరకం ప్రవేశించాడు. తన బంధువులు, బాంధవులు, హితులు, స్నేహితులు ఒకరేమిటి కురుక్షేత్ర సంగ్రామంలో, ఆ తరవాత మౌసల యుద్ధంలో మరణించిన వారందరూ రకరకాల యాతనలు పడుతున్నారు.

కత్తులవనం, క్రూరమృగాల బోనులు, మరిగే నూనెల పెనాలు, ముళ్ళ స్తంభాలు, కాగే మూకుళ్ళు, విద్యుత్ ప్రసరించే స్తంభాలూ, వైతరణీ నదిలో దుర్గంధం వెలరేపుతున్న రక్తమాంసాలు.

అక్కడ నానారకాల హింసలు, బాధలు పడుతున్న తన బంధువుల్ని ధర్మరాజు యిక చూడలేకపోయాడు.

వారందరికీ స్వర్గం యిస్తేనే తనూ స్వర్గానికి వస్తానన్నాడు. అప్పుడు ఇంద్రుడు యిలా అన్నాడు.

"ధర్మరాజా! రాజ్యాధికారం నెరపినవాడు నరకాన్ని చూడక తప్పదు. అందుకే నీకు నరకం చూపించాను. కర్ణాదులతో సహా అందరూ ఆయా దేవాంశలలో లీనమై దివ్యలోకాలు చేరారు. నీ ధర్మనిరతిని, దయాగుణాన్ని పరీక్షించడానికే యమధర్మరాజు యీ పని చేశాడు. నువ్వు నీ వారికోసం స్వర్గాన్ని వదులుకొంటానన్నావు. నీ వ్యక్తిత్వం ఎంత మహోన్నతమయినదో తెలుసుకొనడానికి అది చాలు. నీ వారందరూ కీర్తికాయులయారు. పుణ్యలోకాలు చేరారు. పద. నీ చరిత్ర ఆ చంద్రతారార్కం ఉంటుంది.

అనంతరం ధర్మరాజు ఆత్మ శరీరం యమధర్మరాజులో లీనం అయింది. పాండవుల స్వర్గయాత్రను ఈ పర్వం వివరిస్తుంది.

మహాభారత కథను విన్నా, వ్రాసినా, చదివినా సకల శుభాలు కలుగుతాయి. ఇది భరతవాక్యం.

(ఇది స్వర్గారోహణ పర్వం)

శాంతిః శాంతిః శాంతిః

294.592
RAN
Acc. No. 24504